ol. VII
o. 3.

12th August, 1971.
(Thursday)
21st Sravan, 1893. S.E.

# ANDHRA PRADESH
# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS


| | | |
|---|---|---|
| Oral Answers to Questions | ... | 271 |
| Short - Notice Questions and Answers | ... | 300 |
| Written Answers to Questions. | ... | 303 |
| Announcements re : Arrest of Sri V. Rama Rao, M. L.A. | ... | 320 |
| Business of the House. | ... | 320 |
| Calling Attention to Matters of urgent public importance : | | |
| Abolition of Detention Examinations in Schools (postponed) | ... | 323 |
| Revision of Pay-Scales of teachers working in Government College of Fine Arts and Architecture, Hyderabad | ... | 324 |
| Responsibility of Passengers to purchase tickets in the R. T. C. Buses | ... | 325 |
| Hunger strike by workers of Messers-Ferro-Alloys Corporation, Garividi. | ... | 327 |
| Annual Financial Statement (Budget) for 1971-72. | | |
| Voting of Demands for Grants for 1971-72. (concluded) | ... | 330 |
| Demand No. I - Land Revenue | | |
| Demand No. VI - Stamps Administration | | |


( CONT. PAGE II. )

| | | |
|---|---|---|
| Demand No. VII | - | Registration Department |
| Demand No XXV | - | Famine Relief |
| Demand No. II | - | Excise Department |
| Demand No. V | - | Other Taxes and Duties Administration. |
| Demand No. IV | - | Sales Tax Administration |
| Demand No. LV. | - | Capital Outlay on Schemes of Government Trading |

PRINTED BY THE DIRECTOR OF PRINTING
GOVERNMENT OF ANDHRA PRADESH, HYDERABAD
AT M/S THE NELLORE PRINTERS ASSOCIATION, NELLORE.

THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.
OFFICIAL REPORT

---

Twenty second day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly.

---

## THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

Thursday, the 12th August, 1971.

The House met at Half-Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair.)

## ORAL ANSWERS TO QUESTIONS.

### Implementation of Mulki Rules

381—

*1932 Q:- Sri S, Vemayya (Sarvepalli) :- Will hon. the Chief Minister be pleased to state :

(a) whether the proposals sent by this Government to Central Government in the last week of April, 1971 regarding the regionalisation of services and implementation of Mulki Rules have been approved and returned ; and

(b) if not, the reasons for the delay ?

The hon. Chief Minister (Sri K. Brahmananda Reddy) :-

a) The views of the Government of India on the proposals sent to them are awaited.

b) In view of the importance of the matter, the Government of India may be examining the proposals in detail in consultation with their Minister of Law and Attorney General for India.

శ్రీ ఎస్. వేమయ్య :- గవర్నమెంట్ అఫ్ యిండియా పంపించినటువంటి వివరణ ఏదైనా ఉంటే సభవారికి తెలియజేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- వారి రిప్లయి వచ్చిన తరువాత ఆలోచిస్తాము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :- ఈ సమస్య ప్రాముఖ్యతనుబట్టి గవర్నమెంట్ ఆఫ్ యిండియాకు రిఫర్ చేశాము అన్నారు. కొంత టైమ్‌కూడ తీసుకొన్నారు. ఇదే ప్రాముఖ్యత ననుసరించి త్వరగా నిర్ణయించవలసిన అవసరం ఉన్నదని గవర్నమెంట్ ఆఫ్ యిండియాకు తొందరగా జ్ఞాపకంచేసి తొందరగా నిర్ణయం చేయిస్తారా ?

Sri K. Brahmananda Reddi :- I am going to Delhi tomorrow and I shall inform the concerned authorities about the desirability of their early consideration.

Sri K. Prabhakara Rao :- Upto what cadre are the services going to be regionalised ?

Sri K. Brahmananda Reddi :- That is also under consideration.

శ్రీ ఎమ్. బి. పరాంకుశం (ఉనుకూరు) :- ముల్కీ నిబంధనలు అమలు పరచడంవల్ల తెలంగాణ ఉద్యోగులతో ఆంధ్ర ఉద్యోగులలో చాల విభేదాలు ఏర్పడి అసలు ఆఫీసులలో పనిచేయడానేకే చాల యిబ్బందిగా యున్నది. సమగ్ర రాష్ట్రం కోరుతున్నటువంటి ప్రభుత్వం దీనిని అమలుచేయడం విరమించుకొంటారా ? విరమించుకోవడం మంచిదని ఆఫీసులు సక్రమంగా పనిచేయడానికి రాష్ట్ర సమగ్రత కాపాడడానికి ప్రభుత్వం ఎప్పుడు గ్రహిస్తుంది ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- రాష్ట్ర సమగ్రతకు యిది ఏమి ప్రతిబంధకంకాదు. మొట్టమొదట అగ్రిమెంట్ ప్రకారం కొన్ని ఉద్యోగాలు రావాలి. ఫస్ట్‌స్టేక్ ప్రమోషన్‌లు వగైరాలు కొన్ని ఉన్నాయి. ఇవన్నీ దానిలో యిమిడి ఉన్నాయి. కాని....

శ్రీ ఎమ్. బి. పరాంకుశం :- ఇంకా ఎంతకాలం ఇది అమలుచేస్తే సరిపోతుంది ఒప్పందం ప్రకారం ? చాలకాలం దాటిపోయింది. ఇంకా ఎంతకాలం యిలా లాభం చేస్తాము ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- చూద్దాము.

శ్రీ పి. సుబ్బయ్య :- ముల్కీ నిబంధనలు అమలుజరపడం మంచిదే. దీనివల్ల ఆంధ్రప్రాంతంలో వాళ్ళకు అఫెక్ట్ అయిందని స్పెషల్‌గా టీచర్స్‌కు, జూనియర్ యింజనీర్స్‌కు ఈ నిబంధనలవల్ల అన్యాయం జరిగిందని ప్రభుత్వ దృష్టికి వచ్చినదా ? దానిని ఏవిధంగా పరిష్కారం చేస్తున్నారు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- నాకేమి దృష్టికి రాలేదు.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) :- వాళ్ళను తీసివేశారు. ఉద్యోగాలు వాళ్ళకు యివ్వడంలేదు.

శ్రీ బి. రత్నసభాపతి :- ముల్కీరూల్స్ అమలుజరగడంవల్ల తెలంగాణ ఏరియాలో పనిచేస్తున్నటువంటి ఆంధ్ర ఆఫీసర్స్‌ను చాలమటకు ఆంధ్ర ఏరియాకు పంపించడం జరుగుతున్నది. లాస్ట్‌టైమ్ చీఫ్‌మినిస్టర్‌గారు స్టేట్‌మెంట్ చేసినప్పుడు ఆంధ్ర ఏరియాలో తెలంగాణ ఆఫీసర్స్‌కు సూపర్‌న్యూమరరి పోస్ట్స్ క్రియేట్ చేస్తామని చెప్పారు? అట్లాంటివి ఏమైనా చేశారా ? చేయకుండానే ఆఫీసర్స్‌ను అక్కడకు పంపించి ఎగ్జిస్టింగ్ పోస్ట్స్‌లోనే అబ్‌జార్బ్ చేసుకుంటున్నారని తెలుస్తున్నది. సూపర్‌న్యూమరరి పోస్ట్స్ క్రియేట్ చేశారా ? చేయకపోతే యికమీదట తొందరగా చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- అవసరంవస్తే క్రియేట్ చేస్తాము.

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట) :- స్టేట్‌మెంట్ ప్రకారం అవసరం ఉన్నది. సూపర్‌న్యూమరరి పోస్ట్స్ క్రియేట్ చేస్తాము అన్నారు. ఇప్పుడు అవసరంవస్తే

అంటున్నారు. అవసరం రావడానికి కావలసిన కారణాలు ఏమిటి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- ఫైనలైజేషన్ అయి ఏ రూపంలో వస్తుందో దానినిబట్టి ఆలోచించవలసి ఉంటుంది.

శ్రీ బి. రత్నసభాపతి :- క్రొత్త పోస్ట్సు క్రియేట్ అయినాయి జిల్లాపరిషత్సులో వాటిల్లో. ఆ పోస్ట్సులో ఆంధ్ర ఆఫీసర్స్ తెలంగాణలో పనిచేసే టీచర్స్ మొదలైన వారిని ఆ క్రొత్త పోస్ట్సులో అప్పాయింట్ చేస్తున్నారు. ఇక్కడనుంచి ట్రాన్స్‌ఫర్‌చేసి ఆ న్యూ పోస్ట్సును ఫిలప్ చేస్తున్నారు. ఇక్కడనుంచి వారిని తరలించేటప్పుడు సూపర్ న్యూమరరి పోస్ట్సు క్రియేట్‌చేసి వాళ్ళను అక్కడకు పోస్ట్ చేస్తామని చీఫ్‌మినిష్టర్‌గారు స్టేట్‌మెంట్ యిచ్చారు. అట్లా జరగకుండా అక్కడ వచ్చినటువంటి ఎగ్జిస్టింగ్ వేకెన్సీస్ లేక రిటైర్ అయిన టీచర్స్ ఉన్న వేకెన్సీస్‌లో వీళ్ళను తీసుకుపోయి వేస్తున్నారు. వారి స్టేట్‌మెంట్ ప్రకారం అట్లా తీసుకోకూడదు. అక్కడనే రిక్రూట్ చేసుకోవాలి. అక్కడనే క్రొత్త ఎంప్లాయిమెంట్ యివ్వాలి. ఇక్కడ నుంచి తీసుకు పోయిన వారికి సూపర్‌న్యూమరరి పోస్ట్సు క్రియేట్‌చేసి వాళ్ళను అక్కడికి పంపించాలి. అట్లా జరగడంలేదు. జరుపుతారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- అక్కడ ఖాళీలు ఉన్నప్పుడు యిక్కడనుంచి తీసుకువెళ్ళిన వారిని వేయటం న్యాయం. ఇంకా ఉంటే రిక్రూట్ చేస్తారు.

శ్రీ బి. రత్నసభాపతి :- ఇది అన్యాయం. తమరి స్టేట్‌మెంట్ ప్రకారం న్యాయంకాదు. ఇక్కడినుంచి పోయినవారికి క్రొత్తగా సూపర్‌న్యూమరరి పోస్ట్సు క్రియేట్ చేస్తామని స్టేట్‌మెంట్ యిచ్చారు.

Mr. Speaker :- This is a thing which happened two years ago. A number of teachers who were working in Telangana schools were ousted and there was agitation inside the House and also outside that such of those people who were ousted should be provided in Andhra. Many of them must have been provided by now. It is a thing which took place two years back. You may put a separate question and ask them how many of them have been provided.

Sri B. Ratnasabhapathy :- My question is being misunderstood.

మిస్టర్ స్పీకర్ :- వాళ్ళకు సెపరేట్‌గా క్రియేట్‌చేసి ప్రొవైడ్ చేయాలని చెప్పారు. అది చేశారా లేదా ? చేసిఉంటే how many ot them have been provided? ఫ్యూచర్‌లో అరైజ్ అయ్యేటటువంటి వేకెన్సీస్ అటువంటి వారికి కాకుండా క్రొత్తవారికి యివ్వాలని అనుకుంటున్నారా ?

శ్రీ బి. రత్నసభాపతి :- రిటైర్ అవుతారు. లేకపోతే క్రొత్త పోస్ట్సు క్రియేట్ అవుతాయి. Because of the opening of new schools in Andhra అటువంటి పోస్ట్సుకు క్రొత్తగా రిక్రూట్‌చేసి యివ్వాలి. ఇక్కడనుంచి ముల్కీరూల్ యింప్లిమెంట్ చేయడంకొరకు జడ్జిమెంట్ ప్రకారం వాళ్ళను అక్కడకు పంపించేటప్పుడు సూపర్‌న్యూమరరి పోస్ట్సు క్రియేట్‌చేసి పంపిస్తామని స్టేట్‌మెంట్ యిచ్చారు.

Mr. Speaker :- Whether it will be consistent with the policy of Government that first preference should be given to those who have worked and were ousted. If there are still any posts. naturally fresh candidates will be recruited.

శ్రీ ఆర్. మహానంద :- ఇక్కడ ఉద్యోగంచేసి ఊస్ట్ అయినటువంటి వారికి చూపించడం మంచిది. కాని యిక్కడ చేస్తున్నటువంటివారు ముల్కీ నిబంధనలవల్ల ఆంధ్రకు ట్రాన్స్ఫర్ చేసే పరిస్థితి ఉంటే అక్కడ క్రొత్తవారికి ఉద్యోగం రాదుకదా? టీచర్స్ ఏక్ గురించి సుప్రీమ్కోర్టు జడ్జిమెంట్ వచ్చినది. All the posts are kept vacant in Andhra for absorption by candidates from Telangana ఇటీవల చెప్పినప్పుడుకూడ మినిష్టర్గారు చెప్పారు- అందుకోసం కట్టపెడుతున్నాము అని. దీనివల్ల ఆంధ్రలో నష్టంరాకూడదుగదా ? There are thousands of people waiting for jobs. ముఖ్యమంత్రిగారు దయచేసి కన్సిడర్ చేసి అక్కడ సూపర్న్యూమరరి పోస్టులు క్రియేట్ చేసే అవకాశం కలిగించకపోతే అన్యాయం జరుగుతుందని మా మనవి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- అవసరం అయినప్పుడు క్రియేట్ చేస్తాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :- 19th అవార్డ్ జరిగినప్పుడు వేకెన్సీస్ ఉన్నాకూడ తెలంగాణా వారికి యివ్వాలని నిర్ణయం తీసుకొన్నాము. అదేప్రకారం నడుస్తున్నదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- అనుకొన్న ప్రకారం జరుగుతోంది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :- తెలంగాణ ప్రాంతంనుంచి మార్చబడిన ఆంధ్ర ఉద్యోగులందరికి ఆంధ్రప్రాంతం వెళ్ళేవాళ్ళందరికి తమ తమ స్థానాలలో సూపర్ న్యూమరరి పోస్టులు క్రియేట్ చేసి ఉంచుతాము తప్ప నిరుద్యోగులుగా ఉంచమని 19th అవార్డ్లో అంగీకారం ఉన్నది. దానిని అమలు జరిపారా లేదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- అమలుపరిచాము. వారు ఉన్నారు యిప్పుడు.

శ్రీ పి. సుబ్బయ్య :- చీఫ్మినిస్టర్గారు విషయం సక్రమంగా చెప్పడంలేదు. ఇక్కడనుంచి ఎంతమంది అయితే అక్కడకు పోయారో వారికి సూపర్న్యూమరరి పోస్టులు క్రియేట్ చేయడం, ఆ ఖాళీలు అక్కడవాళ్ళు భర్తీ చేయడం దానిని చేయకుండా వారు సమాధానం చెపితే అది అన్యాయంకాదా ? దీనివల్ల ఉభయప్రాంతాలకు న్యాయం జరగాలి.

Sri K. Brahmananda Reddy :- A separate question may be put

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :- హైదరాబాద్ సిటీ మనకు కాపిటల్గా వుంది. ఈ కాపిటల్ తెలంగాణా ఏరియాలో వున్నందువల్ల, యిది ఫ్రీ సిటీ కావాలి. అందరికి సమానావకాశలు వున్నప్పుడే ఇది కాపిటల్గా వుండడానికిగాని, వచ్చిన వారికి ఉత్సాహముగాకాని వుండదు. ఇటువంటి పరిస్థితిలో, ఇదివరకు ఆలోచించినపుడు హైదరబాద్ సిటి గురించి ఆలోచించవలసిన అవసరం వున్నదని అనుకున్నారు.

అది ఏమైనా ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? అది కేంద్రప్రభుత్వానికి ఏమైన చెప్పారా? ఆ విషయమై ఏమిటి ఆలోచిస్తున్నారు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అది ఆలోచించవలసిన విషయమె.

### CENTRAL REVIEW COMMITTEE ON TELANGANA AFFAIRS

382—

*1933 Q:- Sri S. Vemayya :- Will Hon the Chief Minister be pleased to state :

the various decisions that have been taken by the Central Review Committe on Telangana affairs which met in the second week of May, 1971 at New Delhi, may be placed on the Table of the House ?

Sri K Brahmananda Reddy :- A brief summary of the discussions at the meeting of the Review Committee held by the Prime Minister on 11-5-1971 is placed on the Table of the House.

### PAPERS PLACED ON THE TABLE (VIDE ANSWER TO L- A. Q. 1933 (STARRED) S No. 382 )

The Third Meeting of the Review Committee on Telangana affairs was held by the Prime Minister on 11–5–1971 to review the progress made in the implementation of the eight point formula announced by her on 11–4–1969 and other matters relating to the development of Telangana.

The review covered mainly the following points ;

**1) Rural Works Programme :**

A final decision on the question of inclusion of Nalgonda district in the Rural Works Programme will be taken by the Ministry of Agriculture of Government of India

**2) Review of action taken on the eight point programme :**

Since the object of the Telangana Development Committee and Plan Implementation Committee is to take stock of development programmes and schemes for the Telangana region with reference to physical as well as financial targets to be achieved, it was considered necessary that these two Committees should meet regularly.

A new member will be appointed on the Telangana Development Committe after the new members of the Planning Commission assume office.

It was noticed that the Central Advisory Committee, State Advisory Committee and Team of Joint Secretaries to Government of India had made good progress and what was needed was that the orders issued by the Central/State Government should be so implemented that the representationists whose cases are decided favourably get the actual benefit quickly.

3. (a) **Review of Annual Plan, 1970-71.**

(b) **Review of Special Telangana Development Schemes, 1970-71**

(c) **Annual Plan, 1971-72.**

(d) **Review of implementation of development Plans of Telangana region.**

In regard to the annual plan for 1970-71, it was observed that the progress of expenditure in Telangana for the first 9 months had been satisfactory It was also considered that the whole provision made for Telangana should be utilised

It was observed that implementation of Special Development Schemes for Telangana had been slower than expected. It was emphasised that the amout earmarked for the region for development schemes should be spent quickly so that the actual benefits accrue to the people. This would largely remove the grievances of the Telangana people.

As regards the surpluses computed for 1968-69 and 1969-70, it was suggested that a meeting could be arranged between the Chairman, Andhra Pradesh Regional Committee and the Accountant General to clear doubts, if any, regarding the surpluses for those years.

**4 Determination of fair share of Telangana in the General Development Expenditure of the State:**

It was considered that Talangana's share could be determined on the basis of its population proportion and in addition weightage should be given for backwardness on the basis of criteria indicated by the planning Commission. It was desired that the question of determination of a fair share for Telangana may be discussed by the Union Minister of Planning with the Chief Minister, Andhra Pradesh and the Chairman, Andhra Pradesh Regional Committee.

**5. Regionalisation of Service Cdares :**

It was considered that the proposals for regionalisation of service cadres should be gon into in detail by the Department of Personnel, Government of India in consultation with the Andhra Pradesh State Government and the Union Ministry of Law.

**6. Review of action taken by High-Powered (Nasirulla Beg) Committee :**

It was agreed that the Secrataries to Government and Heads of Departments should take steps to dispose of all those cases for which there are clear Government orders. It was also agreed that thereafter the Committee should dispose of the remaining cases within a reasonable time.

**7. Regional Plan for Telangana :**

It was agreed that the regional plan for Telangana should be

formulated with reference to the State Plan as already approved by the Planning Commission and if it is later on decided to enlarge the State Plan, the regional plan also cou d be suitablv revised.

శ్రీ యస్. వేమయ్య :- ఈ టేబుల్‌పై పెట్టిన దానిలో చూస్తే యింకా చాలా కేసులు వున్నట్లుగా తెలుస్తున్నది. ఇంకా ఎన్నికేసులు పెండింగుగా వున్నాయి ? వీటిని పరిష్కరించడానికి యింకా ఎంత టైమ్ పడుతుంది ?

Sri K. Brahmananda Reddy :- About 1400 seem to have been disposed. There are still some remaining. We are seeing that they are also expedited.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :- టేబుల్‌పై పెట్టిన కాగితంలో-తెలంగాణా సర్‌ప్లస్ గురించి ఏమైనా డౌట్‌వుంటే రీజినల్ కమిటీ చైర్మన్, ఎ. జి గార్లతో చర్చించి పరిష్కారం చేయాలని వుంది. రిపోర్టులో అట్లా చర్చించారా ? అయితే, దానిపై ఏమి నిర్ణయానికి వచ్చారు ? రెండవది - తెలంగాణా ఫైర్ షేర్ గురించి పాప్యులేషన్ దామాషా కాకుండా, బ్యాక్‌వర్డునెస్‌కు వైటేజ్ యివ్వాలన్నారు. దానిపై ఏమినిర్ణయం తీసుకున్నారు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- సర్‌ప్లస్ ప్రిన్సిపుల్ విషయంలో ఛార్గవకమిటీ ఏమిచెప్పారో అదే తుదినిర్ణయం. ఆ ఫిగర్స్‌లో ఇన్‌అక్యూరసీ వుంటే A G. గారితో మాట్లాడి దిద్దుకోవచ్చునన్నారు. తరువాత, fair share గురించి తమకు తెలుసు -"90% of the plan will go according to the population, i e., 36% or whatever it is. ఆ రెస్ట్ ఆఫ్ ది 10%లో 71-72కి 80% విల్ గో టు తెలంగాణా. తెలంగాణాకు వెడుతుంది. 2:3 రేషియోలో ఖర్చు జరుగుతుంది.

శ్రీ యస్. వేమయ్య :- ఇందులోని మొదటిపేరా ప్రకారం, డూరల్‌వర్క్స్ ప్రోగ్రామ్‌లో నల్గొండ జిల్లానుకూడా కలపడానికి ఆలోచన వున్నట్లుగా వున్నది. రెండవ ప్లాన్‌లో - New Member will be appointed on the Telengana Development Committee. అన్నారు. ఈ రెండూ నెరవేరాయా, ఇంకా ఆలోచనలోనే వున్నారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- న్యూమెంబర్ వచ్చారు, వారిపేరు Dr. Minhar, Member of the Planning Commission He is on this Development Committee. నల్గొండ విషయం పర్స్యూ చేస్తున్నాం : లాస్టుటైముకూడా మెన్షన్ చేశాము. S ill – under the consideration of the Ministery of Fcod and Argiculture. We expect to receive orders shortly.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- దీనిలో Review of Annual Plan 1970 - 71 and the Review of Special Development Plan 1970 - 71. అన్నారు, ఇంతవరకూ ఎన్యూయల్ ప్లాన్ యివ్వలేదుగదా, ఎట్లా డిస్కస్ చేశారు? పబ్లికేటు కాకుండా అక్కడ ఏమైనా ప్రత్యేకమైన ప్లాన్ వుందా. ప్లాన్ లేకుండా ఎట్లా డిస్కస్ చేశారు ? ప్లాన్ వుంటేగదా డిస్కస్ చేయడం జరుగుతుంది: ఉంటే, మాకు ఎందుకు యివ్వలేదు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- ఈ ఇయర్‌ప్లాన్ 105 కోట్లు అనుకున్నాంగదా-

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- మీరు ముందు హౌస్‌కు సమర్పించి, తరువాత తెలంగాణాపై డిస్కస్ చేయండి, అప్పుడు న్యాయమవుతుంది. ఎవరికీ యివ్వకుండా డిస్కస్ చేశామంటే ఎట్లా ? 71-72 ప్లాన్ యింతవరకూ అచ్చుకాలేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- అది interim budget అప్పుడు యిచ్చారట. యిప్పుడు -

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- మాకు డిటైల్స్ యివ్వాలి. సెంట్రల్ గవర్నమెంట్ ఒక ఫిగర్ చెబుతున్నది, వీరు ఒక ఫిగర్ చెబుతున్నారు. ఏది కరెక్టు ?

Sri K. Brahmananda Reddy :- It is a part of that big budget but if you want...

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- పాయింట్ అదికాదు. సెంట్రల్ గవర్నమెంట్ చెబుతున్న ఫిగర్ ఒకటి, మీరుచెబుతున్న ఫిగర్ ఒకటి, ఏ ఫిగర్లపై ఆధారపడి డిస్కస్ చేశారు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- మేము చెప్పిన ఫిగర్ - it is about Rs. 105 crores plan.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- వారు ఒప్పుకున్నారా ఆ ఫిగర్‌కు ?

శ్రీ కె.బ్రహ్మానందరెడ్డి :- అట్లా అయితే, టోటల్ సైజు అఫ్ ది 4th ప్లాన్ తెలియదు యింకా. మేము లాస్ట్ ఇయర్ చేసినట్లుగా జరిగింది. ఈ సంవత్సరం కూడా 105 కోట్ల వరకూ కార్యక్రమం నడుస్తుంది.

Sri G. Siviah :- In Third Chapter it has been stated about the Andhra Pradesh Regional Committee. When was it formed ? Who are the Members of this Andhra Pradesh Regional Committee ?

Sri K. Brahmananda Reddy :- It is the Regional Commistee of the State of Andhra Pradesh.

Sri G. Sivaiah :- Is it the Telengana Reglonal Committee or the Andhra Pradesh Regional Committee ? Is it the creation of the Chief Minister ?

Sri K. Brahmananda Reddy :- There is no creation.

Mr. Speaker :- The next two questions 383 and 384 will be taken together.

### CHATGE-SHEET AGAINST THE FORMER I. G. P

383—

*28 (2695) Q:- Sri S. Vemayya, Smt. J. Eswari Bai (Yellareddy).- Will Hon. the Chief Minister be pleased to state :

(a) whether charge-sheet has been filed after enquiry against the former Inspector-General of Police ; and

(b) if not, the reasons for the delay ?

Sri K. Brahmananda Reddy :-

(a) No, Sir.

(b) The matter is under the consideration of the Government of India.

SUSPENSION OF THE SUPERINTENDENT OF POLICE, NIZAMABAD

384—

*37 (3070) Q. Smt. J. Eswari Bai :- Will hon. the Chief Minister be pleased to state :

(a) the reasons for suspending the Superintendent of police of Nizamabad ; and

(b) the stage at which the case against Mr. A. K- K. Nambiar stands and whether there is any proposal to prosecute him, though he has already retired from service ?

Sri K. Brahmananda Reddy :-

(a) The Superintendent of Police, Nizamabad has not been suspended.

(b) The matter is under the consideration of the Government of India.

శ్రీ యస్. వేమయ్య :- చాల సంవత్సరాలుగా పెండింగుగా వున్నదిగదా! కేంద్ర ప్రభుత్వంలో ఎంతకాలమై వారి అటెన్షన్‌లో వుంది ? మన గవర్నమెంటువారి attention daw చేసి, expedite చేసేందుకు చర్యలు తీసుకున్నారా, తీసుకుంటే ఎప్పుడెప్పుడు ఏమేమి చర్యలు తీసుకున్నారు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- కొంచెం ఎక్కువ కాలంగానే పెండింగుగా వున్నది. 4 years అయినది. కేంద్ర ప్రభుత్వంవారి కన్‌సిడరేషన్‌లో వుంది.

మిస్టర్ స్పీకర్ :- Expedite చేయమని రిమైండర్ పంపిస్తున్నారా ?

Sri K. Brahmananda Reddy :- We are helpless in this matter.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- సి. ఐ. డి. ఎంక్వయిరీ అనుకుంటాను, ఎంక్వయిరీ యిన్ని సంవత్సరాలైతే అవినీతికి వ్యతిరేకంగా మనం సాగించవలసిన కార్యక్రమాలలో ఒక్కొక్క కేసుకు యిన్ని సంవత్సరాలుపడితే యింక మనం ఏమిచేయగలం! ఇందులో ఇన్‌టరిమ్ రిపోర్ట్ ఏమైనా యిచ్చారా, దానిపైన చర్యలు తీసుకుంటున్నారా ?

Sri K. Brahmananda Reddy :- Sir, It is unfortunate. I also agree that this has been delayed so long. However, as it is under the consideration of the Government of India, there is nothing which we can do. Sir.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :- ఈ నంబియార్ కేసులో చాలమంది ఆఫీసర్స్ including ths Commissioner, Prahladsingh - ముఖ్యమంత్రిగారు డిఫైన్ చేస్తున్నారు వారు సస్పెండు కాలేదని, సస్పెండ్ అయినట్లుగా అన్ని పేపర్స్‌లోనూ వచ్చింది. ఆయితే: యీ ఆఫీసర్లు యింకా ఉద్యోగంలో వున్నారా, సస్పెన్షన్‌లో వున్నారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- ప్రహ్లాద్ సింగ్ కేస్ వేరు. వారి ప్రాసిక్యూషన్-యిప్పుడు నడుస్తున్నది. He is under suspension.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- V. I. Ps ఆనేకమంది యిందులో వున్నారు కాబట్టి, సెంట్రల్ గవర్నమెంట్‌కు వెళ్ళింది కాబట్టి, బహుశా డ్రాప్ చేసినట్లుగా మమ్ములను అనుకోమంటారా ? పెద్దవారున్నారు కాబట్టి, పోలీస్ కేస్ కాబట్టి ఎప్పుడూ బయటకురాదనే presumption తో, యిది డ్రాప్ అయినట్లుగా మమ్ములను భావించుకోమంటారా ?

Sri K. Brahmananda Reddy :- Your presumption is wrong Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- వీరు రిటైర్ అయిపోతూవుంటే, యిన్ని సంవత్సరాలు ఎంక్వయిరీ పేరుతో గడిపేస్తూవుంటే యింక కేసు డ్రాప్ చేసుకున్నట్లు గాక మరేమిటి ? వారొకప్రక్కన రిటైర్ అయిపోయి వెళ్ళిపోతూవుంటే యింక మనం ఎవరిపై impact యిస్తాము ?

Mr. Speaker :- You can draw any inference.

Sri Vavilala Gopalakrishnayya :- That is not it, Sir.

Sri K. Brahmananda Reddy :- There is no question of dropping, Sir.

Sri Vavilala Gopalakrishnayya :- It is reduced to dropping.

Sri K. Brahmananda Reddy :- As I said earlier we are also sorry for the delay but unfortunately it is in the hands of the Government of India.

Sri Vavilala Gopalakrishnayya :- Is there any Governm-nt? Is it a silent spectator?

Sri K. Brahmananda Reddy :- Not a spectator.

Sri Vavilala Gopalakrishnayya :- You say helpless. Where is the Government at all?

(No reply.)

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :- ఇది గవర్నమెంటు కావాలని యింతవరకూ లాగినట్లు కనిపిస్తున్నది. రిటైరు అయిపోయిన తరువాత ఆయనమీద ఏమి చర్య తీసుకుంటారు ? రిటైరయితేకూడా ఆయనకు ఎక్స్‌టెన్షను ఇచ్చి ఎంక్వయిరీ సాగించాలి. అయన ఇప్పుడు అఫీషియల్ కాదు. ఏమిచర్య తీసుకుంటారు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- రిటైరయిన తరువాతకూడా ఆయనను ప్రాసెక్యూట్ చేయవచ్చు.

Sri G, Sivayya (Putturu) :— Whether this Government has handed over the case to the C. I B? If so, when this Government has handed over the case to the C. I. B. for enquiry? This Government has no power to remind the Central Government. If they sent the reminder when was it sent?

Sri K. Brahmananda Reddy :— It is true, it is entrusted by this Government to C.I.B. When a very high official or officials were involved we thought it better an independent enquiry may be made by C.I.B. so that suspicions may not arise with regard to the conduct of the enquiry when it is done by us. Now the Chief Secretary has written to the Home Secretary reminding them of the delay.

Sri G. Sivaiah :— On what date? Is it 4 or 5 years back?

Sri K. Brahmananda Reddy :— Some time ago. Even as late as one week back.

శ్రీ పి. సుబ్బయ్య :- ఉన్నతాధికారులపైన ఎప్పుడో ఎక్కడో యిటువంటి కేసు వస్తుంది. దానినికూడా ప్రభుత్వం తొందరగా పరిష్కరించకపోతే ఎట్లా? సెంటరు దగ్గరవున్నా రాష్ట్ర ప్రభుత్వానికికూడా బాధ్యత ఉన్నదికదా, ఇది డిలే అయితే రాష్ట్ర ప్రభుత్వంమీద కూడా రిఫ్లెక్షను వుంటుంది. ఆ దృష్ట్యా వెంటనే సెంట్రలు గవర్నమెంటుకు వ్రాసి చర్యలు తీసుకుంటారా ? ఆ ఫోగట్టా తెప్పింమతారా ?

Sri K. Brahmananda Reddy :— It is not a reflection on the State Government. Neither should we think there will be any reflection on the Central Government but as I have already said we are also anxious that action to be taken should be speeded up.

Smt. J. Iswari Bai :— Is he in Andhra Pradesh or in Kerala? Is he getting any pension?

Sri K. Brahmananda Reddy :— He is not getting any pension now. I think he is in Andhra Pradesh or he will be going to Kerala also.

## DISTRIBUTION OF LAND TO POLITICAL SUFFERERS

385—

*547 (1207) Q.—Sri M. Venkatanarayana :— Will the hon. Minister for Revenue be plased to state :

(a) the extent of land distributed so far to the political sufferers together with their number; and

(b) the number of political sufferers who are still to be assigned and ?

The Minister for Revenue (Sri P. Thimma Reddy) :— (a) and (b) Particulars called for from the Collectors are still due. Every effort has been made and is being made to obtain the particulars. As soon as these particulars are received they will be placed on the Table of the House.

శ్రీ ఎం. వెంకటనారాయణ (ఏలూరు) :- దాదాపు మనకు స్వాతంత్ర్యం వచ్చి నప్పటినుంచీ - 20 సంవత్సరాల నుంచీ యీ సమస్య రావణాసురుని కాష్టములాగా తగులడుతోనేవుంది. ఇది ఎప్పటికి అంతమవుతుంది ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- కొంతమందికి భూములు యిచ్చాము. కొంతమంది తీసుకున్నారు. డబ్బు ఖర్చుచేసుకున్నారు. గవర్నమెంటులోకూడా అప్పుడప్పుడు కొంచెం చిక్కులు పెట్టడం వాడుకలో వుంటున్నది. అందువల్ల కొంచెం డిలే అయింది. త్వరలోనే పరిష్కారం చేస్తాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- ఈ గవర్నమెంటులో చిక్కులు పెట్టడం వాడుకలో వుందంటున్నారు మంత్రిగారు. ఆ వాడుకను యింకా ఎన్నాళ్ళు కొనసాగనిస్తారు ? వారు మంత్రిగా వుంటూకూడా ఆ వాడుకలను అట్లాగే కొనసాగిస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- లేకుండా చేయాలనే ప్రయత్నం చేస్తున్నాము. మన వంటి వారిని ఎంతమందిని చూచినదో గవర్నమెంటు.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సాపురం) :- ఈ రాజకీయ బాధితులు అంతకంతకూ పెరిగిపోతున్నారు. తిమ్మారెడ్డిగారు తమ పర్యటనల సందర్భంలో అప్లికేషనులు పెట్టుకోమని ప్రోత్సహిస్తున్నట్లుకూడా వార్తలు వస్తున్నాయి. ఈ సమస్యను ఒక సంవత్సరంలోపల పరిష్కరించి క్రొత్తవారిని సృష్టించడం ఆపుచేస్తారా.?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- ఆ రాజకీయబాధితుల వల్లనే యీ దేశానికి స్వరాజ్యం వచ్చింది. వారి దయాదాక్షిణ్యాలవల్లనే యిక్కడ మనం యింత గొప్పగా కూర్చోవానికి అస్కారం కలిగింది. ఎవరైనా, మగవారు చనిపోయి, వున్నవారికి తెలియక టైములో దరఖాస్తులు పెట్టుకోలేకపోతే వారికి పసిపిల్లలు వుంటే అటువంటి వారిని చేర్చుకోవడంలో తప్పులేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. మహానంద (దర్శి) :- 30-40 సంవత్సరాల నుంచి రాజకీయ ఉద్యమంలో వుంటి సర్వనాశనం అయిపోయిన వారిని - తెలియక చెప్పుకోడానికి శక్తి లేనివారిని చేర్చుకోవడంలో తప్పులేదు. 1943వ సంవత్సరంలో జైలుకు వెళ్ళినవారు రెండు మూడు సంవత్సరాల క్రిందట బయటపడ్డారు. అటువంటివారిని తీసుకోవడం మంచిదే. ఆ భూములను సాగుచేసుకోడానికి వసతి కలిగించడానికి కొన్నిచోట్ల ప్రభుత్వం వారు పెన్షనుకూడ యిస్తున్నట్లున్నది. అందుకోసం కనీసం 500 రూపాయలైనా ఉచితంగా యిచ్చే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- ఇది కన్సిడరు చేయవలసిన విషయం, ఇదివరకు కొంత కన్సిడరు చేశారు. యింకాకూడా కన్సిడరు చేయడానికి సిద్ధంగా వున్నాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :- పొలిటికల్ సఫరర్సుకు భూమి యిచ్చినవారిలో ఎక్స్ మినిష్టర్సుగాని, ప్రజెంటు మినిష్టర్సుగానీ, ఎం. పి. లు, ఎం. ఎల్. ఏలు గాని ఎంతమంది వున్నారు ? స్వాతంత్రోద్యమంలో లేడీస్‌కూడా వున్నారుకదా. ఎంతమంది లేడీస్‌కు ఎక్కడెక్కడ యిచ్చారు ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- అందరికీ యిచ్చారు. కానీ, అది వేరేప్రశ్న వేస్తే బాగుంటుంది. ఎంతమంది పోయారు, ఎప్పుడెవ్వరు పోయారు, వారెవరెవరు అంతే మనకు తెలియనివారు చాలామంది వున్నారు. లేడీస్‌కూడా కొన్నిచోట్ల మగవారికంటే కూడా ఎక్కువమంది జైళ్ళకు పోయారు కొన్నిచోట్ల.

శ్రీ ఎన్. ప్రతాపరుద్రరాజు (నాగూరు) :- దేశ ప్రజలకోసం పాటుపడి, తమ ప్రాణాలు త్యజించిన మిలిటరీ వారున్నారుకదా. వారిలో హతశేషులైన వారికి కూడా భూములివ్వడంలో కొంత ప్రొవిజను కల్పించడం ధర్మంకాదా. తాలూకాలవారీగా, జిల్లాలవారీగా అట్లా వున్నవారికి భూములిచ్చే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- మిలిటరీవారికి భూములు యిస్తూనే వున్నారు.

శ్రీ బి. హెచ్. విజయకుమార్‌రాజు (భీమవరం) :- రాజకీయ బాధితులుగా నమోదైనవారు ఒకే భూమికి యిద్దరు దరఖాస్తు పెట్టుకున్న సందర్భాలలో - జైలుకువెళ్ళి నాలుగు మూడు సంవత్సరాలుండి బాధలుపడిన వారికి, ఎప్పుడూ జైలుకు వెళ్ళకుండా రాజకీయ బాధితులుగా నమోదు చేయించుకున్న వారికీ తేడా వుంటుంది. కాబట్టి జైలుకు వెళ్ళినవారికి ప్రిఫరెన్సు యిస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- తప్పనిసరిగా.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :- రాజకీయ బాధితులకు భూమిలివ్వడంలో వారు జైలుకు వెళ్ళినట్లుగా సర్టిఫికేటు తేవాలని నిబంధన వున్నది. అది సవరించే ఉద్దేశం వున్నదా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- సవరిస్తూనే వున్నాము. ఎట్లాచేస్తే బాగుంటుందో ఆ విధంగా సవరించాము.

శ్రీ కె. మునుస్వామి (సత్యవేడు) :- రాజకీయ బాధితులకు ప్రత్యేకంగా కేటాయించడంలో చిక్కువస్తున్నది. ఎక్కడో జిల్లా లెవెలులో యిస్తే సర్టిఫికేట్సు పొందడం కష్టం అవుతున్నది. రాజకీయ బాధితులకు కూడా లాండ్‌లెస్‌పూర్‌కు యిచ్చే విధంగా లోకల్‌గావున్న భూమిని యివ్వడానికి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- వారు అప్లికేషను పెట్టుకుంటే వారు కోరినచోట ఎవరికీ అభ్యంతరం లేకపోతే యిస్తున్నాము.

శ్రీ పి. సుబ్బయ్య :- నిజమైన రాజకీయ బాధితులకు యివ్వవలసినదే. కానీ బోగస్ రాజకీయ బాధితులుకూడా తయారయ్యారు. మనం యిట్లా పొడిగింపుకుంటూ పోతే నిజమైన రాజకియ బాధితులకంటే బోగస్ రాజకీయ బాధితుల సంఖ్య పెరిగి పోతుంది, అటువంటి దానిని అరికట్టడానికి కట్టుబాట్లు చేస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- బోగస్ అనేది చాలాచోట్ల వుంటుంది. యిందులో కూడా కొంతమంది వుంటే వుండవచ్చు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- రాజకీయ బాధితులకు యివ్వాలనడంలో అభ్యంతరం ఏమీలేదు. కాని నిజంగా జైళ్ళకు వెళ్ళి తిండిలేకుండా వున్నవారికి పది శాతం మందికి కూడా యీనాటికి కూడా అందలేదు. జైలుకు వెళ్ళకుండా-మంత్రివర్గంలో అధికారంలోవున్న వారిచేతకానీ, కాంగ్రెసు పార్టీలో - కాంగ్రెసు కమిటీలో అధి కారంలోవున్న వారిచేతగానీ సర్టిఫికేట్సు తీసుకొని యిస్తున్నారు. నిజంగా జైలుకువెళ్ళి బాధలుపడిన వారికి యిప్పిస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- రూల్సు వున్నాయి. ఆ రూల్సుకు లోబడి వచ్చినవారికి యిస్తున్నాము.

శ్రీ ఆర్. బుచ్చిరామయ్య శ్రేష్టి (జగ్గయ్యపేట) :- స్వతంత్ర యోధులను సన్మానించడానికి పూనుకున్న ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. భూమి ఉన్నచోట మార్కెటు రేటు నిర్ణయించి ఇవ్వడం ఆచారంగా పెట్టుకున్నారు. మార్కెటు రేటును పడలించడానికి ప్రయత్నం చేస్తారా ? ఇప్పటివరకు భూముల కేటాయింపు అందరికి జరుగలేదు కనుక ఇక జరగడానికి అవకాశంలేదు. భూములున్నచోట పేదవారు ఆక్రమణ చేసుకుని శివాయిజమా అంటున్నారు. వారికి పారితోషికమైనా ఇవ్వడానికి ఆలోచిస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- వారి సలహాలు పరిశీలన చేస్తాము.

శ్రీ డి. కొండల్రావు (చింతపల్లి) :- గిరిజన ప్రాంతాలలో అల్లూరి సీతారామ రాజుతో జైలుకు వెళ్ళిన గిరిజనులున్నారు. వారిని రాజకీయ బాధితులుగా గుర్తించారా ? ప్రభుత్వం వారికి చేసిన సహాయం ఏమిటి ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- మల్లుదొరవంటి గొప్పవారిని గౌరవించడం జరిగింది. గౌరవించకుండా ఉన్న పేర్లు ఇస్తే తప్పకుండా ప్రభుత్వం మన్నించి లిస్టులో చేర్చు కుంటుంది.

శ్రీ జి. తిమ్మారెడ్డి (ఆళ్లగడ్డ) :- నంద్యాలలో రాజకీయ బాధితుడుగా ఉన్న వారు జిల్లా ఆఫీసరుగా ఉన్నారు. ఆయనకు ఇవ్వకూడదని అన్నారట. ఎందువల్ల ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- అయన ఉద్యోగులు. ఈ వ్యవహారాలు చేస్తుంటారు కాబట్టి వారికి తోచిన అనుమానాలు వ్రాస్తుంటారు. ప్రభుత్వం ఇవ్వకూడదని నిర్ణయం తీసుకున్నది.

### V. Os' Homes at Each Taluq Hqs.

386—

*581 (1560) Q. Dr. T. V. S. Chalapathi Rao (Vijayawada) :- Will the hon. Minister for revenue be pleased to state :

(a) whether it is not a fact that the Government has issued orders in G. O. Ms. No. 293 Revenue, dated 10-12-1959 to construct a village Officers' Home at a cost of Rs 20,000 each at every Taluq Head quarters wherever there is no such home at present; and

(b) if so, in how many Taluq Head quaters, the village Officers Homes were constructed till 31st March, 1970?

Sri P Thimma Reddy :

(a) Yes, Sir.

(b) A statement is laid on the Table of the House.

### STATEMENT PLACED ON THE TABLE VIDE ANSWER TO CLAUSE (B) OF L.A.Q. No. 1560, (STARRED), S. NO. 386

The Village Officers' Homes were not constructed in the Taluq Head-quarters of the following districts :

1. Srikakulam,
2. East Godavari,
3. Ongole,
4. Cuddapah,
5. Chittoor,
6. Nizamabad,
7. Karimnagar,
8. Warangal,
9. Medak,
10. Khammam,
11. Adilabad and
12. Kurnool.

The information regarding other districts is as follows :—

(1) **Visakhapatnam** :- Village Officers' Homes were constucted in 4 Taluk Headquaters i.e., (i) Visakhapatnam, (ii) Narsipatnam, (iii) Chodavaram and (iv) Madugula and they are under construction in 2 Taluks i.e. (i) Anakapalli and (ii) Elamanchili The Village Officers' Homes were constructed solely with the funds of Village Officers.

(2) **West Godavari** :- Village Officers' Homes were constructed with Village Officers' funds in the following taluks :-

(i) Bhimavaram, (ii) Tanuku, (iii) Tadepalligudam, (iv) Eluru and (v) Kovvur.

(3) **Krishna** :- Village Officer's Homes were constructed with Village Officers' funds in one Taluk (Kaikalur).

(4) **Guntur** :- Village Officer's Homes were constructed in 2 taluks with Village Officers' funds :- (i) Tenali and (ii) Guntur. They are in progross in 2 taluks with Village Officers' funds (i) Narasaraopet and (ii) Sattenapalli,

(5) **Nellore** :- There are proposals for construction at Guntur.

(6) **Anantapur** :- Village Officers' Home was constructed in one taluk (Madakasira) with Village Officers' Funds.

(7) **Hydrabad** :- Construction of one at Vikarabad Taluk with private funds is under proposal.

(8) **Mahabubnagar** :- Out of 12 Taluks, construction work is on hand in three taluks (i) Kodangal. (2) Makkthal and (3) Atmakur. The Government have not constributed any amount.

(9) **Nalgonda** :- Out of 7 taluks, two homes were purchased by the Village Officers Association in (1) Nalgonda and (2) Miryalaguda taluks. (i) Devarakonda. (ii) Suryapet (iii) Huzurnagar and (iv) Bhongir, proposals are there for construction.

శ్రీ ఆర్. మహానంద :- గ్రామాధికారులు తాలుకా ఆఫీసులకు పోయి నప్పుడు చాలా అవస్థపడుతున్నారు. జి. వో ఇచ్చినప్పటికి చాలా చోట్ల లేకుండా ఉంది. ఇప్పుడైనా అమలు చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి. :- ఎంతవరకు వీలువుంటుందో అంతా చేస్తాం,

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- సత్తెనపల్లి ఇన్ ప్రోగ్రెస్ అన్నారు. ఎన్ని సంవత్సరాలుగా ప్రోగ్రెసులో ఉంది?

శ్రీ పి. తిమ్మారెడ్డి :-నేను ఆ జిల్లాకు పోయినప్పుడు విచారిస్తాను.

Mr. Spaker : Questions 387 and 388 will be taken up together.

ASSIGNMENT OF PORAMBOKE LANDS

387—

*593 (1633) Q.—Sarvasri G. Sivaiah. P. Gunnayya (Patha-

patnam) :— Will the hon. Minister for Revenue be pleased to state

(a) the district-wise extent of Government Poramboke land assigned to the land less poor and poor peasants in the State by the end of August, 1970 and how much land is still available in the State for further assignment ;

(b) whether there is any proposal before the Government to appoint a Committee of legislators, to visit the districts and to go into the question of assignment ; if not, the reasons for the same ; and

(c) whether assignment pattas have been given to all such assignees ?

Sri P. Thimma Reddy :-

a) A statement is placed on the Table of the House.

b) No, Sir. There is no need for such Committee since the association of non-officials is ensured through Village Assignment Committees and Taluk Assignment Review Committees in the implementation of Crash Programme.

c) Provisional pattas are issued to all assigness as and when the assignment orders are passed by the Tahsildars and 'D' Form pattas are issued as soon as the sub-division of the land is finalised under rules.

Statement placed on the Table - vide clause (a) of L. A. Q. No. 1633 (starred) S. No. 387 put by Sri G. Sivaiah

| S. No. | Name of the district, | From 1.11.69 to 31.8.70 | |
|---|---|---|---|
| | | Extent assigned. | Extent available at the end of August, 1970. |
| 1. | Srikakulam | 29,487 | 21,727 |
| 2. | Visakhapatnam | 23,452 | 19,974 |
| 3. | East Godavari | 8,296 | 5,377 |
| 4. | West Godavari | 13,800 | 5,246 |
| 5. | Krishna | 32,315 | 14,531 |
| 6. | Guntur | 39,741 | 11,923 |
| 7. | Ongole | 72,398 | 1,12,512 |
| 8. | Nellore | 40,273 | 35,161 |
| 9. | Chittoor | 78,607 | 52,875 |
| 10. | Anantapur | 58,940 | 1,02,341 |
| 11. | Cuddapah | 59,022 | 14,814 |

| | | | |
|---|---|---|---|
| 12. | Kurnool | 37,516 | 16,186 |
| 13. | Mahaboobnagar | 27,568 | 3,659 |
| 14. | Medak | 33,644 | 13,288 |
| 15. | Nizamabad | 27,912 | 21,296 |
| 16. | Karimnagar | 14,859 | 7,909 |
| 17. | Adilabad | 57,216 | 35,234 |
| 18. | Warangal | 18,161 | 26,487 |
| 19. | Khammam | 85;734 | 75,429 |
| 20. | Nalgonda | 17,963 | 499 |
| 21. | Hyderabad | 12,882 | 1,523 |
| | Total : | 8,88,836 | 5,98,961 |

LAND ASSIGNMENT COMMITTEES

388 —

* 1494 (1666-U) Q. - Sarvasri K. Butchayya (Chilakalurinetal), M. B. Parankusam, Y. Venkata Rao (Vemoor), Vavilala Gopalakrishnayya (Sattenapalli) and Dhanenkula Narasimham (Udayagiri) :- Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether the meetings of the Land assignment committees are being held regularly at village, Taluk and District levels, in the State;

(b) If so, the extent of land, so far distributed through the Assignment Committees;

(c) the extent of powers given to the officers to conduct the meetings without the required quoram of the members limiting; the meeting to officials only and to take decisions;

(d) whether the land assignment staff have been reduced recently, and if so, how the distribution of land to extent of the objective of the Government could be achieved ?

Sri P. Thimma Reddy :-

(a) to (d) The answer is placed on the Table of the House.

Answer placed on the Table (vide) L. A. Q. No. 1666-U (starred) S. No. 388 put by Sarvasri K. Butchaiah, M. B. Parankusam and Y. Venkata Rao.

**Clause (a) :** It is reported that generally the meeting of the Village Assignment Committees and Taluk Assignment Review Committee are being held regularly in all the districts in the State, except in the districts of Nellore, Guntur, Khammam and Nalgonda, Even in respect of the excepted districts, it is reported that the meetings of

the Committees were held till the disbandment of the special staff appointed for assignment work under the crash programme. There was adverse criticism in the Assembly recently regarding the non-convening and non-functioning of the Committees regularly. In this connection, an assurance has been given that all information on the functioning of land assignment committees upto the taluk level would be made available to the House before the current Assembly Session ends and accordingly information will be furnished before this session ends

**Clause (b) :** 9.86 lakh acres.

**Clause (c) :** No quoram has been prescr bed for conducting the meetings and the officers are not invested with powers to conduct meetings and take resolutions by themselves.

**Clause (d) :** Yes Sir. The special staff is being continued in those districts where an extent of 1,000 acres and above is available in a taluk, and where the extent available is less than Ac. 1,000.00, the assignment work is being attended to by regular Revenue Inspectors

Sri G. Sivaiah :- Whether the land assigned has been surveyed and demarcated ? If not, what steps will be taken ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- సర్వేచేసి సరరేట్ చేసి రాళ్ళు ఫిక్స్ చేయడానికి ఆలస్యం అవుతుంది. సర్వే చేసినచోట ట్రబుల్ లేదు. సర్వేకాని భూమి విషయంలో ఎవరెవరు ఎంతెంత సాగుచేస్తూ వున్నారో లెక్కచేసి తరువాత తకరారు రాకుండా కాగితాలు యివ్వాలని చెప్పడం జరిగింది.

శ్రీ టి. సి. రాజన్ (పలమనేరు) :- సర్వే చేసినచోట కూడా చెక్ మెజర్మెంటు చేయకుండా వుండడం, మరొకరికి పట్టాలు యివ్వడం వుంది. కేటాయింపు సూక్ష్మంగా పరిశీలిస్తే సరియైనవారికి అందడం లేదు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :- కొన్ని చిక్కులున్నాయి. కొన్ని పొరపాట్లున్నాయి. తప్పులు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి కలెక్టర్ల కాన్ఫరెన్సులో చెప్పడం జరిగింది. It is a huge task, Sir and this sort of small mistakes are bound to occur

శ్రీ టి. సి. మారెప్ప (కళ్యాణదుర్గ) :- పోరంబోకు భూముల కేటాయింపు పెద్ద సమస్య. అనేక గ్రామాలలో 20 - 30 సంవత్సరాలుగా సాగు చేస్తున్న వారున్నారు. పట్టాలు ఇవ్వడానికి వీలులేదు. పోరంబోకు ఎసెస్ట్ వేస్తు కాదన్నారు. అక్కడక్కడ కలెక్టర్లు చేయడానికి వీలుంది అన్నారు. ఇన్ని సంవత్సరాలుగా స్వాధీనంలో ఉన్నప్పుడు ఎసైన్ చేయడానికి ఇబ్బంది ఏమిటి ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- ఒకానొకప్పుడు క్లాసిఫికేషన్ చేసినది. అభ్యంతరం లేనిచోట పట్టాలు ఇస్తున్నారు.

శ్రీ మాలె వెంకటనారాయణ :- ఇటీవల ఏలూరు తాలూకాలో దాదాపు రెండు మూడు వేల ఎకరాలు డిఫారెస్టు చేసారు. సిబ్బందిలేక పని స్థంభించిపోయింది. కలెక్టరు గారు వ్రాసారు. మంజూరు చేస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- ఎక్కడెక్కడ భూమి వుందో ప్రతి వెయ్యి ఎకరాలకు ఒక అసిస్టెంటును ప్రతి ఫిర్కాకు ఒక సర్వేయరును ఇచ్చారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :- ఎసైన్ చేసాం అని సర్టిఫికేట్లు ఇస్తారు. పట్టాలు యిచ్చిన తరువాత అక్కడకు పోతే స్టే ఆర్డర్సు ఇస్తున్నారు. ఈ విషయమై ఏమి చర్య తీసుకుంటున్నారు ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- చాలామంది సభ్యులకు తెలుసు. నాకు తెలుసు. కొన్ని చిక్కులున్నాయి. కొంతమందికి వేరే భూములున్నా ఈ భూములకు పట్టాలు తీసుకుంటారు. పరిశీలన చేసినప్పుడు కొన్నిచోట్ల బైటకు వస్తాయి. కొన్ని చోట్ల క్యాన్సిల్ చేయవలసి వస్తుంది. కొన్నిచోట్ల సంఘాలున్నప్పటికి సంఘాలులేనట్లు లెక్కలలో ఉంటుంది. అక్కడ కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :- కొన్ని భూములలో చెట్లు వుంటే వాటి వ్యాల్యూ కట్టాలి అంటున్నారు. కట్టే శక్తి లేనందువల్ల ఇతరులకు ఇవ్వడం జరుగుతోంది. పేద ప్రజానీకానికి ఇటువంటివి లేమంటా ఉత్తరువు ఇస్తారా ?

Sri P. Thimma Reddy :- It has not come to my notice.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :- ఆగస్టు 1970 నాటికి రాష్ట్ర వ్యాపితంగా 6 లక్షల ఎకరాల భూమి ఎసైన్ చేయడానికి మిగిలివుంది. మాకు తెలిసిన సమాచారంబట్టి ఆనాటి నుంచి ఎసైన్‌మెంట్ కమిటీలు పనిచేయడం లేదు. స్పెషల్ స్టాఫ్ లేదని ఆపివేసారు. ఆ స్టాఫ్ పోకుండా పూర్తి అయ్యేవరకు ఉంచుతారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- నాకు వచ్చిన ఇన్‌ఫర్మేషనుబట్టి, ఏ ఏ జిల్లాలలో సఫిషియంట్ ఏకరేజి ఉందో అక్కడ కలెక్టర్లు కోరిన ప్రకారం స్పెషల్ స్టాఫ్‌ను కంటిన్యూ చేస్తున్నాం.

శ్రీ ధనెంకుల నరసింహం :- తాలూకా కమిటీలు, ఫిర్కా కమిటీలు జిల్లా కమిటీలు సక్రమంగా సమావేశం జరుపుతున్నాయా ? కోరం లేకపోయినా అధికారులు ఓవర్‌లుక్ చేస్తున్నారనే విషయం తెలుసునా ?

Mr. Speaker :- He will inform the House as to how many meetings were held by the end of.........

Sri P. Thimma Reddy :- If you permit me, I will read out.

మిస్టర్ స్పీకర్ :- నాట్ నెససరీ. అప్పుడు అంతా వస్తుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- శివాయ జమాదారులను ఎవిక్టు చేయాలనే అభిప్రాయంతో కమిటీ పెట్టారు. నెలకు ఒకసారి సమావేశ పరచాలని నోటీసు పంపించారు. మూడు జిల్లాలలో జరగలేదు. ఎందువల్ల ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- ఇదివరకు ఆ ప్రశ్న వచ్చింది. వివరాలు తెప్పించి మనవి చేస్తానన్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- రెండు జిల్లాలలో మీటింగు జరగలేదు.

మిస్టర్ స్పీకర్ :- దానిగురించి కంప్లీటుగా వివరాలు తెప్పించుకొని హౌసులో ఆన్సరు చేయాలని చెప్పాను. ఆ విధముగా చేస్తామన్నారు.

## PROMOTIN TO A RETIRED AND RE-EMPLOYED MUNICIPAL COMMISSIONER

389—

*2286 Sri B. Ratnasabhapathy (Rajampeta) :- Will the hon. Minister for Municipal Administration be pleased to state,

(a) Whether it is a fact that the 1st Grade Municipal Commissioner, Mr. K. Koteswara Rao, who ought to have been retired in May, 1970 is allowed to continue;

(b) Whether he has been promoted to a higher post as Assessor and Collector at Hyderabad; and

(c) If so, the special reasons for continuing him in service and giving him promotion?

The Minister for Municipal Administration (Sri N. Chenchurama Naidu) :-

(a) The answer is in the affirmative.

(b) The answer is in the affirmative.

(c) He is being continued by virtue of stay orders issued by the High Court on 5th May, 1970, on the writ petition filed by Sri K. Koteswara Rao. As he is a regular senior I Grade Municipal Commissioner and since a regular panel of Municipal Commissioners, I Grade fit for promotion as Special Grade Municipal Commissioners could not be prepared due to administrative difficulties Sri K. Koteswara Rao was promoted purely on temporary basis as Special Grade Municipal Commissioner according to seniority.

శ్రీ బి. రత్న సభాపతి :- ఆ స్టే ఆర్డరును చదివి వినిపిస్తారా ?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :- అధ్యక్షా, 55 సంవత్సరాలు అయిపోతున్నాయి. 7-మే, 1970 నాటికి నోటీసు చేశాము. హీ ఈజ్ టు రిటైర్ ఆన్ 7-5-70 అని ఆర్డర్ను హైకోర్టు స్టే చేస్తూ ఆర్డరు యిచ్చింది.

మిస్టర్ స్పీకర్ :- స్టే ఆర్డరును చదవండి.

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :- యిక్కడ లేదు సర్.

శ్రీ బి. రత్నసభాపతి :- స్టే ఆర్డరులో ఏమి వుందంటే మే. 1970 లో కోర్టు

స్టే యిచ్చింది. గవర్నమెంటు వారికి డేట్ ఆఫ్ బర్త్‌లో డిస్క్రిపేన్సీ వుందని పెటిషను పెట్టుకుంటే డిస్క్రిపేన్సీ ఏమీ లేదు. యూ విల్ హేవ్ టు రిటైర్ ఆన్ 7-మే, 1970 ఆర్డరు యిచ్చే పరిస్థితిలో వున్నప్పుడు వారు కోర్టుకు పోయినారు. కోర్టువారు స్టే యిచ్చినారు. కంటెంట్స్ ఆఫ్ ది స్టే ఆర్డరు- 'He has to retire on 7th May' అని స్టే యిచ్చినారు. 70 మేలో స్టే యిచ్చినారు. ఇస్తే The Government till now has not disposed off the file. Why so much of delay. He was not only allowed to continue but permission was also given to him. why?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :- గవర్నమెంటు డిస్పోజ్ ఆఫ్ చేయాలని యివ్వలేదు. హైకోర్టు స్టే చేశారు. గవర్నమెంటు యిచ్చిన ఆర్డరును యింప్లిమెంటు చేయకూడదని చెప్పారు.

శ్రీ బి. రత్నసభాపతి :- నో సర్. స్టే ఆర్డరు యిక్కడకు తీసుకురాలేదు.

Mr. Speaker :- I will ask the Minister to place it on the Table of the House.

Sri B. Ratnasabhapathi :- That would be better, Sir. Let him place it on the Table of the House.

PAYING COMPENSATION TO MUNICIPALITIES

390—

* 1365 Sri Dhanenkula Narasimham :- Will the hon. Minister for Municipal Administration be pleased to state:

(a) Whether the Government is still paying compensation to Municipalities in Andhra area for the loss sustained by them due to the abolition of Toll-gates by the composite Madras State ; and

(b) If so, the amount being paid every year ?

Sri N. Chenchurama Naidu :-

(a) Yes, Sir :

(b) Compensation to Municipalities is paid for the loss of income from tolls or vehicle tax on MotorVehicles or both. It is not possible to specify the amount payable on account of the abolition of toll gates separately.

ఎ. చెల్లించడం జరుగుతున్నది.

బి. టోల్‌గేటు లేక మోటారు వాహనాలపై వాహనపు పన్ను లేదా రెంటింటి నుంచి కలుగుతున్న నష్టానికిగాను మునిసిపాలిటీలకు నష్టపరిహారం చెల్లించడం జరుగుతున్నది. అందువల్ల టోల్‌గేటు రద్దు చేయడం మూలంగా చెల్లించవలసిన మొత్తాన్ని విడిగా నిర్దిష్ట పరచడం సాధ్యం కాదు.

శ్రీ ధనెంకుల నరసింహం :- నష్ట పరిహారం ఎన్నాళ్ళవరకు చెల్లించవలసి ఉంటుంది ? ఇప్పటివరకు చెల్లించిన మొత్తం తెలియచేస్తారా ?

శ్రీ ఎన్. వెంకటరామానాయుడు :- ఇప్పుడు పర్మనెంటుగా చెల్లించేది నష్ట పరిహారం.

Mr. Speaker :- Only Members who have put the question are requested to put supplementaries.

TRAVELLING ALLOWANCE TO THE BASIC HEALTH WORKERS

392—

*1147 (1768) Q:- Sri K. Govind Rao (Anakapalli) :- Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) whether any travelling allowance or fixed travelling allowance is being paid to the Basic Health Workars in N. M.:E. P. in our State; and

(b) if not, the reasons therefor ?

The Minister for Health and Medical (Sri Mohd Ibrahim Ali Ansari) :-

(a) No, Sir.

(b) The question of sanction of fixed Travelling Allowance to these workers is under active consideration of the Government.

BRUTAL ASSAULT OF A HARIJAN YOUTH IN MOTURU VILLAGE

393—

*1966 Q:- Smt. J. Eshwari Bai :- Will the hon. Minister for Home be pleased to state :

whether any action was taken against those responsible for the brutal assault of a Harijan Youth by name Yohan in Moturu village in Krishna District during the month of March 1971 ?

The Minister for Home (Sri J. Vengala Rao) :-

Yes. A case in Cr No. 7/71 under section 302 IPC was registered in Gudivada Taluk Police Station regarding the incident and a charge sheet was also filed on 26-6-71.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :- ఇందులో చంపేసినందుకు కేసు పెట్టారుగాని ఎంతమంది పైన కేసుపెట్టారు ? వారిపేర్లు చెప్పండి.

శ్రీ జె. వెంగళరావు :- గంటా రామకోటేశ్వరరావు అనే ఒకాయన ఉన్నాడు. అయనే కొట్టాడు. వెదురుకర్రపెట్టి కొట్టాడు. కొడితే అదెబ్బవల్ల చనిపోయినాడని రిపోర్టు వచ్చింది. ఆయనమీద కేసుపెట్టారు. చార్జిషీటు ఫైలు అయినది. పెండింగులో ఉంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :- అన్యాయంగా కృష్ణాజిల్లాలో హరిజనులను కొట్టి చంపుతున్నారు. వారిపైన ఏమిచర్య తీసుకుంటున్నారు ?

మిస్టర్ స్పీకర్ :- విచారణ జరుగుతున్నది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :- ఏమి విచారిస్తారు ? కోర్టుకు పోతుంది. హషప్

అవుతుంది. విట్‌నెస్ చెప్పడానికికూడా రావడానికి భయపడుతారు.

శ్రీ జె. వెంగళరావు :- విచారణ లేకుండా మేము ఉరి తీయలేముకదా.

మిస్టర్ స్పీకర్ :- కోర్టులో సాక్ష్యం ఉండాలికదా.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :- సాక్ష్యం చెప్పినవారినికూడా చంపుతారు.

## NAGARAS IN ANDHRA PRADESH

394—

*1254 Q:- Sri P. Sanyasi Rao :- Will the hon. Minister for Social Welfare be pleased to State :

(a) the population of the Nagaras in Andhra Pradesh;

(b) whether the Government had previously i. e. before 20-6-70 recognised most of them except a few, who consist of coolies and petty ryots as backward classes and provided all facilities; and

(c) the reasons for excluding the Nagaras from Backward Communities ?

The Minister for Social Welfare (Sri D Perumallu) :-

a) The population of the Nagaralu Community as per the data collected by the Backward Class Commission in 1968 is 40,761.

b) The entire community Nagaralu was included in the previous list of Backward Classes issued in G. O. Ms. No 1880 Edn., dated 29-7-1966 and which was struckdown by the Courts.

c) The Backward Class Commission considered that the Nagaras are neither socially nor educationally backward. Hence it was not included in the list of Backward Classes.

## UPGRADING OF ALL INDIA RADIO STATION AT VISAKHAPATNAM

395—

*210 Q:— Sri Pragada Kotaiah (put by Sri B. Ratnasabhapati) :- Will the hon. Minister for Intofmation & Public Relations be pleased to state :

(a) whether the Government of India have decided to upgrade the all India Radio Station at Visakhapatnam;

(b) if so, what are the changes proposed to be made to make the station a full pledged one; and

(c) the time by which the work will be completed ?

The Minister for Handloom and co-operative Factories deputised the Minister for Information and public relations and answered the question.

Sri A. Bhagavantha Rao :-

(a) Yes Sir.

(b) It is proposed to install a high power transmitter of 100 KW MW.

(c) The work is expected to be completed by 1973-74.

శ్రీ బి. రత్నసభాపతి :- విశాఖపట్నంలో అప్‌గ్రేడ్ చేయాలనేటటువంటి క్వశ్చనుకు యిన్ఫర్మేషను యిచ్చారు. మనరాష్ట్రంలో యింకా ఉన్నాయి. విజయవాడ, కడప ఉన్నాయి. కడపను మొట్టమొదట అప్‌గ్రేడ్ చేయాలనే ఆలోచన ఉందని తరువాత ఏ కారణాలవల్లనో విశాఖపట్నానికి తరలించినారు. కడపలో అప్‌గ్రేడ్ చేయడానికి గవర్నమెంట్ ఆఫ్ యిండియా రికమెండ్ చేసి వచ్చేటట్లు చేస్తారా ?

శ్రీ ఎ. భగవంతరావు :- కడపకాని విజయవాడగాని అప్‌గ్రేడ్ చేయాలనే ప్రొపోజల్స్ ఉన్నట్లు యిన్ఫర్మేషనులేదు కాని I will convey the fellings to the concerned Minister.

శ్రీ కె. మునుస్వామి (సత్యవేడు) :- అధ్యక్షా, విజయవాడది చాలా లో స్టేజిగా ఉంది. దానివిషయంలో యింతవరకు అప్‌గ్రేడ్ చేస్తామని సక్రమమైన పరిస్థితిలో డెవలప్ చేస్తామన్నారు. స్పెషలుగా రికమెండుచేసి అన్ని హంగులతో డెవలప్ చేస్తారా ?

Sri A. Bhagavantha Rao :- I will convey this information to the Minister.

శ్రీ యస్. వేమయ్య :- అధ్యక్షా, అసలు అప్‌గ్రేడ్ చేయడానికి ఎంత ఎస్టిమేటెడ్ కాస్టు అవుతుంది ? యింత దీర్ఘకాలం ఎందుకు అవుతున్నది ? ఎక్స్‌పడైట్ చేయడానికి వీలులేదా ?

శ్రీ ఎ. భగవంతరావు :- 73-74లో కంప్లీటు అవుతుందన్నారు. 11-6-71 కూడా the plan and other papers have been forwarded from the Government of ind a to the Collector, Visakhapatnam.

శ్రీ ఎం. వెంకట నారాయణ :- అకాశవాణి కేంద్రాలలో హైదరాబాదుకి, విశాఖపట్నానికి, విజయవాడకు, కడపకు కోఆర్డినేషను ఉండడంలేదు. హైదరాబాదు కార్యక్రమాలు విజయవాడకుగాని విశాఖపట్నానికిగాని కడపకుగాని ప్రసారం కావడం లేదు. అంటే కోఆర్డినేషన్ లేదని తెలుస్తున్నది. కోఆర్డినేషను ఉండేటట్లు చేయడానికి యోచిస్తారా ?

Mr. Speaker :- This will be postponed to the date on which the demand is coming up. This will not be merged with the discussion. This will be taken up under Rule 73, and there will be discussion on this on that date.

(2) REVISION OF PAY SCALES OF TEACHERS WORKING IN GOVERNMENT COLLGE OF FINE ARTS AND ARCHITECTURE. HYDERABAD.

Sri P. V. Narasimha Rao :- In one sentence, I can say, it is under the consideration of the Government, Sir, in consultation with the Finance Department. Actully the Technical Eduction personnel are now getting the All India Council for Technical Education scales with effect from 1960 or 1961. These scales are already said to be

higher than the scales in the General Education Department. The need for revision is being examined. That is the position.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- అంబ్లీలో ముందు అడిగితే కౌన్సిలులో చెప్పారు. అక్కడ మాకు తృప్తిలేదంటున్నారు.

Sri P. V. Narasimha Rao :- The same thing I am circulating here. I have no objection; if the question had come earlier I would have told the House the stand of the Govrnment. But it so happened in the schedule of Business it has come today. We have sent the same note.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- క్వశ్చనులో వచ్చినప్పుడు టేబులు పయిన పెడతామన్నారు. మేము అడిగిన తరువాత ఇక్కడ కాకుండా కౌన్సిలులో చెప్పారు.

Sri P. V. Narasimha Rao :- Time was allotted for discussing this particular matter Only at that stage, I circulated the note. Identical note is being circulated here.

Sri Vavilala Gopalakrishnayya :- That is our complaint.

Sri P. V. Narasimha Rao :- When the matter came up for discussion, it was then that it was circulated, not before.

శ్రీ ఆర్. మహానంద :- ముందుగా కౌన్సిలులో చెప్పింది. మొదట ఇక్కడ అడిగాము.

మిస్టర్ స్పీకర్ :- మీ కిద్దరకూ చెప్పాలనుకున్నాను. I will consider about it. I will get it examined.

## (3) Responsibility of Passengers to Purchase tickets in the R. T. C. Buses

శ్రీ సి. వి. కె. రావు :- అధ్యక్షా. బస్సు ఎక్కాలంటే టిక్కెట్టు కొనాలి. టిక్కెట్టు లేకుండా బస్సు ఎక్కరాదు. టిక్కెట్టు కొందామంటే టిక్కెట్టు కొననివ్వరు. బస్సు ఎక్కుదామంటే బస్సు ఎక్కనివ్వరు. ఆ పరిస్థితి ఉంది. కొంతమంది పెద్దమనుష్యులు ముందుగా బస్సు ఎక్కుతారు. వారికి టిక్కెట్ దొరుకుతుంది. కాని వారి వెనుక వున్న అమాయకులకు టిక్కెట్టు లభ్యం కాదు. ప్రభుత్వంవారు ఆ వెనుకనున్న అమాయకులను ప్రాసిక్యూట్ చేస్తామంటే మతి ఉందా అని అడుగుతున్నాను. వెనుక వున్నవారుకూడా టిక్కెట్ లేకుండా బస్సు ఎక్కరు కదా. కొంతమంది బుద్ధి ఉపయోగించి రద్దీ లెక్కచేయకుండా తోసుకొని ముందు బస్సు ఎక్కుతారు. టిక్కెట్ సంపాదించుకుంటారు. ముందుగా దిగిపోతారు. ప్రభుత్వ విధానం ఎంత తలతిక్కగా ఉందో పరిస్థితులు కూడా అంత తలతిక్కగా వున్నాయి. శాసనం ప్రకారం బాధ్యత ఎవరిది? బాధ్యత టిక్కెట్ కొన్నవారిది కాదు. కుర్చీలో కూర్చుని పెత్తనం చేసేవారిది. కనుక

యీ బాధ్యత అంతా కండక్టరుది. కండక్టరు బాధ్యత టిక్కెటు లేనప్పుడు ప్రయాణీకునికి టిక్కెట్ ఇవ్వాలి. టిక్కెట్ తీసుకోకుండా ఎక్కడ దిగిపోతాడు. రష్యాకు వెడతాడా లేక చైనాకు వెడతాడా. కాబట్టి యీ పరిస్థితులలో అతను క్రిందికిదిగి టిక్కెట్ తీసుకున్నవారిని ప్రాసిక్యూట్ చేయడం మంచిది కాదు. అటువంటి అమాయికులపైన దండయాత్ర సాగించవద్దని కోరుతున్నాను. శాసనం ఉంది. మంత్రిగారు ఇప్పుడు మంత్రి క్రిందటిసారి మంత్రే. కాబట్టి వారిని అమాయకులయిన ప్రయాణీకులను ఇబ్బంది కలుగచేయవద్దని కోరుతున్నాను.

డా. యం. యన్. లక్ష్మినరసయ్య :- వారు రివర్సుగా చెబుతున్నారు. పాసింజర్సుకు బాధ్యత ఫిక్స్ చేయాలని ఉంది.

శ్రీ సి. వి. కె. రావు :- పాసింజరుల పయిన బాధ్యత ఉంటుంది. కండక్టరు టిక్కెట్ ఇవ్వాలి.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :- బస్సు కండక్టరు ఆధీనంలో ఉంటుంది. కండక్టరు పయిన కాకుండా పాసింజరుల పయిన బాధ్యత ఉంటే వారు టిక్కెట్ కొనకపోతే నేను బాధ్యుడను అనే భయముతో పాసింజరు కండక్టరువద్ద టిక్కెట్ తీసుకుంటారు. ఆ విధంగా ఫ్రాడ్ ఉండదని చెబుతున్నారు.

డా. యం. యన్. లక్ష్మినరసయ్య :- రాజేశ్వరరావుగారు చెప్పింది బాగుంది.

శ్రీ సి. వి. కె. రావు :- పాసింజరు కండక్టరువద్ద టిక్కెట్ తీసుకొనేటట్లుగా కండక్టరుపయిన అయినా గాని మరెవరిపైన అయినా ఆ బాధ్యత ఉండాలి. తమరు నేను చెప్పింది వినకపోతే ఎలా?

Dr. M. N. Lakshminarsiah :- In G. O. Ms. No 1165, Home, dated 28-7-1970 the Andhra Pradesh Motor Vehicles Rules, 1969 have been amended by inserting a new rule 273-B making the passengers liable to produce a ticket on demand by a conductor, driver or other person authorised in this behalf. The above rule was published in the Rules Supplement-Part I of the Andhra Pradesh Gazette dated 27-8-1970 at page 274. A breach of the above rule is, in accordance with Section 112 of the Motor Vehicles Act, punishable with fine. As the responsibility for purchasing tickets in the buses has been fixed on the passengers the question of non-implementation of assurance given by Government does not arise.

Subsequently a meeting was held on 12-8-1970 at the Secretariat to discus the subject relating to the constitution of a Mobile Court in the twin cities to try cases arising out of ticketless travelling in Andhra Pradesh State Road Transqort Corporation Buses. The Secretary, Home Department, General Manager, Andhra Pradesh

State Road Transport Corporation and representatives of the Andhra Pradesh State Road Transport Corporation Mazdoor Union, attended the metting. It has been agreed to constitute a Mobile Court in the twin cities only for eradicating ticketless travel in the Andhra Pradesh State Road Transport Corporation Buses. The matter has been taken up with the High Court. They desired to have information in regard to the (a) provision of law under which ticketless travel in buses is punishable, and (b) the number of cases filed during the last two years

The additional information required by the High Court has been furhished to it after consulting the General Manager, Andhra Pradesh State Road Transport Corporation. The views of the High Court are awaited.

(Sri K Ramanadham in the Chair)

## (4) Hunger strike by workers of M/S. Ferro Alloys Corporation, Garividi.

శ్రీ పి. సాంబశివరావు (గజపతినగరం) :- అధ్యక్షా, మన విశాఖపట్టణం జిల్లా బార్డర్లో ఫెర్రోఅలాయీస్ కార్పొరేషన్ అనే ఒక ఇండస్ట్రీ ఉంది. కాని ఫెర్రో మాంగనీసు ప్లాంటు, ఫెర్రోకోక్ ప్లాంటు అని రెండు ప్లాంట్సు ఉన్నాయి. అక్కడ 5వ తేదీన ఒక నాలుగు వందల మందిని రిట్రెంచి చేయడానికిని మళ్ళీ నిన్ననే 250 మందిని రిట్రెంచి చేసినట్లు ఈ వేళ టెలిగ్రాంకూడా వచ్చింది. దానివల్ల కార్మికులలో అసంతృప్తి పెరిగి అక్కడ 6వ తేదీనుంచి ఇన్‌డెఫినెట్ ఫాస్టు సత్యాగ్రహం చేస్తున్నారు. హంగర్‌స్ట్రయిక్ చేస్తున్నారు. అప్పుడే ఈరోజుకు 7వ రోజు అయింది. పరిస్థితులు చాలా విషమిస్తున్నాయి. అయితే ముఖ్యంగా దీనిలో రెండు యాస్పెక్ట్సు ఉన్నాయి. ఒకటి ఏమంటే అది హెవ్వీ కరెంటు కంజంప్షన్ చేసే ఇండస్ట్రీ. సుమారు వాళ్ళు ఇంతకుముందు సంవత్సరానికి 80 లక్షల రూపాయలు కంజంప్షన్ ఛార్జెస్ కడుతున్నారు. ఈ పవర్ టారిఫ్ రైజు చేయడంవల్ల ఇంకో 80 లక్షల రూపాయలు కరెంటు ఛార్జెస్ కట్టవలసి వస్తుంది. అందుచేత మేము ఇంత కంజంప్షన్ కట్టినప్పుడు మాకు వచ్చే ప్రాఫిట్సు తక్కువ. అందుచేత మేము ఈ ఇండస్ట్రీ నడపలేమని వారు అంటున్నారు. అయితే ఇది ప్రభుత్వం దృష్టికి తేవడంకూడా జరిగింది. ప్రభుత్వం మొన్న 8వ తేదీన ఏదో మీటింగు పెట్టుకున్నారు. దాని రిజల్టు ఏమైనాయో మాకేమీ తెలియదు. వాళ్ళు ఇంత డబ్బు ఇచ్చి పెట్టుకోలేము. మిగతా స్టేట్సులో మాకు యూనిట్ 4 పైసలకు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు. అందుచేత మేము 40 లక్షల రూపాయలు పెడితే ఇక్కడనుంచి ఫ్యాక్టరీని ఎత్తివేయవచ్చును. అందుచేత పై స్టేట్సులో పెట్టుకొందామనే ఉద్దేశ్యంతో వారు ఫ్యాక్టరీని మూయడానికి ఏర్పాటు చేస్తున్నారు. అయితే దీనిలో ఆంధ్రులందరికీ ఉద్యోగాలు ఇచ్చినారు. ముఖ్యంగా విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలో ఉన్నవారందరికీ ఉద్యోగాలు ఇవ్వబడినది. అందుచేత ఆ ఇండస్ట్రీ పోవడంవల్ల

ఇచ్చుట కార్మికులకు చాలా నష్టం కలుగుతుందని మనవిచేస్తున్నాను. అయితే ముఖ్యంగా మూసివేసిననాడు ప్రభుత్వం అన్నా చేబట్టి వెంటనే దానిని తీసుకొని నడిపించాలి. లేక పోతే కార్మికులలో అసంతృప్తి పెరిగి చాలా తీవ్రరూపం దాలుస్తుందని మనవి చేస్తున్నాను. వారు ఇండస్ట్రీస్ సెక్రటరీగారికి ఒక ఉత్తరం వ్రాశారు. ఆ ఇండస్ట్రీని పరిశీలించడానికి ఏదో హైపవర్ కమిటీ వేస్తాము అంటున్నారు. ఆ రిపోర్టు వచ్చేవరకు పాత రేట్లను వసూలు చేసినట్లయితే ఈ వర్కర్స్‌ను తీసుకొంటామని వాళ్ళు చెబుతున్నారు. అందుచేత ప్రభుత్వం అది ఆలోచించి తక్షణం చర్య తీసుకోకపోయినట్లయితే చాలా అలజడులు జరుగుతాయని మనవిచేస్తూ కార్మిక మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు దీనిలో శ్రద్ధ తీసుకొని తగిన ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

Sri G. Sanjeeva Reddy :- Sir, the Ferro Alloys Corporation Ltd., Visakhapatnam, is not in a position to bear the high electricity tariff. While it was corresponding with the Government and the Electricity Board to give consideration to this aspect, it seems, the Electricity Board have further enhanced the tariff by over 31%. So, having left with no other alternative, the Management has decided to close down part of the plant from 1-8-1971 and the entire Ferro Chrome Plant from 1-10-1971.

On 1-8-1971, 40 workers who are not eligible for retrenchment compensation have been discharged. On 22-8-1971, 41 workers are going to be retrenched and by October 1971 nearly 700 workers will be out of employment. Apart from the number of about 800 workers borne on the muster roll who will be affected by this closure by October 1971, other workers numbering nearly 1,500 employed on lime stone and quarries and about 150 workers employed on the Saw Mill making wood chips which are utilsed in the ferro chrome plant and a numer of contract labour at the Railway siding and lorry loading and other miscellaneous work numbering 300 workers will be rendered unemployed.

As retrenchment is category-wise, certain senior workers who happened to be juniors in other category are being affected thereby. One of them is Sri Y. Lakshmana Rao who is the present General Secretary of the Union and the workers are agitated over it.

The Union has threatened that it would organise hunger strike with effect from 6-8-1971 in front of the Work Manager's residence in order to spot-light their grievance that may arise in view of the retrenchment of the employees. The hunger strike by 2 workers of the Corporation resorted to from 6-8-1971 is continuing ఇందులో ఇంకో విషయం చెప్పాలి. ముఖ్యమంత్రిగారు ఈ సమస్యపైన అందరి ఆఫీ.

సరులను, మేనేజ్‌మెంటువారిని 3-8-71 వ తేదీన పిలిపించారు. ఏవైతే పవర్ ఇన్‌సెంటీవ్ ఇండస్ట్రీస్ ఉన్నాయో వాటిలో ఈ రేటు ఎన్‌హాన్స్ చేయడంవల్ల వచ్చిన ఇంప్లికేషన్సు ఎగ్జామిన్ చేయడానికి మీటింగుకు పిలిచారు. ఈ మీటింగులో ముఖ్యంగా ఈ కంపెనీవారు ఈ విషయంపైన చెప్పినప్పుడు ఉన్న పరిస్థితిని స్టేటస్‌కోను మెయిన్‌టన్ చేయండి ప్రభుత్వం కనీసం రెండు మాసాల లోపున ఆలోచించి ఒక నిర్ణయానికి వస్తుంది. మరి ఈ విషయం ఆలోచించేవరకు మీరు తప్పకుండా ఎదురు చూడాలని ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వంనుంచి సలహా ఇవ్వడం జరిగింది. అయిన మేనేజ్‌మెంటు వారు మేము ఇది మోయలేమని వారు రిట్రెంచి చేస్తామన్నారు. ఇది మంచిది కాదని మా డిపార్టుమెంటునుంచి కూడా వారికి తెలియపరచడం జరిగింది. ప్రభుత్వం సింపథిటిక్‌గా మరి ఏ పవర్ బేస్టు ఇండస్ట్రీస్ ఉన్నాయో లేక ఇతర ఇండస్ట్రీస్‌పైన ఎన్‌హాన్స్‌మెంటువల్ల ఏ ఎఫెక్టు అయిందో దాన్ని ఆలోచిస్తున్నది. మరి ఆలోచన ఏమి అవుతుంది. ఆలోచించి ఏమి నిర్ణయం తీసుకొంటామో తరువాత చెప్పడం జరుగుతుందని మనవి చేయడమైనది.

శ్రీ పి. సుబ్బయ్య :- 740 మందిని తీసేస్తున్నారు. మరి గవర్నమెంటు నిస్సహాయత ప్రకటిస్తున్నది. తీసేయకుండా ఏమైన చర్యలు తీసుకుంటారా ?

శ్రీ జి. సంజీవరెడ్డి :- ఇందులో ఒక ప్రక్క ఎలక్ట్రిసిటీబోర్డువారు ఈరేటును పెంచినా కాని మాకు లాస్ వస్తుందేమో అంటున్నారు. రెండో ప్రక్కన ఈ మేనేజిమెంటువారు ఈ రేటు పెంచినట్లయితే పవర్ బేస్టు ఇండస్ట్రీ నడపడం వీలుకాదని చెబుతున్నారు అందుకే మన ముఖ్యమంత్రిగారు తదితర అందరి ఆఫీసర్లను మేనేజిమెంటు వారిని ఈ నెల 3వ తేదీన పిలిపించారు. వారి విషయాలన్నీ విన్నారు. విన్నతరువాత దీన్ని త్వరగా ఎగ్జామిన్ చేయమని చెప్పారు. మరి మేనేజిమెంటుకు సలహా ఇవ్వడంకూడా జరిగింది. రెండు మాసాలలో ప్రభుత్వం నిర్ణయం చేస్తుంది. అంతవరకు మీరు వేచి యుండాలని చెప్పి వారిని కోరడం జరిగింది. వారు దానిపైన ప్రభుత్వం చెప్పిన సలహాలు పాటించినట్లు లేదు. దాన్నిగురించి లేబర్ డిపార్టుమెంటువారు వారికి వ్రాయడం, ఆఫీసర్లను పంపించి కొంత ఆపడానికి ప్రయత్నం చేస్తోందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సాంబసివరావు :- మూడవ తేదీన ఈ మీటింగు అయిన తరువాత వాళ్ళు ఇండస్ట్రీస్ సెక్రటరీని కలుసుకొని ఒక ఉత్తరం కూడా వ్రాయించారు. మీరు స్టేటస్‌కోను మెయింటన్ చేస్తామని ఒప్పుకున్నట్లయితే మేము ఫ్యాక్టరీని రన్ చేస్తాము. మేము రిట్రెంచి చేయమనికూడా వ్రాశారు. కాని దానికి ఇండస్ట్రీస్ సెక్రటరీగారి దగ్గర నుంచిగాని ప్రభుత్వం దగ్గరనుంచి గాని ఏ రిప్లయి లేదు. ఒకవేళ రిప్లయి మీరు ఈ రోజునే పంపించినట్లయితే తప్పకుండా వాళ్ళు ఎవరిని రిట్రెంచి చేయకుండా మేము కంటిన్యూ చేస్తామని వారు లెటర్ వ్రాసి యిచ్చారు. అది పర్‌స్యూ చేయమని కోరుకున్నాను.

శ్రీ జి. సంజీవరెడ్డి :- దీనిపైన నిర్ణయం తీసుకొనేది ఉంది. ఇది చాలా పెద్ద విషయం. ముఖ్యమంత్రిగారు ఇంకా ఇతరులు దీనిని ఆలోచిస్తున్నారు. దీనిపైన ఇంకో కాల్ ఎటెన్షన్ కూడా ముఖ్యమంత్రిగారికి ఉంది. రెండు మూడు రోజులలో వస్తోంది. వారు దీనిపైన అన్ని వివరాలు తెలియజేస్తారని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- కాల్ ఎటెన్షన్ రేపు ఎప్పుడో రావచ్చు. ఈ వేళ సీరియస్ సిట్యువేషన్ ఉంది. ఇప్పుడు చీఫ్ మినిష్టరుగారు ఢిల్లీ వెళుతున్నారు. అందులో ఈ వేళ చీఫ్ మినిష్టరుగారితో సంప్రదించి ఒక డెసిషన్ మీరు తీసుకోవడం అసలు ప్రాక్టికల్ సైడు అవుతుందిగాని లేకపోతే వాళ్ళు అక్కడ హంగర్ స్ట్రయికు ఇక్కడ ఇదిని స్టేల్‌మేట్ వస్తుంది. గవర్నమెంటు ఇండస్ట్రీని పోనివ్వమని చెప్పారు. అంతవరకు సంతోషమే. కాని దానికి కావలసిన పాజిటివ్ సైడు ఏమి చేసారు. అది చీఫ్ మినిష్టరుగారితో మాట్లాడి ఈ వేళ ఫైనల్‌గా ఎనౌన్సుమెంటు ఏమైనా చేయగలరా ?

శ్రీ జి. సంజీవరెడ్డి :- అధ్యక్షా, ఇందులో ఇప్పుడే తొందరగా తీసుకొనడం ఎందుకు ? ప్రభుత్వానికి ఇబ్బందిగా ఉంది. ఎందుకంటే ఇది అన్ని ఇండస్ట్రీస్‌కు వచ్చే ఎఫెక్టు. ఇది ఇండస్ట్రీకే కాదు. రేటు ఎన్‌హాన్సుమెంటువల్ల వచ్చే ఇతర డెవలప్‌మెంట్సు ఎగ్జామిన్ చేయించమని ఒక కాన్ఫెరన్సు చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు చాలా సీరియస్‌గా దానిని ఎగ్జామిన్ చేస్తున్నారని మనవి చేస్తున్నాను,

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- అయితే ఒక పని చేయండి. అది మేము సంప్రదిస్తున్నామని, ప్రస్తుతం స్ట్రయికు ఆపండి ఆలోచిస్తామని ఒకహామీ ఇవ్వండి.

శ్రీ జి. సంజీవరెడ్డి :- స్ట్రయికు వారికి అంటున్నారా ? ఆలోచిస్తాము మీరు స్ట్రయికు ఆపండని తప్పకుండా చెబుతాను.

శ్రీ పి. సుబ్బయ్య :- చేయకలిగిందంతా చేస్తామని చెప్పాలి ఆలోచించడం ఏముంది. తప్పకుండా చేసి నిలబెట్టాలి. హామీ మస్టు బి వెరీ డెఫినెట్ సర్. ఇట్ షుడ్ నాట్ బి వేగ్.

శ్రీ జి. సంజీవరెడ్డి :- ఆలోచన అంటే ఎంతచేసే శక్తి ప్రభుత్వానికి ఉందో. దానిపైన తప్పకుండా అంతా చేస్తామని మనవి చేయడమే.

## Annual Financial Statement (Budget) For 1971 - 72.

## Voting Of Demands For Grants 1971 - 72.

| | | | |
|---|---|---|---|
| Land Revenue | Demand No. 1 | — Rs. | 2.43,53,000/- |
| Stamps Administration. | Demanb No. VI. | — Rs. | 29,12,000/- |
| Registration Department. | Demand No. VII. | — Rs. | 64,41,100/- |

| | | | |
|---|---|---|---|
| Femine Relief. | Demand No. XXV. | — Rs. | 4,29,33,000/- |
| Excise Department. | Demand No. II. | — Rs. | 2,57,87,000/- |
| Other Taxes and Duties Administration. | Demand No. V. | — Rs. | 7,30,600/- |
| Sales Tax Administration. | Demand No. IV | — Rs. | 1,43,45,000/- |
| Capital Outlay on Schemes of Government Trading. | Demand No. LV | — Rs. | 14,95,45,7000/- |

శ్రీ ఎమ్. వెంకటనారాయణ (ఏలూరు) :- అధ్యక్షా, యీసంవత్సరం సంబంధించిన 8 పద్దులమీద దాదాపు 125 కోట్ల రూపాయల ఆదాయం సంబంధించిన పద్దులమీద చర్చ జరపడం యీ 5, 10 నిముషాలలో చాలాకష్టం. అయినప్పటికీకూడా ప్రధానమైనటువంటిది లాండ్ రెవెన్యూ. అన్నిడిమాండులలో కలిపి యీ రెవిన్యూడిమాండు మీదకూడ మాట్లాడమంటే చాలా కష్టమైన విషయం, అయినప్పటికీ యీ సంవత్సరం అతివృష్టి అనావృష్టివల్ల మన రాష్ట్రానికి సంబంధించినటువంటి నష్టాలు, కష్టాలు చెప్పడానికి వీలులేనటువంటివి. రైతాంగానికి వెన్నెముక విరిగినట్లుంది. గత 3, 4 సంవత్సరాలలో ఒక సంవత్సరం తుఫాను, మరోసంవత్సరం అతివృష్టి అనావృష్టి. ఈ విధంగా రైతాంగం దెబ్బతినిపోయింది. మెట్టపల్లం యావత్తూ రైతాంగానికి చాలాకష్టం కలిగింది ఫామిన్ కోడ్‌కు సంబంధించినంతవరకూ రైతాంగానికి అనుకూలంగాలేని విషయం తమకు తెలిసినదే. ఏనాడో బ్రిటిష్ హయాములో అది తయారయినది. ఈ ఫామిన్‌కోడ్ యీ రోజుకు తగినట్లుగాలేదు. అదృష్టమో దురదృష్టమోగాని కృష్ణా గోదావరి జిల్లాలకు సంబంధించినంతవరకూ రత్నగర్భవంటి. అన్నపూర్ణవంటి యీ జిల్లాలలోకూడా ఆహారధాన్యాలకు కరువు ఏర్పడింది. పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించినంతవరకూ చింతలపూడి, పోలవరం. కొవ్వూరు మొదలైన 5, 6 తాలూకాలు ఉన్నాయి. ఇది అప్‌ల్యాండ్ ఏరియాస్. మెట్టప్రాంతాలు. ఈ రోజున వచ్చిన వార్తల ప్రకారం అక్కడ ఏ విధంగానూకూడా ఒక ఎకరంకూడా సాగుకాలేదని చెప్పబడుతోంది. ఈ ఎండలలో ఎక్కడా నీరు అందటంలేదు. చాలా భయంగా వుంది. రైతుల కష్టనష్టాలకు అనుగుణంగా ఫామిన్‌కోడ్ సవరించుకొని కావలసిన సహాయం చేయాలి. ఈ బ్రిటిష్ హయాములో తయారైన ఫామిన్‌కోడ్‌తో సకాలంలో న్యాయం చేకూరుస్తామని అనుకోవటం భ్రమే అవుతుంది. వీటన్నింటిని ప్రభుత్వంవారు పునర్నిర్మాణంచేసి పునర్ విచారణచేసి మళ్ళీ తిరిగి రచించవలసిన అవసరం ఉంది. ఉదాహరణకు కృష్ణా, గోదావరి జిల్లాలకు సంబంధించినంతవరకూ కొల్లేరు భూమి ఉంది. కొల్లేరు భూమికి సంబంధించినంతవరకూ యీ 40 వేల ఎకరాలలో 30 వేల ఎకరాలు సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలో 5వ నిబంధన ప్రకారం దైవికంగా ప్రకృతిరీత్యానూ వచ్చిన నష్టానికి బాధ్యత వహించకుండా యీ 5వ నిబంధన

పెట్టారు. గత 30 సంవత్సరాల నుంచి కొల్లేరు రైతాంగంపడిన కష్టాలు మీకు తెలియనవి కావు. కొల్లేరు భూముల రైతులకు తెలుసు, అక్కడ 30 వేల ఎకరాలు సమిష్టి వ్యవసాయ క్షేత్రాలకు సంబంధించినంతవరకూ నష్టపడిన పంటలకు శిస్తు మాఫీ జరగలేదు. వ్యక్తిగతంగా వ్యవసాయం చేసుకొనే రైతాంగానికి శిస్తు మాఫీచేసారు. కాని సమిష్టిగాచేసే వ్యవసాయ క్షేత్రాలకు శిస్తు మాఫీ జరగలేదు. లంకభూములకు శిస్తు మాఫీ నిర్ణయం ఉన్నది. కొల్లేరు వ్యవసాయం గురుతరమైన, కష్టతరమైన బాధ్యత. కొల్లేరులో రూపాయలుపోసి దేవుకోవలసిన వ్యవసాయం. అట్లాంటి వ్యవసాయానికి దాదాపు 30వేల ఎకరాలకు శిస్తు మాఫీ జరగలేదని మనవిచేస్తున్నాను. దీనిని రద్దుచేయవలసినదిగా లాండు రిఫారమ్సుకు సంబంధించినంతవరకూ రెవిన్యూ డిమాండుమీద కోరుతున్నాను. ఇక ఎక్సైజ్ డిమాండ్‌కు సంబంధించినంతవరకూ 25, 35 లక్షల రూపాయలు వచ్చిందన్నారు. చాలాసంతోషం. దాదాపు 50 లక్షలవరకూ పెరగవచ్చునన్నారు. చాలాసంతోషం. అన్నిటికంటే ప్రధానంగా ఇక్కడ తెలంగాణాలోగాని అక్కడ సర్కారు జిల్లాలలోగాని యీ సారాయి యావత్తూ కల్తీ అవుతున్నట్లు చెప్పటంవల్ల ప్రజలయొక్క ఆరోగ్యానికి నష్టం కాకుండా ప్రభుత్వం ఆదాయంకూడా నష్టం అవుతోంది. మునిసిపల్ పట్టణాలకు సంబంధించినంతవరకూ చాలా నిర్లక్ష్యం చేస్తున్నారు. గ్రాంట్లకు సంబంధించినంతవరకూ 2 కోట్ల రూపాయలు కేటాయించారు. కాబట్టి మునిసిపల్ పట్టణాలకు కూడా 30 లక్షల రూపాయల వరకూ యీ అన్-ఎంప్లాయిడ్ లేబరుకు కేటాయించ వలసినదిగా మనవిచేస్తున్నాను. నేషనల్ ఫ్లాగ్ గాంధీటోపీలు మొదలగు కుట్టిన వాటికి సేల్స్‌టాక్స్ ఉంది. దానిని తీసెయ్యవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. సింగల్ పాయింట్ సేల్స్‌టాక్స్ ఎక్కడో ఒక్కచోటవేస్తే బాగుంటుంది. వర్తక సంఘాలు ఒకచోటవేస్తే బాగుంటుందని ఆందోళన చేస్తున్నారు. అగ్నిప్రమాదంలో నష్టపడిన వారికి రు. 25, 50లు యిస్తున్నారు. కనీసం యింటికి 100 రూపాయలు యీ ధరలకు అనుగుణంగా యిస్తే బాగుంటుంది. నష్టపోయిన వారికి యిట్లా చేయమని కోరుతున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :- అధ్యక్షా. యీ ఎక్సైజ్ ఆదాయం తెలంగాణాకు 11-90 లక్షలు ఆంధ్రలో 9.55 లక్షలు అని యిచ్చారు. ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయి. దీనిని పెరిగించవచ్చును. ముఖ్యంగా గ్రూపు సిస్టమ్ పెట్టారు. గ్రూపులో ధనవంతులు వస్తారు. పెద్దలు వస్తారు. ఈ ఆక్షన్‌లోవాళ్ళు పోటీలు పడతారు. చిన్న క్లాస్‌కు దొరకదు. అది చిన్నవాళ్ళకు కూడా దొరకాలి అంటే పాతకాలం సిస్టమ్ తీసుకురావాలి. ముందు బయటకు పేదవాళ్ళకు యిస్తే వాళ్ళు బ్రతకడానికి అవకాశం ఉంటుంది. గొప్పవాళ్ళు డబ్బు బాగాపెట్టి తీసుకుంటారు. ఏదో డబ్బు బాగా వస్తుందికదా అని ప్రభుత్వం అనుకుంటోంది. కాని ఆడబ్బు చివరకు ప్రభుత్వానికి అందదు. ఇక కో-ఆపరేషన్. ఈ కో-ఆపరేషన్‌లో ఒక ఫ్యామిలీ వుంటుంది. ఒకఫ్యామిలీవాళ్ళు ఇంటిలో పిల్లలు, కొడుకులు, కొడుకుల బిడ్డలు, పుట్టబోయే పిల్లలు అంటూ ఒక ఫ్యామిలీ పెట్టుకొని లాభం

పొందుతున్నారు. విలేజిలో ఉన్న చిన్నవాళ్ళకు దొరకకుండా పోతోంది. వారికి దొరకా లంటే ఏ-ఫ్యాక్టరీ అయితే డబ్బు ఉంటుందో ఆ ఫ్యాక్టరీకి యీ అక్షన్ ఇచ్చివేయాలి. నల్గొండ జిల్లాలో పోచంపల్లి గ్రామంలో వినోభాభావే వచ్చినప్పుడు భూదానం చేస్తే అక్కడ కల్లు సారా అమ్మకూడదని నిబంధనలు పెట్టారు. అక్కడ కల్లూ, సారా గియ్యకుగాని, దుకాణాలుమాత్రం చాలాఉన్నాయి. చాలామంది అక్కడ జీవనోపాధి గడుపుకుంటున్నారు. వారిని యీ కల్లు తీసెయ్యాలని బాధలు పెడుతున్నారు. వాళ్ళు అన్ఎంప్లాయిడ్‌గా ఉన్నారు, కాబట్టి వాళ్ళకు గీసుకోవడానికి అవకాశం కల్పిస్తే బాగుం టుందని అనుకొంటున్నాను, ఇంకొక విషయం ఏమిటంటే, మనదగ్గర డిస్టిలరీస్ రెండు ఉన్నాయి, ఒకటి నారాయణ గూడలోను ఇంకొకటి కామారెడ్డిలోను. అయితే దీంట్లో గవర్నమెంటుకు ఏదైతే రావాలో అది రావడంలేదు. కారణం ఏమిటంటే. ఇప్పుడు నైజాం స్టేట్‌లో పెట్టినటువంటి మిషిన్సు పాడైపోయి అవి రిపేర్‌కూడ లేకుండా ఈ విధంగా ఉన్నాయి. ఇప్పుడేమో ఆంధ్రలో 50 వేలుపెట్టి ఒకటి తెరవాలా అనుకొంటున్నారు. కాబట్టీ ఉన్నటువంటి వాటిని సర్దుకొంటే లాభము వస్తుంది. అంతే కాకుండా ఇంకొకటి ఏమిటంటే, ఈ ఇల్లిసిట్ లిక్కర్స్ ప్రతిచోట అమ్ముతున్నారు. గవర్నమెంటు ఏరేటు అయితే అమ్ముతున్నారో దానికి దీనికి తేడావున్నది. గవర్నమెంటు కూడ చౌకగా అమ్మితే అవి ఆటోమ్యాటిక్‌గా పడిపోతాయి. ఈ ఇల్లిసిట్ లిక్కర్సుకు ఇంటింటికి బట్టీలు ఉన్నాయి. దానిని ప్రభుత్వము చూడడంలేదు. దానివలన పోలీసు వాళ్ళు బ్రతుకుతున్నారు. ఇంటింటికి ఈ విధంగా బట్టీలుఉంటే పోలీసువాళ్ళు మామూళ్ళు తీసుకొని వాటిని ఎన్‌కరేజ్ చేస్తున్నారు. దీనివలన ప్రభుత్వము దెబ్బతింటుంది. మరి ఒకవేళ ప్రభుత్వానికి పట్టేది చేతకాక పోయినట్లయితే, వాళ్ళకుకూడ మీరు లైసెన్సులు ఇవ్వండి. పోనీ ఆ ఇల్లిసిట్ లిక్కరుకు మీరు లైసెన్సులుఇస్తే, అప్పుడైనా ప్రభుత్వా నికి ఆదాయము రావచ్చునేమో. ఇది ముఖ్యంగా సికింద్రాబాద్. హైదరాబాదులో ఒక వాడుక అయిపోయింది. ఏవిధంగా అయితే క్లబ్బులో టేబిల్ వేసుకుని సారా సీసాలు త్రాగుతూ ఉంటారో ఆ విధంగానే ఈ ఇల్లిసిట్ లిక్కరుకూడ హోటల్లో పెట్టుకొని తాగుతూ ఉంటారు. 'పోలీసు స్టేషను ప్రక్కనే ఉంటుంది. వాళ్ళకు తెలుస్తుంది. దీంట్లో కొంతమంది నాయకులకు కూడ ధనము వస్తుంది కాబట్టి, ముఖ్యంగా కాంగ్రెసుపార్టీ వాళ్ళకు హిస్సా ఉంటుంది. ముఖ్యంగా గవర్నమెంటు నడిపే ఈ రెండు, నారాయణ గూడ, కామారెడ్డి. ఇవి లైసెన్సు లేకుండా నడుపుతున్నారు. గవర్నమెంటుకూడ లైసెన్సు తీసుకోవాలి ఇప్పుడు లైసెన్సు లేకుండా అవి అనాథరైజ్డ్‌గా నడుపు తున్నారు. గవర్నమెంటు ఏ అయినా గవర్నమెంటే గవర్నమెంటునుంచి లైసెన్సు తీసుకోవాలి. ఇంకొకటి ఈ గవర్నమెంటు యాక్టు ఎప్పటిదో తాతలనాటిది. హైకోర్టుకు పోతే హైకోర్టు స్ట్రయిక్ చేసేశారు. దాంట్లో సెక్షన్సు అన్నీ కొట్టివారేసేశారు. అటు వంటప్పుడు, గవర్నమెంటు దానిని సర్దుబాటు చేసుకోవాలి. ఎందుకంటే దానివలన మనకు వచ్చేటటువంటి లాభాలు అన్నీ పోతున్నాయి. ఇంకొకటి పెద్ద పెద్ద కంట్రాక్ట

ర్సుకు ఇవ్వడంచేత. ఈ కంట్రాక్టర్సు ఆ డబ్బుఇచ్చే సమయంలో కోర్టుకువెళ్ళి స్టే తెచ్చుకొంటారు. అందువల్ల యాక్టుకు అమెండ్‌మెంట్ తీసుకురావాలి. అప్పుడే గవర్న మెంటుకు చాలా లాభము వస్తుంది. ఇల్లిసిట్ లిక్కర్‌చేత, పిల్లలు, ఆడవాళ్ళు పాడై పోతున్నారు. ఇంటిలో బట్టిలు పెడతారు. అది ఈ ఆడవాళ్ళకు, పసిబిడ్డలకుకూడ తెలిసి పోతుంది. గుడంబా అంటారు ఇక్కడ. ఆవిధంగా వారు చెడిపోవడం కాకుండా ప్రభు త్వము కూడ దెబ్బతింటుంది. ఇది చౌకగా దొరుకుతుందని పేదవాళ్ళంతాకూడ దీనిని త్రాగుతూ ఉంటారు. ఇది త్రాగడంచేత వాళ్ళ హెల్త్ పాడై పోతుంది. ఇంకొకటి, టాడీ కంట్రాక్టర్సు ఇస్తున్నారు. అదేమో రెండు, మూడు దుకాణాలు ఇస్తారు. కాని వారు 10 దుకాణాలు నడుపుతూ ఉంటారు. దీనివలన గవర్నమెంటుకు నష్టము. వాళ్ళేమి చేస్తారు. పోలీసువాళ్ళకు, ఎక్సైజ్ డిపార్టుమెంటుకు ఇస్తున్నారు. దానివలన ఇంతవరకు ఒకకేసు కూడ బయటికిరాలేదు. ఈ కేసులన్నీకూడ అక్కడే షెల్వ్ చేస్తారు. డిపార్టుమెంటులో చప్రాసీ మొదలుకొని సూపరింటెండెంటు వరకు మామూల్సు ఉన్నాయి. కనుక వారు ఒక కేసునుకూడ బయటికి రానివ్వరు. కాబట్టి ఈ విషయంలో గట్టిచర్య తీసుకోవాలెనని కోరుతున్నాను.

శ్రీ వి. భాస్కరరావు (కంకిపాడు) :- అధ్యక్షా, ఈరోజు, చర్చకు వస్తు న్నటువంటి రివిన్యూ, ఎక్సైజు పద్దైరా డిమాండులను నేను హృదయపూర్వకముగా బలపరుస్తున్నాను. ముఖ్యంగా, మన ప్రభుత్వము వీకర్ సెక్షనుకు గాని, భూమి లేనటువంటి పేదలకుగాని చేస్తున్నటువంటి కృషికి వందనాలు. గత శాసనసభ సమా వేశములో కొన్ని మినహాయింపులు చేయడం జరిగింది. దానివలన సంక్రమించేటటు వంటి భూములు సత్వరమే భూమి లేనివారికి ఇవ్వడం, ఇది వెంటనే ఇంప్లిమెంట్ చేయడం చాలా అవసరం. అదే విధంగా ఈ డిమాండ్లో తెలియజేసినట్లు అనాధి కృతంగా ఆక్రమించబడినటువంటి భూములలో సుమారు లక్ష, 18 వేలు భూమి వున్న ట్లున్న, దానిని తొలగించి పేదవాళ్ళకు యివ్వడానికి సంకల్పించినట్లు తెలియజేయ బడింది. దానినికూడ వెంటనే డిస్ట్రిబ్యూట్ చేసి వాళ్ళకు కావలసిన వసతులు కలుగ జేయాలి. ఈ సందర్భంలో మరొకవిషయము. గ్రామీణప్రాంతాలలో గవర్నమెంటుభూము లలోసుమారు 50, 100 సంవత్సరముల తరబడి ఉన్నటువంటి పేదవాళ్ళ ఇళ్ళువేసుకొని నివసిస్తున్నారు కాని వారికి పట్టాలు ఇంతవరకు యివ్వలేదు. దీనినికూడ క్రాష్ ప్రోగ్రాము క్రింద తీసుకొని ఎక్కడెక్కడైతే గవర్నమెంటుకు అవసరంలేని భూములు ఉన్నాయో, వాటిలో నివసిస్తున్నటువంటి పేదవారికి వెంటనే పట్టాలు యిచ్చి, ప్రతి సంవత్సరము వసూలు చేస్తున్న పెనాల్టీలు రద్దు చేయవలసిందిగా మనవి చేస్తున్నాను. తరువాత డిఫారెస్ట్ చేయబడిన భూములు ఏవైతే ఉన్నాయో వాటిలో ఇదివరకు డిస్ట్రి బ్యూట్‌చేసి పట్టాలు యివ్వడం జరగలేదు. వారికికూడ వెంటనే పట్టాలు ఇచ్చినట్లయితే గతములో 9 లక్షలకు పైగా పంపిణీ చేయబడినటువంటి భూములుతోపాటు, యితర మినహాయింపులవలన అనాధికృతంగా ఆక్రమించిన భూములను కేటాయించినందువలన,

ఫారెస్టు భూములవలన ఇంకా హెచ్చుమందికి బెనిఫిట్ జరగడానికి అవకాశము వుంటుంది. ఈ కార్యక్రమాన్ని సత్వరం అమలుజరపడానికి ప్రయత్నించవలెనని నేను మనవి చేస్తున్నాను. అధ్యక్షా, మరి ఎక్సైజుకు సంబంధించినంతవరకు 35.23 కోట్లు రూపాయలు దాదాపు ఆదాయము రాష్ట్రానికి సమకూరుతున్నది. కొన్ని సందర్భాలలో ఇది పటిష్టంగా అమలుజరగడంలేదు. ముఖ్యంగా ఒక విషయం. విజయవాడ పట్టణానికి చుట్టుపట్ల వున్న పల్లె గ్రామాలలో ఎక్కడైతే డిపోను వున్నాయో అవి నిష్టముడిమ నడుస్తున్నట్లు రిపోర్ట్సు వస్తున్నాయి. దీనికి కారణం అక్కడ నాటు సారాయి రియూరి ఎక్కువగా వుండడం, దానికి ఎక్కువ అలవాటు పడడం. రెండవది, డిపార్టుమెంటువాళ్ళు ఏకమై ఏదో రకమైన లాలూచీ వాళ్ళతో చేస్తున్నటువంటిదికూడ వున్నది. దీనివలన అనారోగ్యము కలగడమే కాకుండా గవర్నమెంటుకు వచ్చే ఆదాయముకూడ పూర్తిగా పోతున్నది. అందుచేత దీనిని పటిష్టంగా అమలుపరచాలని నేను మనవి చేస్తున్నాను. సేల్సు టాక్సుకు సంబంధించినంతవరకు వసూలు పూర్తిగా కావడంలేదు. దీనిలో లాలూచీలు చాలా వున్నాయి. అసలు హెచ్చుగా లంచగొండితనము ఈ సేల్సుటాక్సులో వున్నదని చెప్పడానికి విచారిస్తున్నాను. దీనిలో ఒక నిఘా వుండాలి. కాని నిఘావారుకూడ దీనికే అలవాటుపడితే చేసేదేమీలేదు. అయితే ఇటీవల నిఘా సెక్షనుకూడ అంత ఎఫెక్టివ్‌గా పనిచేస్తున్నట్లు కన్పడడంలేదు. అందుచేత దీనిమీద మరొక చెక్ పెట్టండి. నిఘా సెక్షను, సేల్సుటాక్సు సెక్షనుకూడ జాగ్రత్తగా కనిపెట్టి ఉండడం చాలా అవసరం. నాల్గవ అంశము, పాడి పంటలకు సంబంధించినందువల్ల ఈ డిమాండుకూడ బలపరుస్తూన్న ఒక మాట చెప్పుతున్నాను. ఈనాడు ప్రతి కుటుంబానికి ఏదైనా ఒక ఉపవృత్తి కల్పించాలంటే, అది ఒక పాడిపంటలు. ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టువల్ల ఆంధ్ర ప్రాంతములోనేమి, తెలంగాణా ప్రాంతములోనేమి ప్రతి గ్రామంలో యిది కొంతమందికి ఉపవృత్తిగా వుండి ఉపకరిస్తున్నటువంటిది. ఇది బాగా అభివృద్ధి చెందగలిగేటటువంటి శాఖ యిది. కనుక దీనిని బాగా ప్రోత్సహించి అభివృద్ధి పరచినట్లయితే ప్రజలకు తమ దైనందిన శ్రమ ఫలితముతోపాటు పాడి పరిశ్రమ వలన ఇంతో అంతో ఫలితము చేకూరడానికి అవకాశము వున్నది.

(Mr. Deputy Speaker in the Chair)

అందుచేత యీ సందర్భంలో సహకార సంఘాలు ఏర్పాటు చేయడం సముచితంగావుంది. గవర్నమెంటు వారికి అప్పు యివ్వటానికి 50 లక్షలు గ్యారంటీకూడ స్టేటుబ్యాంకు యిచ్చివుంది. జిల్లాలలో సెంట్రల్‌బ్యాంక్సు యీ కార్యక్రమం అమలుజరపటానికి ముందుకు రావలసివుంది. ఆ రిజిస్ట్రేషను కార్యక్రమం త్వరితంగా అమలు చేయాలి. కేవలం సహకార సంఘాలద్వారా మాత్రమే కాకుండా ప్రభుత్వంకూడా కొంతమొత్తం కేటాయించి భూమి లేని పేదవారికి, హరిజనులకు, గిరిజనులకు, వెనుకబడిన తరగతులవారికి పాడి పరిశ్రమను ఉపవృత్తిగా పెట్టుకొనే వారందరికి గ్రామీణ ప్రాంతాలలో అప్పులు ఇవ్వటానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఈ పాడి పరిశ్రమకు

అప్పులు యిస్తే- వారికి ఆదాయం వచ్చి వారి కుటుంబాలు స్వయం పోషకం ఆపటమే కాకుండా ప్రభుత్వానికి తప్పకుండా వారు యిచ్చిన మొత్తము వాపసు ఆపటానికి అవకాశంవుంది. తుఫాన్ వచ్చి గ్రామాలన్నీ ఊడ్చి పెట్టుకుపోయినప్పటికీ యీ పాడి పరిశ్రమయే అక్కడ వున్న ప్రజలకు ఆధారంగా నిలిచింది. పంటలు పోయినప్పటికి పాడి పరిశ్రమవల్ల ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టుకు పాలు సప్లయిచేసి ఆదాయం సంపాదించి ఇతర చోట్లకువెళ్ళి బిచ్చమెత్తుకోవలసిన అవసరం లేకుండా తమ కుటుంబాలను తాము స్వయం పోషించుకొన్న ఘట్టాలు వున్నవి. ఈ పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతున్నది. ప్రతివారికి దీనివల్ల ఆదాయం వచ్చే పరిస్థితి ఉన్నది కనుక దీనికి ఎక్కువ శ్రద్ధ వహించి, తద్వారా పేద ప్రజలను ఆదుకోటానికి యీ వృత్తికి ఎక్కువ మొత్తం కేటాయించి సహకార సంఘాలద్వారానే కాకుండా ప్రభుత్వం కూడ సరాసరి కొంత మొత్తం వారికి అప్పుగా ఇచ్చి వారికి స్వయంపోషక వృత్తిని ఏర్పాటు చేయాలని మనవి చేస్తూ యీ సమయం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను. జై హింద్.

శ్రీ కుదుపూడి ప్రభాకరరావు :- అధ్యక్షా, Revenue Department has become an incarnation of red - tapism. ఇది ఒక విధంగా రెవిన్యూ ఎంపైర్ మాదిరి తయారై -It is spreading its tantacles into various departments in the State. ప్రతి డిపార్ట్మెంటులో వీరు ఒక సుప్రమసీ వహించటం- జిల్లాలో వున్నటువంటి అడ్మినిస్ట్రేషన్ ప్రతిదానిమీద కలెక్టర్కు పెత్తనం యివ్వటం, పి. డబ్ల్యు. డి. ఆర్. అండ్ బి. డిపార్టుమెంట్స్ మొదలైన వివిధ డిపార్టుమెంట్సుకు కలెక్టరుకు మధ్య కో ఆర్డినేషన్ లేకపోవటంవల్ల వారికో వారికి ఒక విధమైన అసంతృప్తి పెరిగి అడ్మినిస్ట్రేషన్ సఫర్ కావటానికి అవకాశం వున్నదని అనేకమంది గౌరవ సభ్యులు, ప్రభుత్వ పక్షంనుంచి, ప్రతి పక్షంనుంచికూడ చెప్పారు. జి. వెంకటరెడిగారు రెవిన్యూ సుప్రమసీ కొద్దిగా తగ్గించి ఎలక్టెడ్ లీడర్సుకు సరైన స్టేటస్ యివ్వాలని, ఎలక్టెడ్ లీడర్స్కు సరైన స్టేటస్ యివ్వకుండా ఇంపార్టెన్స్ అంతా కలెక్టర్కు ఇవ్వటం జరుగుతున్నదని, అది కర్టెయిల్ చేయాలని చెప్పారు. వెంకటరెడ్డిగారు చెప్పినదాంతో నేను ఏకీభవిస్తున్నాను. ప్రస్తుతం దేశంలో ప్రకృతి విధి వైపరీత్యం ఎట్లా వున్నదంటే ఉత్తర హిందూదేశంలో వరదలు వచ్చి నీరు ఎక్కువై పంటలు నష్టమవటం, ప్రజలు ఇబ్బంది పడటం, దక్షిణాదిన మహరాష్ట్రంలో వర్షాభావంవల్ల కొద్ది కొద్దిగా వచ్చిన పంటలు సర్వనాశనం అయిపోయి కరువు విలయ తాండవం ఆడే రోజు దగ్గరకు వచ్చింది. లివింగ్ మెమొరీలో చూడనటువంటి కరువు మనం కొద్ది రోజుల్లో చూస్తున్నామని పెద్దలు చెబుతున్నారు. మనం వార్ఫుట్టింగ్మీద యీ పరిస్థితి ఎదుర్కొనటానికి ప్రయత్నం చేయాలి. వెంటనే మన ప్లాన్స్ రెడీ చేసుకొని డైరెక్ట్ రిలీఫ్ హెల్ప్ చేయవలసి వుంది. రాయలసీమ కానిండి, తెలంగాణా కానిండి, సర్కారు జిల్లాలు కానిండి- ప్రజలందరు ఒకే విధమైన విపత్తులో ఉన్నారు కాబట్టి, వారిని

ఆదుకోవటం కోసం యీ సమయంలో టి. పి. ఎస్. సోదరులు యీ పేర్పాటు ధోరణిని వదలుకోవాలని కోరుతున్నాను. ఈ డ్రాట్ కండిషన్స్‌వల్ల రైతుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. 1969 వ సంవత్సరంలో తుఫాను రావటమే కాకుండా, తదుపరి నాలుగు పంటలు వరుసగా దెబ్బతినటంవల్ల రైతుల ఆర్థిక పరిస్థితి దారుణంగా వుంది. సొసైటీలనుంచి, బ్యాంకులనుంచి ఇతరత్రా తీసుకువచ్చిన అప్పులు రీపే చేసే పరిస్థితి యీనాడు రైతులకు లేకుండా వుంది. హైబ్రీడ్ వచ్చిన తర్వాత యీ నాలుగు పంటలలో రైతులు ఎక్కువ పెట్టుబడి పెట్టటం పెట్టిన పెట్టుబడి రాకపోవటం అప్పులుతీర్చే అవకాశం లేకపోవటం జరిగింది. చాలామంది రైతులు ఆర్థికంగా దెబ్బతిని సస్యశ్యామలంగా ఉండేటటువంటి తూర్పు గోదావరి జిల్లా డెల్టా ప్రాంతంలోని రెండు మూడు చోట్ల సూయిసైడ్ చేసుకొన్న సంఘటనలు ఉన్నవి. కాబట్టి రైతులయొక్క అప్పులు రెండు సంవత్సరాలపాటు పోస్టుపోన్ చేయటానికి మారిటోరియమ్ ప్రకటించాలని కోరుతున్నాను. మా అప్పులు పోస్టుపోన్ చేయకపోతే మేము బ్రతకటానికి అవకాశం ఉండదు అని రైతాంగం అంటున్నారు. వ్యవసాయ భూములను ఫేలో లాండ్స్‌గా వదలిపెట్టవలసివస్తుందని వారు అంటున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే మారిటోరియమ్ ప్రకటించటానికి స్టెప్స్ తీసుకోవాలని కోరుతున్నాను. పన్నులు వసూలు చేయటంలో కొహెర్సివ్ మెథడ్స్ వహించవద్దని మేము చెప్పాము అని అంటున్నారు. కాని వాస్తవానికి కలెక్టర్ గ్రామాలలో కరణము మునసబులను మీరు ఎందుకు వసూలు చేయటం లేదని షోకాజు నోటీసు యిస్తున్నారు. కరణం మునసబుకు వారి బ్రతుకుతెరువు కోసం తాము సేఫ్ కావటంకోసం రైతుల ఆస్తి వేలంపాటలు పెడుతున్నారు. కాబట్టి ప్రభుత్వం కొహెర్సివ్ మెథడ్స్ అవలంభించవద్దని స్ట్రిక్ట్ ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వాలని కోరుతున్నాను. కమర్షియల్ టాక్స్ విషయం చెబుతాను. ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కువగా కోకోనట్ ఎక్స్‌పోర్ట్ చేసే సెంటర్ అమలాపురం. అక్కడ కోకోనట్ ఇంటర్‌స్టేట్ బిజినెస్ వున్నది. కోకోనట్స్‌ను ఇంటర్‌స్టేట్ ఎక్స్‌పోర్ట్సు డిక్లేర్డ్ గుడ్స్‌గా చేసి ఎ. పి. జి. ఎస్. టి., సి. ఎస్. టి. రెండూ పే చేయాలని అంటున్నారు. సి. ఎస్. టి. పే చేస్తే ఎ. పి. జి. ఎస్.టి. పే చేయనక్కరలేదు. డిపార్టుమెంట్‌వారు ఎ.పి. జి.ఎస్. టి. పే చేసి తర్వాత తిరిగి రిఫండ్ తీసుకోమని అంటున్నారు. మేము ఫైనాన్స్ మినిస్టర్‌కు, జాయింట్ సెక్రటరీ కమర్షియల్ టాక్సెస్‌వారికి రిప్రజెంట్ చేస్తే మేము కాన్ఫరెన్స్ పెట్టి ఆ ఎనామిలీస్ రెక్టిఫై చేయటానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. కాని ఇంతవరకు అమలాపురం సి. టి. ఓ. ఆ వర్తకులను ఎ. పి. జి. ఎస్. టి., సి. ఎస్. టి. రెండూ కట్టాలని చెప్పి మెమోస్ ఇస్తున్నారు. రెండున్నర లక్షలు సేల్సు టాక్స్ కట్టి, మళ్ళీ ఎ. పి. జి. ఎస్. టి. 2 లక్షలు కట్టమంటున్నారు. ఎ. పి. జి. ఎస్. టి. కట్టటం ఎందుకు? మళ్ళీ రిఫండ్ తీసుకోవటం ఎందుకు? వర్తకులు ఆ రోలింగ్ కేపిటల్ అంతా ట్రెజరీలో బ్లాక్ అప్‌చేసి అవస్థపడుతున్నారు. కాబట్టి అమలాపురం సి. టి. ఓ. ఆ టాక్స్ వసూలు చేయకుండా స్టే ఇవ్వాలని కోరుతున్నాము. ఎక్

సైజు విషయంలో మన రాష్ట్రానికి రావలసినటువంటి ఇన్‌కమ్ రావటంలేదని చెప్ప వలసి వుంది. మంత్రులు, బోర్డు మెంబర్స్‌వారి సర్టిఫికేట్స్ ఇచ్చే ఫిగర్స్‌మీద ఆధార పడి వుంటున్నారు. ప్రాక్టికల్ మైండ్‌తో విలేజస్‌లో తిరికి వచ్చేవారికి కనుపించేదేమి టంటే యీ ప్రొహిబిషన్ డిపార్టుమెంట్ పూర్తిగా కరప్టెడ్ బాడీగా వుంది. వారంతా ఇన్‌కారెజబుల్‌గా తయారైనారు. వారిని రిఫారమ్ చేయటం అసాధ్యమైన విషయము. వారిని చెక్‌చేసి ఇందులో మేక్సిమమ్ ప్రయోజనం పొందేందుకు ప్రయత్నం చేయాలి. ఇల్లిసిట్ డిస్టిలేషన్ ఎరాడికేట్ చేయాలంటే the only one Panacea is of reducing the rate we are charging to these business people. ఒక లీటర్ 4-23 పైసలు వసూలు చేస్తున్నారు. ఇతర రాష్ట్రాలలో తక్కువ రేట్‌లో అమ్ముతున్నది. ఫ్యాక్టరీస్ వేజెస్ 23 నయాపైసలు, whereas we are demanding from them 4-20 per litre. ఇది నాలుగు రూపాయలు ఉంటే యిల్లిసిట్ డిస్టిలి రీస్‌లో తయారు చేసినవాడు ఒక రూపాయికి అమ్మడంలో ఈ డిస్పారిటిని ఆఫీసర్స్ మీట్ కాలేకపోవడంవల్ల వారు చీప్‌గా అమ్మడంవల్ల వారిది ఎక్కువగా సేల్ అవు తున్నది. యిల్లిసిట్ కంట్రోల్ కావడం లేదు. ఇల్లిసిట్ కంట్రోలు కావాలి అంటే లీటర్ రు. 4-23 నుంచి రు. 1-23 పైసలకు తగ్గించి బిజినెస్ పీపుల్‌కు సప్లయి చేసి నట్లయితే ఆటోమేటిక్‌గా యిల్లిసిట్ డిస్టిలేషన్ it will die a natural death. కాని మన చీఫ్ మినిష్టరుగారు, అఫిషియల్స్ చెప్పేది ఏమిటంటే - నో నో మా యిన్‌కం ఒకేసారి పడిపోతుంది అంటున్నారు. కాదు It is a matter of fundemental economics. ఇల్లిసిట్ డిస్టిలేషన్ ఎప్పుడైతే పడిపోయిందో అప్పుడు ఆటో మేటిక్‌గా ఫ్యాక్టరీలో తయారయ్యే లిక్కర్ కన్‌సంప్షన్ ఎక్కువ అవుతుంది. దానివల్ల మనకు ఎక్కువ లీటర్స్ ఖర్చు అవడంవల్ల మనకు వచ్చే యిన్‌కం నష్టంరాదని మనవి చేస్తున్నాను. ఇల్లిసిట్ యారక్ కంట్రోలు చేయడానికి డిస్‌పోజల్ ఆఫ్ కేసెస్ లేక పోవడం, డిటెరెంట్ పనిష్‌మెంటు లేకపోవడంవల్ల ప్రజలకు ఆఫెన్‌డర్స్‌కు ఏ విధ మైన భయం లేకుండా పోతున్నది. అది ఉండాలి అంటే లోకల్ పోలీస్ రెయిడ్ చేయ డమే కాకుండా వాళ్ళను చెక్ చేయాలి అంటే డిస్ట్రిక్టుకు ఒక కెమికల్ లేబరేటరి పెట్టి యిమిడియేట్‌గా ఎనాలిసిస్ వచ్చేటట్లుచేసి క్విక్ డిస్‌పోజల్ అయినట్లయితే కొంత మందికి డిటెరెంట్ పనిష్‌మెంట్ పడేప్పటికి సొసైటీలో ఒక విధమైన స్కేర్ క్రియేట్ అయి కొంతవరకు చెక్ కావడానికి అవకాశం ఉంటుంది. కర్నూలులోనో, గుంటూరులోనో లేబరేటరి పెట్టాము అంటే అది కోప్ అప్ కాలేదు. కాబట్టి ఈచ్ డిస్ట్రిక్టుకు ఒకటి పెట్టినందువల్ల మనకు ఏమి నష్టం లేదు. కొన్ని కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నప్పుడు రెండు లక్షలు లాబొరేటరీస్‌మీద ఎక్స్‌పెండిచర్ అయినప్పటికి కూడ నష్టంలేదు. డెటెరెంట్ యాక్షన్ ఏమంటే, ఎసబ్ యిన్‌స్పెక్టరు ఏరియాలోస్టిల్ దొరుకుతుందో ఆ సబ్ యిన్‌స్పెక్టరును యిమిడియేట్‌గా సస్పెన్షన్‌లో పెట్టి స్కేర్ క్రియేట్ చేసినట్లయితే తప్పకుండా అది చెక్ చేయడానికి అవకాశం ఉంటుందని మనవి

శ్రీ ఎమ్. వి. పరాంకుశం (ఉనుకూరు) :- అధ్యక్షా, రెవెన్యూ డిమాండ్‌ను బలపరుస్తూ కొన్ని విషయాలు నేను చెప్పదలచుకొన్నాను. మన రాష్ట్రం ఏర్పడిన తరువాత అనేకమంది మంత్రులు రెవెన్యూ శాఖను చేపట్టిన వారందరికంటే ప్రస్తుతం ఉన్న రెవెన్యూమంత్రి తిమ్మారెడ్డిగారు రైతు బాంధవులని రైతు అభిమానులని పేరు పడినవారు అనేసంగతి అందరికి తెలుసు. అలాంటివారు ఈశాఖను నిర్వహిస్తున్నప్పటికి కూడ రెవెన్యూ శాఖలో ఉన్నటువంటి రెడ్‌టేపిజం ఈనాటికి తగ్గలేదని చెప్పవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ డిమాండ్‌లో రాష్ట్రంలో ఏర్పడినటువంటి కరువు పరిస్థితులు వెంటనే ఎదుర్కోవడం కోసం 10 వేల టన్నులు ఆహార ధాన్యాలు రిలీజ్ చేశాము. అవి చౌక ధరలకు అమ్మకం జరుగుతుందని తెలవిచ్చారు. నేను మొన్ననే శ్రీకాకుళం జిల్లా పోయివచ్చాను. ఇది చెప్పడమే జరుగుతున్నదితప్ప అసలు చౌకడిపోలు అనేవిలేవు. బియ్యం అమ్మకం అనేది జరగడంలేదు. ఇలాంటి ప్రకటనల కంటె తక్షణం 24 గంటలలో ప్రతి తాలూకా ఆఫీసులలో సమితి హెడ్‌క్వార్టర్స్‌లో జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో చౌకడిపోలు పెట్టించి బీద ప్రజలకు సరసమైన ధరలకు ఆహారధాన్యాలు లభించేట్లు చూడాలని కోరుతున్నాను ప్రభుత్వం నీటి తీరువాయి పై విధించే పెనాల్టీలు రైతుల మీద అభిమానంకొద్ది తగ్గించాము అని చెప్పారు. ఇది 1970 నవంబరులోనే ప్రకటించింది. ఇందుకు రైతాంగంఅంతా హర్షిస్తున్నారు. కాని అమలులోమాత్రం అనుకొన్న ఫలితం చేకూరడం లేదు. శ్రీకాకుళం జిల్లా సంగతి ఆలోచిస్తే ఈ పెనాల్టీలు రద్దు గురించి ప్రభుత్వ ఉత్తరువు ఉన్నప్పటికి కూడ నీటి తీరువా మీద 10 రెట్లు 8 రెట్లు 5 రెట్లు చొప్పున రైతాంగం నుంచి పెనాల్టివేసిన విధంగానే తగ్గింపులేకుండా వసూలు చేయడం జరుగుచున్నది. అట్టిఉదాహరణలు అనేకంవున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో అప్పుడే వసూళ్లు కూడ జరుగుతున్నాయి. ప్రభుత్వ ప్రకటన ప్రకారంగా విధించిన పెనాల్టి ఆక్షేపణ లేని భూములపై ఒక రెట్టుకు, ఆక్షేపణకల భూములపై రెండు రెట్లకు తగ్గించవలసి యున్నది. ఈ నాటి వరకు జిల్లాలో రెవిన్యు లెక్కలలో పెనాల్టీలు తగ్గించడం అనేది జరగలేదు. చార్జి చేసిన విధంగానే వసూలు జరుగుతుంది. త్వరగా ఈ పొరపాటును ప్రభుత్వ ఉత్తరువు అమలు జరిగేటట్లు చూడాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. భూమిలేని పేదలకు భూములు కేటాయింపు విషయంలో ఎంతో చేశాము అని చెప్తున్నారు. నిజమే కాని ఈ కేటాయింపులోకూడా చాల అక్రమాలు జరుగుతున్నాయి. భూమిలేని బీదలు అనేకమంది సేవాయిజమూదారులుగా కొన్ని సంవత్సరాల నుంచి ఉన్నా నేటికికూడ పట్టాలు కేటాయింపబడలేదు. గిరిజనులు, హరిజనులు కానటువంటి యితర కులాలకుచెంది అర్హులైన బీదలు ఎందరో తమ స్వాధీనంలో బంజరు భూములు కలిగివున్నాకూడా వారిని భూములనుంచి తొలగించి కేవలం హరిజనులకు, గిరిజనులకు యివ్వటం జరుగుతోంది. ఇది చాల అన్యాయం. ఏ కులానికి చెందినా అర్హుడైన బీదవానిని తన స్వాధీనంలో ఉన్న భూమి నుంచి తొల

గించడం అనేది చాల అన్యాయం. అలాంటి అక్రమాలు ఎన్నో శ్రీకాకుళం జిల్లాలో జరిగినాయి. వాటిని సరిదిద్దాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుచున్నాను. సర్వే శాఖ పునర్వ్యవస్థీకరణ చేస్తున్నాం అన్నారు. మొన్నటివరకు జరిగినటువంటి సర్వే సెటిల్‌మెంట్ ఆ రికార్డ్సు చూస్తే వాస్తవానికి చాల విరుద్ధంగావుండి తప్పులు తడకలుగా ఉన్నాయి. ఈ సర్వే సెటిల్‌మెంట్ తిరిగి జరిపించాలని సంవత్సరం క్రిందటనే ప్రభుత్వానికి అనేక సంఖ్యాకులైన శాసన సభ్యులు కోరి యున్నారు. ప్రభుత్వము ఆలోచిస్తాము అన్నారు గాని ఈ తప్పులు దిద్దటానికి తగిన ఏర్పాటు యింతవరకు జరుగలేదు. ఇంక ఉమ్మడి పట్టాల విభజనగురించి. ఈనాడు రాష్ట్రంలోవున్న స్టాఫ్ చాలా హాస్యాస్పందగా వున్నది. నాలుగు తాలూకాలు కలిగిన ఒక రెవిన్యూ డివిజన్‌కు ఒక డెప్యూటీ తహసిల్దారు-పట్టా విభజనకు ఒక గుమాస్తాతో, ఒక బంట్రోతుతో ఏర్పాటు చేశారు. ఇది నత్త నడకగా వున్నది. ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారంగా - 30,5,527 ఉమ్మడి పట్టాలు వున్నవన్నారు. అందులో 1,700 లు మాత్రమే యిప్పటికి పరిశీలించబడ్డాయని చెబుతున్నారు. ఈ విధంగాచూస్తే యాభై ఏళ్ళనాటికి కూడా యీ ఉమ్మడి పట్టాల విభజన సక్రమంగా జరగదని మనకు అర్థమవుతున్నది. అందుచేత తమద్వారా రెవిన్యూ మంత్రి గారిని నేను కోరేదేమంటే - నిజంగా యీ తప్పులు దిద్దాలనుకుంటే, యీ పట్టాల విభజన సక్రమంగా జరగాలంటే కనీసం తాలూకాకు ఒక్కొక్క డెప్యూటీ తహసిల్దారును వేసి, తగిన స్టాఫ్‌నువేసి, సర్వేయర్స్‌ను వేసి, ఈ పనిని త్వరితంగా, సక్రమంగా జరిపించమని కోరుతున్నాను. అధ్యక్షా, ఈ శాఖలోవున్న రెడ్ టేప్ గురించి ఒక విషయం తమముందు మనవిచేస్తాను. 70వ సంవత్సరంలో ఒక అప్పీలు రెవెన్యూబోర్డుకు ఛీఫ్ సెక్రటరీగారి ద్వారా పెట్టాను. అదేమంటే - పల్లవు శిస్తు కాకుండా ఎకరం ఒక్కంటికి 8రూపాయిల చొప్పున నీటితీరువ అదనంగా, అక్రమంగా వసూలు చేశారు. ఇది 68లో. ఇది రూల్సుకు విరుద్ధమని అప్పీలు చేశాను. ఇప్పటికి సంవత్సరం కాలం గడిచింది. అయిదు సంవత్సరాల క్రిందటి సంగతి, రైతాంగానికి చేనివలన లక్షరూపాయిల నష్టం. కరెస్పాన్‌డెన్స్ తప్ప యింకేమీ జరగడంలేదు. ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను. కాలెటన్షన్ నోటీసు యిచ్చాను. పరిశీలిస్తామంటారు తప్ప ఏమీ చేయడంలేదు. మా రైతుల దురదృష్టం, యిది ఎప్పటికి పరిష్కరించబడుతుందో తెలియదు. సమర్థవంతమైన రెవిన్యూ మంత్రిగారు వున్నప్పటికీ ఒక్కొక్క కేసుకూ సంవత్సరాలు పట్టడం మంచిదికాదు. ఇలాంటివి త్వరితంగా సరిదిద్దాలని కోరుచున్నాను. ఇంక ఆబ్కారీ డిమాండు గురించి ఒక విషయం చెప్పాలి. ఇప్పుడు యీ అబ్కారీశాఖ ద్వారా ప్రభుత్వం సప్లయి చేస్తున్న ఆల్కహాల్‌లో తగినంత పవర్ లేకపోవడంవల్ల కల్తీగా తయారైన సారాకు ధర, చలామణీ ఎక్కువ అవుతున్నది. ఈ అక్రమ సారా పరిశ్రమను అరికట్టడానికి ప్రభుత్వం చాలా ఆదుర్దాగా వున్నట్లుగా తెలుస్తున్నది. పవర్ మినిస్టర్ గారికి యీ శాఖ కొత్తగా వచ్చింది. అందువలన యీ ఆల్కహాల్ రేటు పెంచకుండా పవర్ పెంచాలని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. రామనాధం (ముదినేపల్లి) :- అధ్యక్షా, ఈరోజున మనముందున్న 8 డిమాండ్లపై మీరిచ్చే కొద్దిటైములో చెప్పడం వీలయ్యేవనికాదు. కొద్ది విషయాలు మాత్రమే చెప్పడానికి అవకాశమున్నది.

అధ్యక్షా, ఈ భూమిశిస్తు విషయంలో ప్రభుత్వంవారు చాలా నిర్ణయాలు తీసుకోవడం - మంచిగా దీనిని సంస్కరించాలనే ప్రయత్నం జరుగుతున్నదిగాని, ఏ నిర్ణయము కూడా ఆచరణలో మాత్రం అమలుజరగడం లేదనే విషయాన్ని నేను ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. మనం అక్కడ జరుగుతూన్న విషయాలలో - అనేక తప్పులు జరుగుతూ వున్నాయనే దృష్టితో యీ రెడ్ టేపిజంను తగ్గించాలనే దృష్టితో అక్కడవుండే లోటును సవరించాలనే దృష్టితో మనం యిక్కడ అనేక నిర్ణయాలు తీసుకోవడం జరుగుతున్నది. కాని అవి అమలుజరగడంలేదు. ఉమ్మడి పట్టాల విషయంలో మనం నిర్ణయం తీసుకుని చాలారోజులైనది. కాని వాటి విభజన మాత్రం యింతవరకు యింమమించు ఒకటి రెండు తాలూకాలలో జరిగింది తప్ప మిగతా రాష్ట్రమంతటా అట్లాగే వుంది. ఉమ్మడిపట్టాలవలన వున్ననష్టం అట్లాగే కన్‌టిన్యూ అవుతున్నదనే విషయం గమనించాలి. ఉమ్మడి పట్టాల విభజన జరగకపోయినప్పటికి, పాస్‌బుక్స్ ప్రవేశ పెడతామని, ఏదో ఒకరకమైన అఫిడవిట్స్ లాంటివి తీసుకుని పాస్‌బుక్స్‌లో యంట్రీ చేస్తామని చెప్పడం జరిగింది. ఈరోజువరకూ పాస్‌బుక్స్ ఏ రైతుకూ యివ్వబడలేదు. త్వరగా అది అమలుజరిగేటట్లుగా చూడాలని కోరుతున్నాను. అదేవిధంగా సర్వే సెటిల్మెంట్‌లో అనేక లోపాలున్నాయి. వీటిని సవరించడానికి ఏ విధంగా వీలు అవుతుందనే దృష్టితో - అవసరమైతే కనీసంగా కొంతభూమిని యిచ్చేవిధంగా చట్టాన్ని సవరిద్దామని ఆలోచించటం జరిగిందిగాని యింతవరకూ ఆచరణలో ఏమీజరగలేదు. పట్టాలు ఒకరిపేరుతో, అనుభవం యింకొకరి పేరుతో వుంటూ యీవిధంగా ఏదో ఒకరకమైన ఆస్థిపాస్థి యీరోజున గ్రామసీమలలో వున్నట్లుగా కనబడుతున్నది. భూమిని నమ్ముకుని చేసేది ఒకరయితే, కరణం మునసబుల రిజిష్టర్‌లో యింకొకరి పేరు వుండడంతో వారు అప్పులు తీసుకోవడానికి, ఏమిచేయడానికి వీలులేక అనేక యిబ్బందులకు లోనుకావడం జరుగుతున్నది. ఈ విషయంలోకూడా చట్టానికి అవసరమైన సంస్కరణలు తీసుకురావడం ద్వారాగాని, లేక గవర్నమెంటు ఆర్డర్సు ద్వారాగాని యీ పరిస్థితిని సరిజేయడం అవసరమని మనవిజేస్తున్నాను.

ఇంకొక విషయం. ఇవాళవున్న రెమిషన్ రూల్సుచూస్తే - యివి ఎప్పటివో యీనాడు అమలు చేయడానికి ప్రయత్నిస్తే యీరోజున మనం యివ్వాలనుకునేరి లీఫ్ కూడా రైతులకు యివ్వలేని పరిస్థితి వున్నదని మీద్వారా మనవిచేస్తున్నాను. కృష్ణాజిల్లాలోను, వెస్ట్‌గోదావరిలోను కామన్‌గావున్న కొల్లేటి రైతుల గురించి ప్రత్యేకంగా చెప్పదలచుకున్నాను. అక్కడ లోగడనుండి ఇంజిన్ సాగుదార్లుగా భూములు సాగుచేసుకుంటూ వుంటూవున్నందువల్ల, వారికి యిచ్చిన లీజులో ఒకరకమైన క్లాజు పెట్టడం జరి

గింది. ఇందులో పంట పండినప్పటికి, ఎండినప్పటికి కౌలు యిచ్చితీరాలి అనే నిబంధన వున్నందువల్ల, యీరోజున మనం భూమిలేని నిరుపేదలకు కో-ఆపరేటివ్ సొసైటీస్ ద్వారా వారికి యిచ్చి సాగుచేసుకోవడానికి అవకాశం కల్పించినప్పటికీ ఇప్పటికీ వారికి వస్తున్న తుఫానుల వలన, ముంపువలన వస్తున్న నష్టాన్ని పరిగణలోకి తీసుకోకుండా మీరు ఏమైనప్పటికీ కూడా కౌలు కట్టాలని ప్రభుత్వం అడగడం జరుగుతున్నది. ప్రక్కనే వున్న ఇన్‌డివిడ్యువల్ రైతుకు రెమిషన్ యివ్వడం జరుగుతున్నది. ఈ సొసైటీలకి కూడా రెమిషన్ దొరకాలి. ఈ విషయాలన్ని మేము ప్రభుత్వదృష్టికి చాలాసార్లు తీసుకు రావడం జరిగింది. ఇది చాలా అన్యాయం. మనం కౌలుదారి నష్టాన్నికూడా సహించి ఇన్‌డివిడ్యువల్ రైతులకు కలగజేస్తున్న సౌకర్యాలు వున్నాయి. కాని, పండనప్పటికి వీరిని కౌలు కట్టమనడం, రెమిషన్ లేకపోవడం అన్యాయం. అంతేగాక, లంకభూముల విషయంలో పూర్తిగా పంటనష్టమైనప్పుడు రెమిషన్ యిచ్చే ఆచారం వున్నదని, కొల్లేటికి మాత్రం ఆ ఆచారం లేదనిచెప్పడం సరికాదు. వీరికికూడా ఆ రెమిషన్ సౌకర్యం కలిగేటట్లు చూడడం చాలా అవసరం. లేకపోతే పేదలకు చాలాకష్టాన్ని, నష్టాన్ని, నిస్పృహను కలగజేస్తుంది. అందువలన దీనిని వెంటనే సంస్కరించవలసిన అవసర మున్నదని మీద్వారా మనవిజేస్తున్నాను. అట్లాగే యిదే సెస్సుల విషయంలో కూడా వర్తిస్తుంది.

ఇంక ఎక్సయిజ్ సేల్సుటాక్సుల గురించి చెబుతాను. ఈరోజున మనకు ఆదాయం ఎక్కువగా వస్తున్నది సేల్సుటాక్సు శాఖద్వారా. అయినప్పటికి అక్కడ ఈరోజున అవి నీతి, ఇవేజన్ ఎక్కువగా వున్నది. మార్కెట్లోకివెళ్ళి మనం ఏవస్తువయినా కొనదలచుకున్న ప్పుడు రశీదుయిస్తే ఒకరేటు, రశీదులేకపోతే కొంత తగ్గించిఇవ్వడం మనకు కనిపిస్తూనే వున్నది. సేల్సుటాక్సు అనేకవిధాలుగా ఎవేడ్ చేస్తున్నారు. రశీదు యివ్వకుండా వుంటే కొంత వెసులుబాటు మీకూ వుంటుంది అని చెప్పటంవల్ల కొన్నవారు రశీదులు తీసుకో కుండావుంటూ ఆవిధంగా సేల్సు టాక్సును ఎగవేయడాన్ని కళ్ళతో చూస్తూకూడా ఏమీ జరగనట్లే దానిని గురించి ఆలోచన చేయకపోవడం అన్యాయం. ఈనాడు సేల్సు టాక్సులోవున్న ఆఫీసర్సుకు, అందులోని సిబ్బందికి వచ్చే ఆదాయాలు-జీతాలు రాకుండా వారికివచ్చే మామూళ్ళు చూసుకొనేటట్లయితే వారిని నిజంగా మనం ఒకరకమైన క్లాసుగా ఏర్పాటు చేస్తున్నామన్నమాట. ఎక్సయిజుశాఖలో కూడాయిట్లాగే వుంటున్నది. అక్కడి లంచగొండి తనాన్ని గురించి విడిగా చెప్పనక్కరలేదు. లంచగొండి తనమే కాకుండా - యిప్పుడు మనం అబ్కారీ పాటల గురించి సంతోషిస్తున్నాము. క్రితం సంవత్సరం కంటే ఈ సంవత్సరం పెరిగింది. యీ సంవత్సరంకంటే వచ్చే సంవత్సరం యింకా పెరుగుతుందనుకుంటున్నాము. కాని నిజంగా చూస్తే వచ్చే సంవత్సరం యిప్పుడు వచ్చిన దాంట్లో సగం ఆదాయం కూడా రావని చెప్పక తప్పదు. ఇలిసిట్ లిక్కర్‌ను ప్రోత్స హిస్తే - కనీసం అరికట్టలేక పోతున్నప్పుడు, ఆల్కహాల్ బేస్డ్ ఇండస్ట్రీస్ పేరుతో లైసెన్సులు యిచ్చి, ఎక్సయిజు పడకుండా సారా దుకాణాలకు నేరుగా పంపించే పద్ధతి

వుండటవల్ల జరుగుతున్న ఘోరాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఏమీ చేయలేము. దీనివల్ల ఆబ్కారీ పాటలలో పాల్గొనలేరని, కావలసిన విధంగా పాట మొత్తాలను పెంచలేవని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఆల్కహాల్ బేస్డ్ - కెమికల్ ఇండస్ట్రీస్ పేరుతో అది బయటకువచ్చి షాపుల్లోగాని, మరోకచోటగాని అమ్మకం జరుగుతున్నంత వరకూ, దీనిని మనం అరికట్టలేనంత వరకూ పాటలు రావని చెప్పకతప్పదు. ఈలాంటి యిలిసిట్ లిక్కరును అరికట్టడంలో ఏవిధంగానూ కాంట్రాక్టర్సుకు సహాయం చేయలేక పోతున్నాము, సరైన పోలీసు బందోబస్తుగాని, యితర సహాయంగాని యివ్వకుండా, దీనిని అరికట్టలేనన్నాళ్ళూ పాటలలో పాడతామనే ఆతృత వారిలో వుండదు. పాటలలో డబ్బురాదు. మినిమం గ్యారంటీ విషయమున్నది. దానిని సంవత్సరానికంతటికీ కాకుండా నెల నెలకూ చూస్తాము, ఒక నెలలో తక్కువ తీసుకుంటే, రెండవ నెలలో తీసుకొనేమాట ఎలావున్నా - ఎక్కువ తీసుకోవడం మా యిష్టం, తక్కువ తీసుకుంటే డిపాజిట్ ఫర్‌ఫీట్ చేస్తామనే క్లాజు అన్యాయం. ఇది ఏకోర్టుకు వెళ్ళినా నిలవదు. మినిమం గ్యారంటీ వుండవలసిన అవసరమున్నప్పటికీ అది సంవత్సరం మొత్తంమీద చూడవలసినదేగాని రోజు రోజుకూ, నెలకూ, వారానికీ చూడడం సబబుకాదని మనవి చేస్తున్నాను.

ఇక ఫామిన్ రిలీఫ్, డ్రౌట్ వ్యవహారాల గురించి బియ్యం ధరల గురించి మనవి చేస్తున్నాను. బియ్యం తక్కువ ధరకు ఎఫ్. సి. ఐ. ద్వారా ప్రొకూర్ చేసి, ఎక్కువ ధరకు అమ్మకం జరుగుతున్నది. చౌకదుకాణాలలో బియ్యం విడుదల చేసినప్పటికి కూడా మిల్లులనుండి 0.85 పైసలకు సప్లయి చేయగలిగిన బియ్యంకూడా అక్కడినుంచి డైరెక్టుగా రేషను షాపులకు యివ్వకుండా ఎఫ్. సి. ఐ. ద్వారా తీసుకుని యివ్వడంవల్ల చౌకడిపోలలో 1.10 రు.లకు అమ్మకం జరుగుతున్నది. ఇట్లా ఆ బియ్యం ఎఫ్. సి ఐ. ద్వారా కాకుండా డైరెక్టుగా దుకాణాలకిచ్చి అమ్మించే ఏర్పాటు చేయవచ్చును. ఎఫ్. సి. ఐ. ద్వారా ఛానలైజ్ చేయడంవల్ల వారి ఓవర్‌హెడ్ ఛార్జీలుకూడా భరించవలసి వస్తున్నది. అందువల్ల ఖరీదు పెరిగిపోతున్నది. అట్లాకాకుండా డైరెక్టుగా రిలీజు చేయించే ఏర్పాటు చేయవలసినదని కోరుతూ, మీరు యీ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలర్పిస్తూ నేను విరమిస్తున్నాను.

శ్రీ పి. పిచ్చెయ్య (పాల్వంచ) :- అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన యీ 8 డిమాండ్సునూ నేను బలపరుస్తూ కొన్ని సూచనలు యిస్తున్నాను. కొత్తగూడెం, పాలవంచ, ఇల్లందు యీమూడు తాలూకాలలోనూ పూర్వం సంస్థానాధీశ్వరుల పరిపాలన వుండేటప్పుడు అక్కడి కోయలకు వారి పట్టా భూములలో వుండే చెట్లను వారే గీసుకోడానికి త్రాగడానికీ వశికాలుకూడా యిచ్చారు. తరువాత నిజాం గవర్నమెంటు నిగరానా వచ్చిన తరువాత - 61 వ సంవత్సరం వరకూ కూడా ప్రతికోయవాడూ గీసుకోడానికి చెట్లు యిస్తుండేవి. 61వ సంవత్సరం తరువాత దానిని రద్దుచేశారు, యివ్వడంలేదు. ఇది

చాలా అన్యాయం. గొప్పగా చదువుకొని, ఐ. ఎ. ఎస్, మున్నగునవి పాసైనవారే దీపు, బ్రాందీలు త్రాగుతున్నప్పుడు చదువుకోకుండా, తాటిచెట్లు కల్లు త్రాగేవారికి లేకుండా చేయడం మంచిదికాదు. అసలు వారు కల్లుత్రాగితే చాలామంచిది. అటువంటివారికి మాఫీ చెట్లు యివ్వకుండా ప్రభుత్వం తీసివేయడం యీ ప్రజాస్వామ్యానికే చాలా అన్యాయం చేసినట్లవుతుంది. ప్రభుత్వం దీనిని గురించి తప్పకుండా పరిశీలనచేసి మాఫీచెట్లు యిచ్చే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. తాటిచెట్లమీదనే బ్రతికే జాతులు కొన్ని వున్నాయి. వారు చెట్లుఎక్కి దురదృష్టవశాత్తు పడి చస్తుంటారు. అయినా, అది వారి వృత్తి. వారివృత్తి వారికి లేకుండా ఆ చెట్లను టౌనులోవుండే దుకాణాల వారికి గ్రాంటు చేయడం మంచిదికాదు. దానివల్ల పల్లెలలోవుండే గీతపనివారంతా జీవించలేకపోతున్నారు. చెట్లు ఎక్కకుండా మధ్యవుండే కాంట్రాక్టరులు లాభం పొందుతున్నారు. అటు గీసుకునే వారికి లాభం వుండటంలేదు, యిటు ప్రభుత్వానికి ఆదాయం రావడంలేదు. ఏర్పాటుచేసిన గ్రూపులనుంచి తాటిచెట్లను తీసేసి పల్లెలలో తాటిచెట్లు ఎక్కి బ్రతికేవారికి యివ్వాలని కోరుతున్నాను.

తరువాత, పాలవంచలో పవర్‌హౌసు, ఎరువుల ఫాక్టరీకోసం యితర పరిశ్రమల కోసం పట్టాదారుల దగ్గరనుంచి ప్రభుత్వం నాలుగైదువేల ఎకరాల భూమిని సేకరించింది. ఇప్పటికి ఐదారు సంవత్సరాలైంది. పవరుహౌస్ నెలకొల్పబడింది కాని, ఎరువుల ఫాక్టరీరాలేదు. పది, పన్నెండు వందల పుట్లగింజలు పండించుకొనే భూమి అది. అక్కడ ఏమీకట్టరు, గింజలు పండించుకోవానికి యివ్వరు. పరిశ్రమలు పెట్టేంతవరకైనా సంవత్సరం సంవత్సరం సాగుచేసుకోడానికి యిస్తే, పరిశ్రమలు వచ్చినప్పుడు తిరిగి తీసుకోవచ్చు. ప్రభుత్వానికి యింకా ఎక్కువభూమి కావాలంటేకూడా మేము యివ్వగలము. కానీ, పరిశ్రమలు లేకుండా, పంట పండించనీయకుండా వృథా చేస్తున్నారు. నాలుగైదువేల ఎకరాలు ప్రభుత్వం తీసుకొన్నందువల్ల నాలుగైదు వందల కుటుంబాలు భూమిలేకుండా వ్యవసాయం లేకుండా ఐపోయారు. భూమి తీసుకున్నప్పుడు ప్రతి కుటుంబానికి ఐదెకరాలు చొప్పున భూమి ఇస్తామన్నారు. వ్రాతపూర్వకంగా జరుగలేదు. మంత్రులు చెప్పారు. ఎక్కడా వ్రాసినట్లులేదు. ఎన్ని దరఖాస్తులు ఇచ్చినా, ఎన్నిసార్లు ప్రభుత్వంవద్ద మనవిచేసినా, ఆ నాలుగైదు వందల కుటుంబాలకు భూమి దొరకలేదు. కోయలకు ఇచ్చిన తరువాత ఇస్తామంటారు. ఆ కుటుంబాలకు ఐదెకరాలు చొప్పున భూమిఇచ్చే ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. శివాయిజమా భూములున్నాయి. కోయలకు ఇచ్చిన తరువాతనే మిగతావారికి ఇస్తాము అంటున్నారు. కోయల చేతులలో ఉన్న భూములను కోయవారికి పట్టాయిచ్చి మిగతావారి చేతులలో ఉన్నభూమి వారికి పట్టాయిచ్చే ఏర్పాటు చేయాలి. లేకపోతే చాలాఅన్యాయం చేసినట్లు అవుతుంది. భూమి ఎక్కువగా ఉన్నవారికి ఇవ్వవద్దు. బొత్తిగా భూమి లేనివారికే ఇవ్వాలని కోరుతున్నాను. ప్రకాశం పంతులుగారు రు. 10 ల శిస్తును మాఫీచేస్తే బాగుంటుందని అసలు శిస్తు తీసివేస్తే బాగుంటుందని అన్నారు. నా అభిప్రాయంలో అది మంచిదికాదు. రు. 10 ల

శిస్తు అనేది పెద్ద సమస్యకాదు. నేను పల్లెలలో తిరిగే అలవాటు కలిగిన మనిషిని కనుక చెబుతున్నాను. పేదల అభ్యాసాలుకూడా నాకుతెలుసు. పండగలకైనా కొంచెం కల్లు, సారాయి త్రాగుతుంటారు. సంవత్సరం పొడుగునా ఎవరైనా రు. 10 ల సారాయైనా త్రాగి ఉంటాడు. రు. 10 లు తీసుకోవడం అనేది పెద్దవిషయంకాదు. ఆ ధనంతో వారికి ఉపయోగించే ఇతర సౌకర్యాలు చేస్తే బాగుంటుంది. రు. 10 లు మాఫీ చేసినందువల్ల వసేలు, పట్వారీలు తినడానికి ఉపయోగపడుతుంది. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పోవడమేతప్ప పేదవారికి వచ్చే ప్రయోజనం ఉండదు. నేను 25 సంవత్సరాలు వతన్ దారుగా కరణం పనిచేసాను. నాకు అనుభవం. అది ఉంచితేనే మంచిది. ప్రభుత్వానికి నష్టం, మధ్యస్తులకు లాభం కలుగుతుంది తప్ప పేదలకు లాభం కలుగదు. జమాబందీ వద్దని కొంతమంది అన్నారు. నా అభిప్రాయంలో అది మంచిపద్దతి కాదు. పల్లంభూమి మెరక అవుతుంది. మెరకభూమి పల్లం అవుతుంది. ఇందుకోసమైనా జమాబందీ అవసరం. ఆ ప్రాంతంలోని రైతులందరిని పిలిచి నచ్చచెప్పి తరువాత చార్జిచేస్తే బాగుంటుంది. జమాబందీ ఉండాలనే నా అభిప్రాయం. తమరు గంట కొట్టినారు కనుక ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. శేషావతారం (పాలకొల్లు) :- అధ్యక్షా. రెవిన్యూ డిపార్టుమెంటు చాలాపెద్దది. దీనివల్ల రైతులకు చాలా అవసరాలున్నాయని అందరికి తెలుసు. 1969 నుంచి గాలివాన వచ్చినప్పటినుంచి రైతులు ఐదు పంటలు విపరీతంగా నష్టపడ్డారు. ఈ ఐదు సంవత్సరాలలోను పంటలు పాడైపోయి రైతుల ఆర్థిక పరిస్థితులు తలక్రిందులైపోయాయి. గ్రామాలలోవున్న విషయం ఏమిటంటే - మునసబులు, కరణాలు, రెవిన్యూ ఇనస్పెక్టర్లు శిస్తు, ఐ. ఎమ్. ఎస్. లోన్స్, తక్కావీ లోన్స్, డ్రైనేజి సెస్సులు వసూలు చేయాలని వత్తిడి చేస్తున్నారు. ప్రభుత్వం కనీసం రెండు సంవత్సరాలైనా వారికి వ్యవధి ఇవ్వకపోతే రైతులు తట్టుకోలేని పరిస్థితిలో ఉన్నారు. గ్రామాదులలో ఆనాటికి ఈనాటికి ధరలు పెరిగిపోతున్నాయి. రైతులు చాలా నతమతమైపోతున్నారు. శిస్తులు, డ్రైనేజి సెస్సులు, తక్కావీ రుణాలు కట్టడానికి రైతులకు రెండు సంవత్సరాల వ్యవధి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను, గ్రామాదులలో ఈమధ్య వర్షాలులేవు. పంటలు పాడైపోయాయి. జబ్బులువచ్చి సర్వనాశనమైపోయే పరిస్థితి ఉంది. పశ్చిమ గోదావరిజిల్లా నరసాపురం తాలుకాలో వర్షాలు ఇప్పటివరకు పడలేదని తెలుస్తున్నది. అక్కడకూడా రైతులకు చాలా ఇబ్బంది కలుగుతున్నది. ఈ పరిస్థితులవల్ల కూలీలకు ఇప్పటినుంచి రేపు నవంబరు వరకు పనులుండవు. వారికి కరువు పనులు ఏర్పాటుచేసి ప్రతికేటట్లు చూడవలసివుంది. మా ప్రాంతంలో చౌకడిపోలు లేనందువల్ల కిలో రు. 1.10, 1.20 లు అమ్ముతున్నట్లు తెలుస్తున్నది. వెంటనే చౌకడిపోలు పెట్టించి కనీసం 75 పైసలకైనా కిలో అమ్మించకపోతే పేద ప్రజానీకం, పేదరైతులు చాలా

ఇబ్బందులు పడతారు, వెంటనే చౌకడిపోలు పెట్టించాలని కిలో 75 పైసలకు అమ్మించాలని మనవిచేస్తున్నాను. కౌలుదారుల సమస్య ఉంది. గ్రామాలలో కౌలుదారులు ఎక్కడ ఉన్నారు? ఎప్పుడో బేదకల్ ఐపోయారు. కౌలుదారు ఎవరో నిర్వచనం చేయడానికి గ్రామాలలో కమిటీలను ఏర్పాటుచేసి ఎవరు కౌలుదారో, ఎంతకాలంగా కౌలుచేస్తున్నారో నిర్ణయించి న్యాయం కలుగచేయాలని కోరుతున్నాను. ఇట్టి పరిస్థితులలో భూసంస్కరణలు ఏవిధంగా జరుగుతాయో అర్థంకాకుండా ఉంది. కేంద్రంవారు 10-18 ఎకరాలు సీలింగు అంటున్నారు. ఇక్కడ 35 ఎకరాల వరకు ఉంటుంది అంటున్నారు. మాకు ఇదేమిటో అర్థంకావడంలేదు. అదనపు భూములను సేకరించి పేదవారికి అమకోకపోతే భూసంస్కరణల విలువ ఉండదు. బంజరు భూములను పేదవారికి ఇచ్చినట్లులేదు. చాలావరకు ఉన్నవారే కాజేసినట్లున్నది. పేద ప్రజానీకం సాగుచేస్తున్న భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని మనవిచేస్తున్నాను. గ్రామాలలో చాలా పోరంపోకులలో ఇండ్లు కట్టుకున్నారు. 40-50 సంవత్సరాల క్రితం కట్టిన వాటికికూడా పట్టాలు ఇవ్వలేదు. వారికి పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాను. అబ్కారీశాఖ ప్రభుత్వానికి చాలా లాభంగా వుంది. గత సంవత్సరం 25 కోట్లు అన్నారు, ఇప్పుడు 30 కోట్లు అన్నారు. సంతోషం. రేపువచ్చే పాటలలో తక్కువ వస్తుందేమో అని అనుకుంటున్నాను. గ్రామాలలో ఎక్కువగా అమోనియా సారా ఉత్పత్తి అవుతోంది. ప్రభుత్వ పాట సారాకంటె అమోనియా సారావెల తక్కువగా ఉంటుంది. ఈ విషయాన్ని సరిగా ఆలోచించకపోతే వచ్చే పాటలలో ప్రభుత్వం చాలా దెబ్బతింటారని ప్రభుత్వానికి నష్టం వస్తుందని మనవిచేస్తున్నాను. ఈ డిపార్టుమెంటులో అవినీతి ఎక్కువైపోయింది. ప్రక్క గ్రామాలలో అమోనియా సారా చేస్తున్నా పట్టుకోలేకపోతున్నారు. ఈ విషయంపై చర్య తీసుకోలేకపోతే రేపు ప్రభుత్వానికి సరియైన ఆదాయం రాదని చెబుతూ విరమిస్తున్నాను.

(Mr. Speaker in the Chair)

శ్రీ బి. సుబ్బారావు :- అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి, పిఠాపురం తాలూకాలలో వర్షాలులేని కారణంచేత ఊడ్పులు పడలేదు. ఈ అప్‌లాండ్ ఏరియాను కరువు ప్రాంతంగా వెంటనే ప్రకటించి రైతులను ఆదుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మరొక పంటలు వేసుకొనేవారికి అప్పులు ఇవ్వాలని మనవి చేస్తున్నాను. అప్‌లాండ్ ఏరియాలోని రైతులకు శిస్తు మాఫి చేయాలని కోరుతున్నాను. ఆహారధాన్యాలు హెచ్చుధరలలో ఉన్నాయి. కాబట్టి ప్రతి గ్రామంలోను చౌకడిపోలను ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. వ్యవసాయ కూలీలకు పనులులేవు కాబట్టి వారికి పనులు కల్పించాలని మనవిచేస్తున్నాను. తూర్పు గోదావరిజిల్లా రాజమండ్రి, చాగల్నాడు ఏరియాలో మంచినీరు లేదు. చెరువులులేవు. బావులులేవు. ప్రతిగ్రామంలోను ట్యూబ్ వెల్సు త్రవ్వితే వ్యవసాయానికి మంచినీటికి ఉపయోగపడుతుంది. ప్రతిగ్రామంలోను ఒకటి రెండుచోట్ల ట్యూబ్ వెల్స్ త్రవ్వితే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

బంజరు భూములు విషయంలో అసెస్ట్‌వేస్ట్ లాండ్‌కు పట్టాలు ఇస్తున్నారుతప్ప పోరంబోకు వేస్ట్‌లాండ్స్‌కు పట్టాలు ఇవ్వడంలేదు. లెక్కలలో కాలిదారి అని కాలువ అని పుంతలనీ వ్రాయడంవల్ల అబ్జక్షన్ చెబితే పట్టాలు ఇవ్వడంలేదు. వాటిని అసెస్ట్‌వేస్ట్ లాండ్స్‌గాచేసి పట్టాలు ఇవ్వాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :- అధ్యక్షా, మనముందు షుమారు ఎనిమిది డిమాండ్లు న్నాయి. భూమిశిస్తు పరిపాలన, స్టాంపు పరిపాలన, రిజిస్ట్రేషను శాఖ పరిపాలన, అబ్కారీశాఖ పరిపాలన, ఇతర పన్నులు, సుంకములు ఇటువంటివి ఉన్నాయి. వీటిపై మా అభిప్రాయములు చెప్పాలి. ప్రతివానిపై మంత్రివర్యులు ఒకనోట్ తయారుచేసారు. ఏ శాఖలోనైనా అనుకున్న కార్యక్రమాలు నిర్వహింపబడుతున్నాయా అంటే నిర్వహింపని పరిస్థితులలో బాధ్యత మనదే అని చెప్పాలి. పరిపాలనా యంత్రాంగంలో క్రిందివ్యక్తి మొదలు పైనఉండే మంత్రివరకు చూస్తే ఈ విధానంలోని మంచిచెడ్డలు చూస్తున్న మీదట దీనిలోపం ఏదైనాఉంటే అందుకు మనమే బాధ్యులమని చెప్పవలసి ఉంది. ఇది గుర్తుంచుకొనకపోతే ప్రజాస్వామ్యానికి విలువలేదు. ఇందులో మనం పని చేయలేము. మంత్రిగారి విధానం తాను నేర్చుకొని శాఖను సరిదిద్ది పని చేయించే విధానంగా ఉండాలి. ప్రజలకు ఉపయోగపడేటట్లు ఉండాలి. రెవెన్యూ మంత్రి గారు వారికి కావలసిన పదిమంది శాసన సభ్యులను వారి ఆశ్రితులను తీసుకువచ్చి రివెన్యూ డిపార్టుమెంటు మీద రుద్దడం ఐపోయింది. ఇది మామూలుగా చేసేసని. ఇక్కడ ఒక దండకం చదివితే అది ప్రజలమీద రుద్దడం ఐపోతుంది. రివెన్యూశాఖలో పాస్‌బుక్స్ సరిగాలేవు. రైతుకు అన్యాయం చేసారని దండకంచదవడం ఐపోయింది. ఇది ప్రజాస్వామికంగా చేయడం కాకుండా తప్పించుకుని ఒకరిపై ఒకరు తోసుకునే విధానంగా తయారైనది. ఈనాడు యాడ్వర్స్ సీజనల్ కండిషన్స్ ఏర్పడి దేశమంతటా కరువుకు గురైనదని చెబుతున్నారు. ఎప్పుడు కాలేదని నేను అడుగుతున్నాను. ఈ దేశంలో పేదరికం సంగతి తెలియనివారున్నారా అని అడుగుతున్నాను. ప్రభుత్వం దీనిని పరిష్కరించాలని కోరుతున్నాము. సీజనల్ కండిషన్స్ పాడైపోయాయి కాబట్టి రక్షించదలచుకున్నాం అంటున్నారు. ఇది రాజకీయ ఎత్తుగడతప్ప మరేమి కాదంటున్నాను, దీనిని సమర్థించుకోడానికి మొదటే వల్లించారు. రెండుకోట్లు ఇచ్చేశాము అన్నారు. శాసనసభలో చెప్పాము కాబట్టి రెండుకోట్లు ఇచ్చారని ప్రజలు అనుకుంటారు. జిల్లాకు ఒక 15 లక్షలు ఇచ్చాము. పంచుకోండి అన్నారు పార్టీ శాసనసభ్యులతో. ఇందులో ఏ కలెక్టరైనా అడ్డుతగిలితే ఎదురు తిరగండి, మరొకచోటికి త్రోసివేయండి. టెలిగ్రాఫిక్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చేశాము అంటున్నారు. ఇందులో ఎంతటి రాజకీయ చతురత ఉందో గమనించాలని కోరుతున్నాను.

Telegraphic instructsons have been issued to the Collectors not to resort to coercive processes in the collection of land revenue.

కలెక్టర్లకు ఇంకా కొయర్సివ్ పవర్సు ఉన్నాయని మీరు నమ్ముతున్నారా ? కలెక్టర్లు నీవు ఏది చెబితే అది చేస్తారు. ఈ పరిపాలనలో మంత్రిగారు ఏమి చెబితే రెవెన్యూ బోర్డు అదిచేయాలి. ఎవరైనా వినకపోతే ఆయన ప్రాణం యమలోకానికి పోతుంది. సెక్రటరీ వినిపించుకోవాలి, కలెక్టరు వినిపించుకోవాలి. లేకపోతే ఆమనిషిని ఎక్కడో పడవేయాలి. ఇక్కడ చెప్పేవన్ని మనుష్యుల్ని బ్లాక్ చేయడానికి చెప్పే మాటలు. ఇదంతా పబ్లిసిటీకోసం. పది వేల టన్నుల ఆహార ధాన్యాలు ఇచ్చేసాము అంటారు. ఎక్కడా కనపడదు. మా కలెక్టరు మాలకొండయ్యగారు చాలా విలాస పురుషుడు, మంచిదే. డ్రాబ్‌గా ఉండకూడదు. అప్పుడే ధరలు తగ్గించాము అన్నారు. నిజానికి ప్రభుత్వం చేతులో అధికారాలున్నాయి, అన్నీ ఉన్నాయి. నిజాన్ని గుర్తించి దానిని ఆధారం చేసుకుని ప్రజలకు క్షేమం కలుగచేస్తే మనముందరం ఇక్కడ శాసన సభలో ఉన్న కాలంలో ప్రభుత్వం సవ్యంగా పనిచేయడానికి శాసన సభ బాధ్యత తీసుకున్నది, ప్రజలకు ఈ మేళ్ళు జరిగాయని అందరూ రాబోయే కాలంలో కూడా అనుకుంటారు. ఇక అబ్కారీ విషయం చెప్పనక్కరలేదు. ఇదివరకు 25 కోట్లు వస్తే ఇప్పుడు 85 కోట్లు వస్తుంది అంటున్నారు, ఆదాయం బాగానే ఉంది. శాసన సభ చాలాకాలంగా ఎలుగెత్తి చాటడంవల్ల మద్యపాననిషేధం రద్దు చేశారు. ఉద్యోగుల లంచం ఉంది - బ్రతకాలి కదా పాపం. ఏమీ లేని వారు ఆకస్మికంగా పదవులు సంపాదించుకొని రెండు మూడు వందల ఎకరాలు సంపాదించుకుంటుంటే ఉద్యోగులుమాత్రం ఆ సెటప్‌లోనివారు కాదా, ఎందుకు ఊరుకుంటారు ? ప్రభుత్వ యంత్రాంగంలో లంచాలు ఎన్ని కోట్లు ఐనదీ చెప్పకూడదా ? మనం నిజంగా గాంధీజీ శిష్యులమే ఐతే అబ్కారీ ద్వారా ఎంతెంత లంచాలు సంపాదిస్తున్నారో బయటపెట్టి దానిని సరిదిద్దటానికి పూనుకోవాలి. ఇల్లిసిట్ లిక్కర్ ద్వారా ఎంత వస్తున్నది తెల్పి సరిదిద్దటానికి పూనుకోవాలి. వాస్తవంగా జరిగేది నాకు తెలుసు, ఉదాహరణలు చాలా ఇస్తాను. కాకినాడలో ఫిషర్మెన్ కాలనీవారు ఇల్లిసిట్ బట్టీ పెట్టుకున్నారు. నలుగు రైదుగురు టౌటులు కాంగ్రెసువారు సపోర్టు. మంత్రిగారికి దండ వేశారో లేదో తెలియదు. వాస్తవానికి అక్కడ లంచగొండితనం బయలుదేరుతున్నది. మనుషుల యొక్క దోషం, లోపం డిపార్టుమెంటులో ప్రవేశిస్తున్నది. కాపిటల్ ఔట్‌లే ఆన్ స్కీమ్సు ఆఫ్ గవర్నమెంట్ ట్రేడింగ్ వుంది. అందులో పాలస్కీము వుంది. పౌల్ట్రి వుంది, పాలస్కీములో కొంతనష్టం వచ్చేదిగా వుంది. ఎందుకు అందరితో సంప్రదించి చేయకూడదు ? మంత్రులు తమయొక్క నోట్సు డిపార్టుమెంటు నుండి తెలుసుకొని తయారుచేయాలి. అంతేకాని తమయొక్క పెట్‌స్కీమ్సును తమ రాజకీయమైన స్టంట్సుకు. మెంబర్ నామీద ఇట్లా మాట్లాడాడు, వెనుక నన్ను ఆశ్రయించాడు. ఇప్పుడు బయట ఇలా మాట్లాడుతున్నాడు అనేది మనసులో పెట్టుకొని, ఆ ధోరణిలో కాన్ఫిడెన్షియల్సులను నాశనం చేయడం మంచిదికాదు. ఒక ఉద్యోగి తమ ధర్మాన్ని నిర్వర్తించే మనిషిగా పనిచేయకుండా వుండే పద్ధతిలో వ్యవహారం జరుగుతున్నది. వీటన్నిటి విష

యంలో ఎటు జబ్ మార్పు రావలసివుంది. ఈనాడు బ్రహ్మాండమైన కరప్షన్ వుంది. చేతకానివారు కొంచెం ప్రక్కకు తప్పుకొని చేతనైనవారికి అవకాశం ఇస్తే కొంచెం మేలుగా వుంటుంది. ఎలాగైనా కరప్షన్‌ను, అవినీతిని అణగద్రొక్కటానికి ప్రయత్నించాలని చెబుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. హెచ్. వెంకట్రావు :- అధ్యక్షా. ఈనాడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిమాండులను బలపరుస్తూ కొన్నిసూచనలు చేయదలచుకున్నాను. ఈనాడు మనరాష్ట్రాన్ని కలవరపరుస్తున్న సమస్య అనావృష్టి సమస్య. మెట్టపైరులు పూర్తిగా ఎండిపోవడం, మాగాణి ఊడ్పులు పడక నారుమళ్ళు ఎండిపోయే పరస్థితి ఏర్పడింది. రెవెన్యూ డిమాండులో తక్షణ సహాయార్థం 2 కోట్లు ఇచ్చామన్నారు. ఇది చాలా తక్కువని చెప్పకతప్పదు. జిల్లావారీగా చూస్తే కృష్ణాజిల్లాకు 3 లక్షలు ఇచ్చినట్లు తెలుస్తున్నది. అది అక్కడ ఎంతమాత్రం చాలదు కనుక ఇంకా ఎక్కువ సొమ్ము కేటాయించాలని మనవిచేస్తున్నాను. మెట్టప్రాంతాలలో తరచు వచ్చే క్షామపరిస్థితులను ఎదుర్కొనటానికి తాత్కాలిక చర్యలకంటే పర్మెనెంట్ మెషర్స్ తీసుకోవలసిన అవసరం వుంది. నాగార్జునసాగర్ ఎడమ కాలువ లోకలైజ్ చేయడం జరిగింది. ఇటువంటి సమయంలో తగు నిధులు కేటాయించి ఆ వర్క్స్ టేకప్‌చేస్తే వ్యవసాయ కూలీలకు పనులు దొరకటానికి అవకాశం వుంటుంది. గత సంవత్సరం తుఫానులో దెబ్బతిన్న ధాన్యాన్ని ఎవరూ కొనకపోతే ఈ సంవత్సరం మొదట తక్కువ ధరకు అమ్ముకున్నారు. ఈనాడు గ్రామాలలో ధాన్యం నిలువలేదు. ఫుడ్ కార్పొరేషన్ దగ్గర. మిల్లర్స్ దగ్గర వున్నాయి. వాటిని తీసుకుని ప్రతి గ్రామంలోనూ చౌక దుకాణాలు ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. రెవిన్యూ డిమాండులో పట్టాల విభజన, పట్టాల ట్రాన్స్‌ఫర్ వగైరా కొన్ని అభ్యుదయ సూచనలు చేశారు. ఇవన్ని రైతులకు మేలుజరిగే వ్యవహారాలే. కాని అవి ఆచరణలో అమలు జరగడంలేదు. ఎడ్మినిస్ట్రేషన్ లోపాలని చెప్పక తప్పదు. పది రూపాయల సిస్తు మినహాయింపు అమలు జరగడంలేదు. దానికొక డెడ్‌లైన్ ఫిక్స్‌చేసి అమలు జరపాలి. రెవెన్యూ మంత్రిగారికి రైతు పక్షపాతి అని పేరువుంది. ఇటువంటి కార్యక్రమాలలో బి. డి. వో. లతో అనేక మీటింగులు జరిపినా తీసుకున్న నిర్ణయాలు అమలు జరగడంలేదు. ఎప్పటి బ్రిటిష్‌వారి రూల్స్‌ను పాలో కావడంవల్ల ఈనాటి పరిస్థితులకు అవి అడ్డం వస్తున్నాయి. అ సౌకర్యాలు ప్రజలకు సకాలంలో, సక్రమంగా అందటం లేదు. రెవెన్యూ పోరంబోకులు వున్నాయి, హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులవారు చిన్నచిన్న ఉద్యోగస్థులు 10,15 సంవత్సరాల క్రితం ఇంట్లు కట్టుకుని వుంటున్నారు. వారికి శాశ్వతంగా పట్టాలు ఇప్పించవలసిన అవసరం వుంది. ఇకటి రెండు సంవత్సరాల టైమ్‌పెట్టి ఆ టైమ్‌లోపల ఇవన్నీ పూర్తిచేయవలసి వుంది. ఎసైనుమెంట్‌కు సంబంధించి క్రాష్‌ప్రోగాం పెట్టారు. కొన్నిలక్షల ఎకరాలు ఇచ్చారు. ఇంకా ఇవ్వవలసినవి ఎక్కువగా ఉన్నాయి. అందు

కొరకు ప్రత్యేకంగా స్టాఫ్‌నువేసి సత్వరంగా ఇప్పించాలి. ఫారెస్టు భూమిలో లక్ష 20 వేల డిఫారెస్ట్‌చేసి పట్టాలకు ఇవ్వాలని గవర్నమెంటు నిర్ణయించినందుకు అభినందిస్తున్నాను. లక్ష 20 వేలలో కృష్ణాజిల్లాలో 40 వేలవరకు ఇచ్చారు. అంతకంటే ఎక్కువ ఇవ్వటానికి వీలుపడదు అంటున్నారు. 40 వేలు ఏమాత్రం ఉపయోగపడదు. అదీకూడా బందరులో సముద్రం ప్రక్క భూమి ఇచ్చారు. అవి ఎందుకూ పనికిరావు. అక్కడ సరుకుచెల్లుకూడా రావు. జగ్గయ్యపేట. మైలవరం, తిరువూరు, నందిగామ, నూజివీడు ప్రాంతాల్లో ఎందుకు పనికిరాని భూమి ఫారెస్టు డిపార్టుమెంటుది వుంది. వాటిని డిఫారెస్ట్ చేసి ఇప్పించాలని కోరుతున్నాను. ఒకవేళ అది వీలుకాకపోతే లాంగ్‌లీజ్‌కు అయినా ఇవ్వాలని మనవిచేస్తున్నాను. పాస్ పుస్తకాలు క్రెడిట్ పాస్‌బుక్స్, ఫిర్కా జమాబంది రైతులకు చాలా ఉపయోగంగా వున్నాయి. వారు తాలూకాకు వెళ్ళేబదులు ఫిర్కాలో వుంటే చాలా ఉపయోగంగా వుంది కనుక ఇది వచ్చే సంవత్సరం అయినా అమలు జరుపుతారని ఆశిస్తున్నాను. వాటర్‌రేట్ పెనాల్టీస్ చాలావున్నాయి. రిజిష్టర్ ఆయకట్టుకు బెటర్‌మెంట్ లేనంతమాత్రాన వాటర్‌రేట్ పెనాల్టి ఇవ్వవలసిన అవసరంలేదు. చెరువుల క్రిందవున్న ఆయకట్టు డెవలప్ కాకుండా ఇతరంగా సాగు చేసుకుంటున్నా వాటికి పెనాల్టీస్ వేసే అవకాశం వుంది. వీటిగురించి తగిన చర్య తీసుకోకపోతే ఏ కార్యక్రమం అందుబాటులో వుండదని మనవిచేస్తున్నాను.

పాడిపరిశ్రమ గురించి కేశవరావుగారు ఒకమాట చెప్పారు. నేను కృష్ణాజిల్లా శాసనసభ్యుడిగా చెప్పవలసిన బాధ్యత నామీదవుంది. హరిజనుల కొక్కరికీ గేదెలు కొనటానికి అప్పులు ఇవ్వడంలేదని చెప్పారు. మన రాష్ట్రంలో మొదట కృష్ణాజిల్లాలో జిల్లా డెవలప్‌మెంట్ బోర్డు జిల్లా పరిషత్తు ద్వారా జిల్లాపరిషత్తులో అన్‌స్పెంట్ ఎమౌంట్ 12 లక్షలు వుంటే 6 లక్షలు జిల్లాపరిషత్తునుంచి మిగిలిన సమితులనుంచి మ్యాచింగ్ గ్రాంట్‌గా 6 లక్షలు మొత్తం 12 లక్షలుపెట్టి హరిజనులందరకూ తల ఒక్కరికి వేయి రూపాయలు మించకుండా వడ్డీలేకుండా గేదెలు కొనుక్కోటానికి ఇవ్వటానికి ముందు కృష్ణాజిల్లాయే ప్రారంభించింది. మన ముఖ్యమంత్రిగారు నా నియోజకవర్గం జూపూడి గ్రామంలో ప్రారంభోత్సవం జరిపారు. అది పత్రికల్లో వచ్చింది, రేడియోలో వచ్చింది, ప్రతి సమితిలో యిస్తున్నారు. సమితి 500 రూపాయలు యిస్తే జిల్లా పరిషత్తు 500 రూపాయలు ఇవ్వడానికి సిద్ధంగావుంది. వారు గేదెలు కొనుక్కోటానికి. పాలు మిల్క్ ప్రాజెక్టుకు సప్లయిచేసి వారు జీవనం గడుపుతున్నారు. మిల్క్ సొసైటీలు పెట్టారు కాని అప్పులు ఇవ్వలేదన్నారు. స్టేటు కోపరేటివ్ బ్యాంకుకు 50 లక్షలు గవర్నమెంటు గ్యారెంటీ ఇవ్వడంవల్ల 50 లక్షలు కృష్ణా, గోదావరి, గుంటూరు జిల్లాలలో సొసైటీలకు డబ్బు ఇస్తున్నారు. దానిలో హరిజనులు తప్పనిసరిగా వుండాలని బైలాస్‌లో వున్నాయి. అవేమి తెలుసుకోకుండా వాస్తవ విషయాలను విచారించకుండా సీనియర్ సభ్యులు మాట్లాడటం అన్యాయమని మనవిచేస్తున్నాను. అలాగే ఇతరత్రా చిన్నవృత్తుల వారికికూడా సహాయపడుతున్నది.

ఇక, అనావృష్టి గురించి ప్రధానమంత్రిగారితో మాట్లాడటానికి మన ముఖ్యమంత్రి గారు ఢిల్లి వెడుతున్నారు. వారు అక్కడ్నుంచి ఎక్కువ నిధులు సంపాదించి ఇక్కడ వెంటనే సహాయక చర్యలు తీసుకుంటారని ఆశిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. వేమయ్య (సర్వేపల్లి) :- అధ్యక్షా, ఈ పద్దులకు సంబంధించి కొన్ని విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచాను. ఇప్పుడు రాష్ట్రంలో క్షామపరిస్థితి ఏర్పడి ఫేవ ప్రజానీకానికి పనులులేక వ్యవసాయ కూలీలు వలసపోయే ప్రమాదం ఏర్పడింది. కొన్ని ప్రాంతాలలో మంచినీరుకూడ దొరకటంలేదు. అన్ని జలాధారాలు ఎండిపోతున్నాయి. పెన్నార్ డెల్టాకో 2 లక్షల ఎకరాల ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. వెంటనే రెవెన్యూబోర్డు సభ్యులు రాష్ట్రం అంతటా పర్యటించి పరిస్థితులు గమనించాలి. మంచినీరు దొరకనిచోట లారీలలో నీరు సప్లయి చేయించి చౌకదుకాణాలను తెరిపించాలి.

(Mr. Deputp Speaker in the Chair)

వెంటనే కరువు పనులను చేపట్టాల్సిన అవసరం వుంది. నా నియోజకవర్గంలో వున్న కావలి కనుపూరు కాలువ పనిని కరువు పనిక్రింద చేపట్టాలి. దానికి కోటిరూపాయలు ఇస్తే వ్యవసాయ కార్మికులకు పని కల్పించినట్లు అవుతుంది, కాలువ పూర్తి అయి కొంత భూమి సాగులోనికి వస్తుంది. కనుక ఆ పనిని వెంటనే చేపట్టాలని కోరుతున్నాను.

ఈరోజు ధరలు విపరీతంగా పెరిగాయి. కిలోబియ్యం 1-50 అమ్ముతున్నారు. వాటిని అరికట్టటానికి గవర్నమెంటు స్టాక్సు వెంటనే రిలీజ్‌చేయించి చౌకదుకాణాలను తెరిపించాలి. కిలో 75 పైసలకు అమ్మించేట్లుగా చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. గాంధిగారు బ్రతికివున్నప్పటినుండి ల్యాండ్ రిఫార్మ్సు తీసుకువస్తామని చెబుతున్నారు. అందులో కుటుంబాన్ని నిర్వచించకపోతే ఎన్నో అనర్థకాలు వస్తాయి, 1961లో మనం సీలింగుయాక్టు పాస్‌చేశాము. దానిక్రింద ఎంతభూమి వచ్చింది. ఎంత పేదలకు పంచారు అనే ప్రశ్నలకు మంత్రిగారు సూటిగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను. టెనెన్సీ బిల్లు తీసుకువచ్చారు. టెనెంట్సుకు రక్షణలేదు. ఎస్టేట్ ఎబాలిషన్ యాక్టులో 3 (2) (d) ను సవరించి కంట్రీకలకు, గర్భకంట్రికలకు అన్వర్తించి మధ్యదళారీలు లేకుండా డైరెక్టుగా రైతుకు రక్షణ కలిగేవిధంగా ఎమెండ్‌మెంట్ తీసుకురావాలని కోరాము కాని ఇప్పటివరకు వాటిలోని రైతులకు న్యాయం జరగలేదు. వాటర్‌రేట్‌పై పెనాల్టిల గురించి చాలాసార్లు చెప్పాను. రెండుదఫాలకంటే ఎక్కువ వేయకూడదని నోటులో ఇచ్చారు. గవర్నమెంటుకు మంచిఉద్దేశం వున్నప్పటికీ బోర్డు స్టాండింగ్ ఆర్డర్స్‌ను ఎమెండ్ చేయకపోతే ప్రయోజనం వుండదు.

పట్టేదారు పాస్‌పుస్తకం గురించి చాలామంది చెప్పారు. అందులో అన్నివివరాలు వుంటే వారికి బ్యాంకులనుండి అప్పుదొరుకుంది, కనుక అన్నికాలమ్సు వుండే పాస్ పాస్‌పుస్తకాలను అందరకు అందివ్వాలని కోరుతున్నాను. అనేక గ్రామాలలో తకరారులు యీ గ్రామాధికారులవల్ల స్టార్టు అవుతున్నాయి. కల్టివేషన్ బుక్‌చేయటములో అనేక

మైల ఆవకతవకలు జరుగుతున్నాయి. రెవిన్యూ ఏ విధంగా ప్రభుత్వము పోగొట్టు కుంటున్నదంటే. సివాయజమ బుక్ చేయడము, తీరువాజాస్తి బుక్ చేయడము, ఫసిలి జాస్తి బుక్ చేయడము, వీటివల్ల మరి అజ్మాయిషీ ఆఫీసర్లు సరిగా చేయడములేదు. ఏమి చేస్తున్నారో వారికే తెలియదు. పైరు వుండేచోట ఏమిలేదని వ్రాస్తున్నారు. గెజిటెడ్ ఆఫీసర్స్‌కు ఏ సర్వేనెంబరో తెలియదు. వుదాహరణకు ఇద్దరు ముగ్గురు ఆఫీసర్లను తీసుకువెళ్ళి సర్వేనెంబరు పికప్ చేయమంటే - నాకు తెలిసినకూడా నేను చెప్పలేను - తెలియలేదు. ఈ విధంగా అజ్మాయిషి లేనందువల్ల ప్రభుత్వానికి రెవిన్యూ పోతున్నది. అందుకని యీ కల్టివేషన్ బుక్ చేసే విషయములో జాగ్రత్త తీసుకోవాలి. ల్యాండ్ ఎసైన్‌మెంట్ కొంతవరకు జరిగింది. ఇనెలిజబుల్ వారిని తొలగించి పేదలకు యిచ్చే విషయములో ప్రభుత్వము అజాగ్రత్తగా వుంది. అయితే రెవిన్యూ మంత్రిగారికి ఒక బిరుదు యివ్వవచ్చు - మాస్టర్ ఆఫ్ స్టే అర్డర్స్ అని - కొన్నిపందలు భూస్వాములకు అనుకూలముగా యిస్తున్నారు....

శ్రీ పి. తిమ్మారెడ్డి :- వేమయ్యగారు ఎన్ని యిప్పించుకున్నారో అడగండి.

శ్రీ ఎస్. వేమయ్య :- నేను తీసుకొన్నవికూడా ఒకటి రెండు వుండవచ్చు కాని ఎక్కువగా భూస్వాములకు అనుకూలంగా స్టే ఆర్డర్స్ యిస్తున్నారు, ఒకటి రెండు ఎక్కడోతప్ప - అందుకని భూస్వాములకు అనుకూలంగా గాక పేదవారికి వుండేట్లు చేస్తే బాగుంటుంది. సెంట్ పర్సంట్ తప్పుగా యివ్వాటనడములేదు, ఇటు కొద్ది బాగము యిచ్చారు. వుదాహరణకు చెబుతాను, ఒంగోలు జిల్లా రేపూరు యిచ్చారు. నెల్లూరులో మల్లూరు యిచ్చారు, వరుసగా ముప్పారం యిచ్చారు, పెండింగ్‌గా వున్నవి. వారి వద్దవ వున్న స్టే ఆర్డర్స్‌ను వెంటనే పరిష్కారము చేయడానికి ప్రయత్నము చేయాలని వారిని కోరుతున్నాను. వీకర్ సెక్షన్స్‌కు బంజర్లు యివ్వాలనేదానిలో అవరోధాలున్నాయి, హైకోర్టులో కొన్ని స్టే అర్డర్స్ వున్నాయి, అవి తొందరగా జరిగేట్లు ప్రయత్నము చేయాలి. ఆక్ట్స్ వున్నవి. రెమిషన్ రూల్స్ సక్రమంగా తీసుక రావడానికి ప్రయత్నము చేయాలి. ఎప్పుడో చేసినవి పనికి రావడము లేదు, ఎంక్రోచ్ మెంట్ అట్లవుంది, ఎప్పుడో బ్రిటీష్‌వారు పెట్టింది, దానిని సక్రమంగా సవరించేదానికి ప్రయత్నము చేయాలి. అందరు సభ్యులు చెప్పారు. తిమ్మారెడ్డిగారు గూడా మంత్రి పదవిలోకి రాకముందు చెప్పారు, యీ రెవిన్యూ బోర్డును తీసివేయాలని, ఇప్పటికి అందరు చెబుతున్నారు. అది అట్లాగేవుంది, ఇంకా యీ రెవెన్యూ డివిజనల్ ఆఫీసెస్ ఎందుకు ? అర్థము కావటము లేదు. యివి పోస్టాఫీస్ బిజినెస్ తప్ప మరొకటి చేయ డములేదు, అవి నిరర్థకము అని చెబుతున్నాను. అందుకని పై రెండింటిని రద్దుచేయ వలసిన అగత్యము వుంది. కొన్ని ఆఫీసుల్లో పని లేదు, పంచాయతీ సమితిలో బి. డి. ఓకు. జీప్ వుంది. తాలూకా ఆఫీసుల్లో అయితే వుపయోగ పడుతుంది. తాలూకా అఫీసులో స్టాఫ్ తక్కువగావుంది, పెంచాలి. ఉద్యోగస్తులకు ఎంకరేజ్‌మెంట్ వుండాలి. డిప్యూటి తహసిల్దార్లు, తహసిల్‌దార్ల, ఆర్. డి. ఓ. ల లిస్టు పది

సంవత్సరాలలో పరిష్కారము చేయలేదు. ఎప్పుడు వస్తుందో ఎవరికి తెలియదు. వారికి యింటరెస్టు వుండదు, పబ్లిక్ యింటరెస్టు దృష్ట్యా దానిని తొందరగా పరిష్కరించ డానికి పూనుకోవాలి, ఇకపోతే రెడ్‌టేపిజము విషయములో ఆంధ్రప్రదేశ్‌దే అగ్ర తాంబూలము. ఎందుకంటే, కొడలూరులో లీజ్ ఆఫ్ ల్యాండ్స్ 18 ఏండ్లకు యిచ్చారు రెవెన్యూ డిపార్టుమెంటులో యిటువంటివి ఎన్నో వున్నవి. వాటిని సరి దిద్దకపోతే లాభము లేదు. సాధించేది ఏమి లేదు రెవెన్యూ మంత్రిగారు శ్రమ పడితే అనుకున్న ఆశయం నెరవేరుతుంది. ల్యాండ్ టు ది టిల్లర్, అది జరిగేటట్లు ప్రయత్నము చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. కొండల్‌రావు :- అధ్యక్షా, రెవిన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండ్‌ను బలపరుస్తూ గిరిజనులకు సంబంధించిన కొన్ని సమస్యలనుగూర్చి మనవి చేస్తాను. ఏజన్సీ ప్రాంతములో కూడా సకాలములో వర్షాలు లేవు. అంతకుముందు అకాల వర్షాలు పడ్డాయి, రైతులు ఆశపడి, తక్కావి రుణాలు తీసుకొని. అప్పులు తీసుకొని, విత్తనాలు వేయడము జరిగింది. వేసిన తరువాత, పూర్తిగా వర్షము పోవ డము వలన పూర్తిగా పంట పోయింది. అందుకని గిరిజన రైతులకుయిచ్చిన తక్కావి లోన్స్, కో-ఆపరేటివ్ లోన్స్, ఫర్టిలైజర్స్ లోన్స్, వీలు అయినంతవరకు వసూలు చేయకుండా మాఫి చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. నా నియోజక వర్గములో ఒక గిరిజన ఏరియానేగాకుండా, నాన్‌ట్రైబల్ ఏరియాలోని 3 ఫిర్కాలు కలసివున్నవి. అవి బాగా వెనుకబడిన ప్రాంతాలు. ఇంతవరకు అక్కడ విద్యుచ్ఛక్తిగాని, నీటి వసరులుగాని, కమ్యూనికేషన్స్ వసతులుగానీ లేవు. ఆ మూడు ఫిర్కాలలో కేవలము వర్షము నీటివలననే వ్యవసాయము జరుగుతున్నది. అందుకని అక్కడ కూడా అటు వంటి అప్పులను మాఫీ చేయవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను. అంతేగాక దానిని పూర్తిగా కరువు ప్రాంతముగా ప్రకటించాలని మంత్రిగారిని ప్రార్థిస్తున్నాను. ఏజన్సీలో చురుకుగా సర్వే చేయిస్తున్నందులకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. అక్కడ ముఠాదారి విధానము రద్దు అయినప్పటికి, యీ సర్వే సందర్భములో, ఆ ముఠాదారులు తమకున్నటువంటి పలుకుబడిని వుపయోగించి తరతరాలుగా సాగు చేసుకొంటున్న గిరిజనుల తాలూకు భూములను వారి పేర చేయించుకోటానికి ప్రయత్నము చేస్తున్నారు. ఈ ముఠాదారుల అన్యాయాలను అరికట్టాలంటే, జిల్లాకలెక్టరుకు ఆదేశాలు యిచ్చి సర్వే సందర్భంలో, ఆ ఏరియా ఆర్. డి. ఓ. అధ్యక్షతనగాని, తహసిల్‌దారు అధ్యక్షతనగాని ఒక కమిటీని వేయించి, ఆ పని చేయించాలని మంత్రిగారిని కోరు తున్నాను. ఇక ఎక్సయిజ్ గురించి చెప్పాలి. ఏజన్సీ ఏరియాలో, అక్కడి గిరిజనులు కేవలము, పిండి దుంప మొదలగు దుంపలు తిని జీడి కల్లు త్రాగడము అలవాటు. ఎక్సైజు వచ్చిన తరువాత చెట్టుకు 50 రూపాయలు అని చెప్పి కొంతమంది పైన కేసులు పెట్టారు. ఇక్కడ పులావ్ అని ఆమ్లెట్ అని, ఎలాగ తింటారో ఆ ఏజెన్సీ ప్రాంతాలలో తేగదుంపలు, పిండిదుంపలు వగయిరా తిని కల్లు త్రాగుతారు. కాబట్టి

వారికి ఆ అవకాశం యివ్వాలి. వారు దానికి అలవాటు పడినవారు. ఏదయినా అలా చేయరాదని జి. ఓ. కనుక వుంటే అది వెంటనే రద్దు చేసి ఏజన్సీ ప్రాంతాలలో మామూలుగా త్రాగటానికి అవకాశం ఇప్పించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఓ. వెంకటసుబ్బయ్య :- అధ్యక్షా, రెవిన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన పద్దును ఇతర పద్దులను బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచాను. ఫామిను కండిషను గురించి తగినచర్యలు తీసుకొన్నారు. కాని మా జిల్లాకు 50 వేలు కేటాయించారు. మొన్న డివిజను కాన్ఫరెన్సువేసి మరునటి రోజునే 50 వేలు ఖర్చుఅయి అయినట్లుగా చెప్పారు. కాబట్టి కేటాయించిన డబ్బు సక్రమంగా వినియోగపడేటట్లు చూడాలి. ఫామిను వలన మా తాలూకా చాలా ఇక్కట్లు పడుతున్నది. త్రాగటానికి నీరు లేదు. పశువులకు గ్రాసంలేదు. తరువాత అసయిన్‌మెంటు విషయం చాలామంది చెప్పారు. అసయిన్‌మెంట్ కేవలం కాగితాలపయినే ఉంది. కాని అసలులో లేదు. 9,86,000 ఎకరాలు అసయిను చేశారు. వాటిలో ఎంతవరకు వ్యవసాయం చేస్తున్నారో ఒకసారి చూస్తే తెలుస్తుంది. కేవలం అసయిన్‌మెంటు చేస్తే చాలదు. కావలసిన సౌకర్యాలు కలుగచేయాలి. అనాధరయిజడుగా ఉన్న 250 ఎకరాలు పేదలకు పంచామన్నారు. కాని మా తాలూకాలో ఒక సెంటుకూడా పంచలేదు. ఫారెస్టు పోరంబోకు భూములు డిఫారెస్టుచేసి పట్టా లివ్వాలని ఉంది. జాయింటు ఇన్‌స్పెక్షను వలన కాదు. కలక్టరు, డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు కలిసి ఇన్స్‌పెక్షను చేయాలంటే వారికి వీలుకుదరదు. దానికి వేరేమార్గం చూడాలి. అసయినుమెంటుకు స్టాఫ్‌ను తీశారని చెబుతున్నారు. కాబట్టి అవసరమయినచోట స్పెషల్ స్టాఫ్‌ను వేయాలని కోరుతున్నాను. జాయింటు పట్టాల విషయం చెప్పారు. ఒక డివిజనుకు ఇద్దరు డిప్యూటి తహశీలుదారులు నలుగురు సర్వేయరులు వేయబడ్డారు. ఇంకా వెనుకబడివుంది. ఫిర్కాకు ఒక సర్వేయరును ఇప్పుడువేసి త్వరగా చేస్తారని తలుస్తాను. పోరంబోకు లాండ్సుకు ఏక్‌సాల్ లీజు పట్టాలిస్తారు. ఏక్‌సాల్ లీజుకు రెన్యూ చేసుకోవాలంటే కష్టం. పరమనెంటు పట్టాలివ్వాలని కోరుతున్నాను. జమాబంది విషయంలో ఫిర్కావైజు జమాబంది అన్నారు. అది ఎలా జరుగుతుందో చూడాలి. ఇప్పుడున్నదికూడా బాగానేఉంది. లాండురెవిన్యూ కలెక్షనుల విషయంలో కలక్టరులకు సూచనలు పోయాయన్నారు. అక్కడ తిరిగి ఇన్‌స్ట్రక్షనులు పంపించాలని కోరుతున్నాను. తరువాత పెయిర్ ప్రయిసు షాపులో మా తాలూకాలో బజారు ధరకంటే ఇక్కడ అయిదుపైసలు ఎక్కువగా ఉంటున్నదంటున్నారు. అలాగ ఎందుకున్నదో తెలియదు. అసయినుమెంటు విషయములో ప్రభుత్వం శ్రద్ధతీసు పేదలకు సహాయం చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి రెడ్డిరత్నమ్మ (రామన్నపేట) :- అధ్యక్షా, మన ఆర్థిక మంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జటును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఇప్పుడు వర్షాలు లేనందు వలన కరువు పరిస్థితి ఏర్పడింది. వర్షాలు లేకపోయినా గిరిజన వాడలవారు ఇతర బీదలు తీసుకున్న అప్పు కట్టమని ఇబ్బందిపెడుతున్నారు. యీ పరిస్థితిలోవారు అప్పు

కట్టినా తిరిగి ముందుముందు ఇంకా కష్టాలు పాలవుతారు. కాబట్టి వారిని యీ పరిస్థితులలో ఇబ్బందిపెట్టకూడదని కోరుతున్నాను. మేము మెదకుజిల్లా రామాయంపేట నియోజకవర్గానికి చెందినవారము. అక్కడ వర్షాలులేక నీరులేదు. బావులలోకూడ నీరులేదు. కరెంటు ఇంజనులతో బావులనుంచి నీరు తోడుకుందామంటే వారికి అప్పు దొరకదు. ఆయిలు ఇంజనులద్వారా నీరు తోడుకుంటున్నారు. వారు డబ్బు చెల్లించలేకపోతున్నారు. అక్కడి ప్రజలకు హకింపేట ప్రాజెక్టు ఉంది. రెవిన్యూ మంత్రిగారు ఇక్కడుంటే బాగుండేది వారు ఇప్పుడులేరు. హకింపేట ప్రాజెక్టు గత సంవత్సరం పూర్తవుతుందని ఆశించాము. ఇప్పుడు యీ కరువు పరిస్థితులవలన బీదప్రజలు బాధపడుతున్నారు కాబట్టి ఆ హకింపేట ప్రాజెక్టు త్వరగా పూర్తి చేసేటట్లుగా చూడాలని కోరుతున్నాను. ఇప్పుడు ఈ పరిస్థితులలో పసుపులేరు వాగువద్ద హకింపేట ప్రాజెక్టును చేసినట్లయితే లక్షల కుటుంబాలు అక్కడ బాగుపడతాయని నేను మనవిచేస్తున్నాను. నేను అనేకసార్లు హకింపేట ప్రాజెక్టును గురించి మాట్లాడినాను. ఎప్పుడో ఒక ఇంజనీరు పోతాడు. పోయి కొద్దికొద్ది పనులు చేయించడం అది పూర్తి చేయకపోవడం జరుగుతున్నది. హకింపేట ప్రాజెక్టు, పసుపులేరు వాగు, మాసాయపేట దగ్గరఉన్న 10, 20 గ్రామాలలో ఎక్కువ ఆస్థిమంతులులేరు. ఒక 10, 20 గ్రామాలలో ఎక్కువ భూస్వాములు ఉన్నారు. అక్కడ భూస్వాములు ఉన్నారు కాబట్టి చేస్తే 100 ఎకరాలకొద్ది వ్యవసాయాలు ఉతుకపెట్టానికి వీలు అవుతుందని నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఇప్పుడు మెదక్‌జిల్లాలో ఉన్న బావులలో నీళ్ళులేవు. మనుష్యులకు, పశువులకు త్రాగడానికి నీళ్ళులేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ పరిస్థితులు చాలా ఇబ్బందిగా ఉన్నాయి. మొన్న జిల్లాపరిషత్తు చైర్మన్‌గారు, కలక్టరుగారు వెళ్ళి చూసివచ్చారు. లేబరుకొరకు రేషను దుకాణాలు పెడుతున్నా కాని వారికి పనిలేనిది, డబ్బులేనిది ఏమి కొనుక్కొని తింటారు ? ఏమి చేయకలుగుతారు ? ఈ సమయంలో వాళ్ళు చేతినిండా పని కలిగించుకుంటేనేకదా కడుపునిండా తింటితీరేది. ఈనాడు పిల్లపిల్లకూ, తల్లితల్లికీ ఉపవాసాలు ఉంటున్నారు. లంబాడివాళ్ళు, కూలీనాలివాళ్ళు ఇదివరకు కట్టెల మోపులు తెచ్చుకొని ఒక రూపాయి సంపాదించుకొనేవారు. ఇప్పుడు గ్రామాలలో ఒక్కొక్కమోపు అయినా పోవడంలేదు. అందుకొరకు రైతులు చాలా కష్టపడుతున్నారని మనవిచేస్తున్నాను. లారీలమీద వడ్లు, బియ్యం మహారాష్ట్రకు, ఇతర చోట్లకు పోతున్నాయి. అందుచేత కలక్టర్లకు, సబ్ కలక్టర్లకు ఆదేశాలుఇచ్చి ఆ లారీలను ఆపించి ఆ గ్రామప్రజలకు మీరు అంద చేయాలని మనవిచేస్తున్నాను. ఆ గ్రామప్రజలు బ్యాంకులనుంచి డబ్బు తీసుకొన్నారు. కొంతమంది హౌసింగు బోర్డుకు డబ్బుకట్టాలి. ఇప్పుడు ఆ డబ్బును ప్రజలనుంచి వసూలు చేయాలని కొన్ని ఇబ్బందులు పెడుతున్నారు. ఇప్పుడు ఇబ్బందులు పెట్టకుండా మళ్ళీ సంవత్సరం వరకు ఆపినట్లయితే వాళ్ళు ఇప్పుడు బ్రతకగలుగుతారు. ఇప్పుడు ఏదో చిన్నకడుపు జిట్టెడు కడుపు కొరకే బాధపడుతున్నాము. ఇంకా బారెడు కడుపు పశువులు ఉన్నాయి. పశువులకు మేతలేక ఇబ్బంది పడుతున్నాము. ఈ పరిస్థితిలో ఇప్పుడు కొంత పంటలు తీసుకున్నా ప్రతి

సంవత్సరంలో కొంతదెబ్బ తీసినాయి. ఇప్పుడు అసలు వర్షాలులేవు. ఎక్కడెక్కడ తుకారు పోశారో ఆ తుకారు ఆరిపోయినాయి. ఎక్కడెక్కడ భూములు దున్నిపెట్టు కున్నారో ఆ భూములన్నీ ఎండిపోయినాయి. రెవిన్యూ మంత్రిగారు ఒక్కడ రేషను దుకాణాలలో రైసును సస్తా ధరలకు ఇప్పించినట్లయితే ఇప్పుడు ప్రజలు బ్రతకగలుగు తారు. మీరు అలాచేయకపోతే ప్రభుత్వం ఎందుకు పట్టించుకోదు అంటారు. మిమ్ము ఉంచి ఏమిచేస్తారు అని మమ్మలిని అడుగుతారు. ఇప్పుడు ఓట్ల సమయంలో మేము ఓట్లకు పోతాము. ఓట్లు అడిగి బ్రతికి బయటపడ్డామా అనుకొంటున్నాము. ఇప్పుడు ప్రజ లను పోషించేది ఎక్కువ కష్టంగా ఉందని మన అందరికీ తెలిసిన విషయమే. రైతు లకు కరెంటు మోటార్లు ఇచ్చారు. అవి ఇచ్చినప్పటికైనా ఎలక్ట్రిసిటీ బోర్డువారు 4, 5 బావులు ఒకచోట ఉన్నవారికి ఇస్తామంటారు. 4, 5 బావులు ఉన్నవారికి ఇస్తే అందులో ఒకతను ఆర్థికుడు, మరొకతను గరీబుడు ఉంటారు. ఆర్థికుడు తీసుకున్న ప్పుడు ఈ గరీబుడు అతని ముఖం చూడవలసిందే. అందుచేత గరీబులనీ, ఆర్థికులనీ కరెంటు మోటార్లు మొత్తం అందరికి శాంక్షను చేసినట్లయితే ఈ ఆర్థికులు, గరీబులు అంతా బాగుపడతారు. కనుక ప్రభుత్వం వెంటనే తగినచర్య తీసుకోవాలని కోరుచూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. మునుస్వామి (సత్యవేడు) :- అధ్యక్షా, మా మంత్రి డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. ఈనాడు దేశం మొత్తంమీద కరువు కాటకం సమీపించిందనే దృక్పథంతో ప్రభుత్వం తీసుకొన్నటువంటి ఈ కరువు నివారణ పథకాలను సరైనటువంటి స్థితిలో అమలుపరచడానికి కొన్ని సూచనలు ఇస్తు న్నాను. నిన్నటిరోజే మన సభానాయకుడు ఒక్కొక్క జిల్లాకు 8 లక్షల రూపాయలు ఎలాట్ చేసినట్లుగా చెప్పారు. ఆ 8 లక్షల రూపాయలు ఎసిమేషన్లు వేసిన తరువాత టెండర్లు ఇస్యూచేసి కాంట్రాక్టర్ల పొట్టలు చేతులలోనికి పోనివ్వకుండా కష్టపడుతున్న సామాన్య ప్రజానీకానికి అందుబాటులో ఉండే పద్ధతిలో దీనిని ఖర్చుపెట్టే విధానాన్ని ఆలోచించాలని మనవిచేస్తున్నాను. అందుకనే ఈ డబ్బు కలక్టరుకు చేతికిచ్చి అక్కడి ఉండే స్థానిక ఎమ్. ఎల్. ఏ, సమితి ప్రెసిడెంటుయొక్క సూచనలను అనుసరించి శాశ్వతంగా ఈ డబ్బు ఖర్చుపెడితే బాగుంటుంది. ఈ కరువు నివారణకు ఏమాత్రం అయినా సరే ఇది ఒక దృక్పథంలో ఉండ లిగిన పనులను చేయాలి దీటిని వెంటనే సక్రమమైన పర్యవేక్షణతో పూర్తిచేయాలని మనవిచేస్తున్నాను. మరొక విషయం చెబు తాను. ఎప్పుడు ఫెమిన్ రిలీఫ్ వర్కున్ వచ్చినా, స్కేర్సిటీ వర్కున్ వచ్చినా ఒక చిక్కువుంది. ఏవర్కు అయినాసరే ఇది ఫైనాన్షియల్ ఇయర్ ఎండింగు దట్ ఈజ్ మార్చి 31 లోపల ఖర్చుపెట్టాలనే దృక్పథం ఒకటి ఉంది. దీన్ని రిలాక్సుచేసి ఈపని పూర్తి అయ్యేంతవరకు ఇది తప్పనిసరిగా 31 మార్చి అనేది లేకుండా ఈ ఫేమిన్ వర్కున్ అన్నీ డెవలప్‌మెంటు వర్కున్ కాబట్టి ఈపని పూర్తి అయ్యేంతవరకు ఖర్చు పెట్టేందుకు అవసరమైన ఆర్డర్సు యివ్వాలని కోరుతున్నాను. తరువాత మా ప్రాంతం

కొండవాళ్ళ ప్రాంతం. అక్కడ వర్షం ఉన్నాకాని ఏరెండు, మూడు మాసాలకంటే చెరువులలో నీరు నిలవదు. ఇది రెవిన్యూ మంత్రిగారికి అత్యంతమైన సన్నిహిత గ్రామాలు. కాళహస్తి, సత్యవేడు తాలూకాలు. ఈ ప్రాంతంలో ప్రజలకు సరైనటువంటి అవకాశాలు కలగాలంటే ఒక స్పెషల్ ఇంట్రస్టు తీసుకోవాలి. అక్కడ ఉన్నటువంటి వాయి ప్రాంతాలలో సరైన పైరు పంటలు పండడానికి ఏ సీడ్సు అయితే అవసరమో ఆ సీడ్సు ఇంట్రొడ్యూస్ చేయాలని కోరుతున్నాను. అక్కడ ఉన్నటువంటి ఎక్స్‌పర్ట్సు కొంతమంది అనాసచెట్లు పెంచినట్లయితే ఎక్కువ అవకాశాలు ఉంటాయని, అక్కడ కొండవాళ్ళ ప్రాంతంలో మామిడిచెట్లు ఇలాంటివి పెంచితే ఎక్కువ లాభదాయకంగా ఉంటాయని సూచనలు ఇచ్చారు. అలాంటి వాళ్ళకు లోన్సుయిచ్చి ఆ వ్యవసాయాలు వృద్ధిచేయాలని కోరుతున్నాను. తరువాత ఈనాడు సేల్సుటాక్సు విధానంలో ఒక్కవిషయం చెప్పాలి. ముఖ్యంగా ఆంధ్రరాష్ట్రంలో నూరు టానింగు సొసైటీలు ఉన్నాయి. ఈ టానింగు సొసైటీలు అన్నీ ఈనాడు ఒక్క సేల్సుటాక్సు ప్రాతిపదికతో ఆ నూరు 10గా మారినాయి. ఈనాడు అట్టడుగున ఉన్న ప్రజానీకానికి సహకారం చేస్తామన్న దృక్పథంతో ఉన్నటువంటి మన కొత్త కాంగ్రెసు ప్రభుత్వం ఈ చిన్న మార్పు చేయలేనటువంటి పరిస్థితి ఏర్పడ్డందువల్ల పదివేల మందికి జీవనభృతి కల్పిస్తున్నటువంటి ఈ టానింగు సొసైటీసు ఈనాడు 10కి దిగిపోయి 9 వేలమందికి కంప్లీటుగా నిరుద్యోగులైనటువంటి స్థితి ఉంది. ఈ రాలెదర్ మీద సేల్సుటాక్సు వేస్తున్నారు. ఆ తరువాత టానింగు అయిన తరువాత రిటాక్సులు వేసున్నారు. డబుల్ టాక్సుతో ఈ సొసైటీసు చాలా నష్టపడిపోయి అనేక రకాలైన నష్టానికి గురిఅయిపోయి జీవనభృతిని పెంచే పరిస్థితులులేని కారణంచేత నిరుద్యోగ సమస్య పెరిగిపోయింది. మళ్ళీని I earrestly request the Government to consider this matter and see that the Sales Sax will be reconsidered. ఒకే సారి వేసే పద్ధతిలో చేయాలని కోరుతున్నాను. ఈనాడు సేల్సు టాక్సు ఇంట్రడ్యూస్ చేసినది ఎందుకంటే ప్రొహిబిషను ఇంట్రడ్యూస్ చేసినప్పుడు దానివల్ల గవర్నమెంటుకు నష్టం వస్తుందని ఈ నష్టాన్ని రికూప్ చేయడం కోసం సేల్సు టాక్సు ఇంట్రడ్యూస్ చేశారు. ఈ నాడు మన ప్రభుత్వం ప్రొహిబిషన్ స్క్రాప్ చేసింది, తరువాత ప్రయి ఆర్ గెటిండ్ లాట్ అప్ ఫండ్సు, ఈ సందర్భంలో కంప్లీటుగా సేల్సు టాక్సును రద్దు చేసినా మనకు నష్టం వచ్చేది లేదు. కాబట్టి ఇది గురించి రికన్సిడర్ చేయాలని మరోమారు కోరుతున్నాను. తరువాత ల్యాండ్సు ఇస్తున్నారు. చాలా సంతోషం. కాని ఈ లాండు డిస్‌ప్యూట్సు ఇన్ ఎసైన్‌మెంట్ స్కీములో కోట్లలో ఉన్న పరిస్థితి ఎక్కడ ఉందంటే కాళహస్తి, సత్యవేడు, సూళ్ళూరుపేట. దీనికి ఏదో ఒక చిన్నపేపరు దొరికింది అంటే దాని సెటిల్‌మెంటు కోర్టులో వేస్తున్నారు. Settlement Courts were standing as impediments to progress So, I request you to reconsider this, నేను ఎంక్వైరీ చేయగా ఒక్క నెల్లూరు సెటిల్‌మెంటు కోర్టులోనే 45వేల కేసులు పెండింగు ఉన్నాయని తెలిసింది. అంటే అవి ఎప్పుడు సెటిల్ అవుతాయి. దాన్నిబట్టి

ఎసైన్‌మెంటు వ్యవహారంలో భూములు ఇచ్చినటువంటి పరిస్థితులలో రెవిన్యూ మంత్రి గారిని కోరడం ఏమంటే ఏ కోర్టులలో కూడా స్టే ఇవ్వకూడదని చెప్పి ఈ సెటిల్‌మెంటు కోర్టులోవున్న ఈ పెండింగు అంతా ఒక క్రాష్ ప్రోగ్రామ్‌గా తీసుకొని వాటిని ఇమిడియట్‌గా రద్దు చేస్తేనేగాని మనం పేద ప్రజానీకానికి జీవనభృతి కల్పించడానికి ఏర్పాటు చేసినటువంటి ఎసైన్‌మెంటు ఫ్రూట్‌ఫుల్ కాదనిచెప్పి వెంటనే చేయాలని కోరుతున్నాను. మరొకటి ఈ ఎసైన్‌మెంటులో ఉన్నటువంటి బంజరులాండ్సు, చెట్టు, పుట్ట ఎక్కడో ఎందుకూ పనికిరానటువంటి లాండ్సు. వీటన్నిటిని బాగుచేయడం కోసం లాండు మార్టిగేజ్ బ్యాంకుద్వారా లోన్సు ఇమ్మని కోరినాను. ప్రభుత్వం ఇచ్చగించింది. జి. ఓ. ఇచ్చింది. కాని అక్కడ ఒక పేచీ పెడుతున్నారు. ఒక సంవత్సరం సాగుచేస్తేనేకాని ఇవ్వము అంటున్నారు. ఇది చాలా అన్యాయం. అందుకనే గౌరవ స్పీకర్‌గారు కూడా ఒక సూచన ఇచ్చారు. ఆ సూచన ఏమంటే ఎసైన్‌మెంటు ఇవ్వడంతోటే అధమపక్షం నూరు రూపాయలు లేకపోతే వీలుంటే 500 రూపాయలు లోను ఇచ్చినట్లయితే వాళ్ళకు మనం భూమి ఇచ్చినదానిని వాళ్ళు రిక్లయిమ్‌చేసి వెంటనే పండించుకోడానికి అవకాశాలు ఉంటాయి. అటువంటి దానిని గుర్తించాలని కోరుతున్నాను, మరొక విషయం నిరుద్యోగసమస్య. ఇది సాల్వ్ చేయవలసి ఉంది. రెవిన్యూ డిపార్టుమెంట్ దీనిని సాల్వ్ చేయడానికి చాలా అవకాశాలున్నాయి. ఒక రిమార్కు మన సభ్యులందరు చెప్పారు. రెడ్ టాపిజమ్ రెవిన్యూ డిపార్టుమెంట్‌లో ఉంది. రెవిన్యూ డిపార్టుమెంట్ ఈక్ రిక్వయిర్డ్ వర్కింగ్ పర్సన్స్. పనిచేసేవారిని చేయగలవారిని గుమాస్తాలను పెంచాలి. స్థానికంగా ఉండే సమస్యలను సాల్వ్ చేసుకోడానికి సబ్ తాలూకాలను పెంచాలి. that is way I am requesting the Govt, to estebalish sub - taluks in each district. Sub taluks పెట్టినట్లయితే తహసీల్‌దార్లు, క్లర్కులు పెరగడానికి అవకాశం ఉంటుంది. నిరుద్యోగ సమస్య తీరుతుంది. ఈ రెడ్-టేపిజమ్ పోవడానికి అనుకూల పరిస్థితులు ఉంటాయి. అందువల్ల వీటన్నింటిని గుర్తించుకొని ప్రభుత్వం సెటిల్‌మెంట్ కేసెస్‌ను కూడా ఇన్‌ట్రస్టుగా చేయాలి. Our Government is pleased to extent so many advantages for all people, మనం ఎన్నో శాసనాలను చేస్తున్నాము. ఇవన్నీ సక్రమంగా జరిగేట్లు చూడాలి. I am, requesting that a separate organisation for implementation is essential for our Government. Implementation committee ని ఒక ఆర్గనైజేషన్‌ను సెటప్ చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. ఒ. సత్యనారాయణరాజు (కొవగి):- అధ్యక్షా, యీ రెవిన్యూ డిమాండు మీద నాకు ఉన్న తక్కువ కాలంలోనే రెండు మూడు సూచనలు చేయదలచుకున్నాను. ఈ పేదప్రజలు మనరాష్ట్రంలో చాలా బాధలకు గురి అవుతున్నారు. ముఖ్యంగా వ్యవసాయ కార్మికులకు, కౌలు భూములమీద వ్యవసాయ భూములు, లంకభూములమీద ఆధారపడేవారికి అనేక బాధలు ఎదురవుతున్నాయి. కృష్ణా, గోదావరి డెల్టాప్రాంతంలో వేల

కొలది భూములు ఉన్నాయి. కో-ఆపరేషన్‌లో ఉన్న ఫీల్డ్‌లేబర్ విషయంలో లేబర్ సొసైటీస్ విషయంలో ఒక జి. ఓ. యిచ్చారు. చాలా సంతోషకరం. లంకభూముల రైతాంగానికి పర్మినెంట్‌గా పట్టాలు యివ్వకపోవడంవల్ల రైతులు ప్రతి సంవత్సరం రెన్యూ చేసుకోవడంవల్ల లోన్స్ యివ్వడంలేదు. 3, 5 సంవత్సరాలుగా కృష్ణా గోదావరి జిల్లాలో కొన్ని సొసైటీలు ఉన్నాయి. వేలకొలది ఎకరాల భూములున్నాయి. గ్రామ కరణం, గ్రామ మునసబు, తహశీల్‌దారు వరకు పోతూ యీ రెన్యూయల్ పద్ధతివల్ల రైతాంగం వారితో అనేక యిబ్బందులకు గురికావలసి వస్తోంది. 40, 50 సంవత్సరాల నుంచి చేస్తున్నవారికి ఎవరు అయితే ల్యాండ్‌లెస్ పూర్ వున్నారో వారికి యీ రెన్యూయల్ పద్ధతి తొలగించి పర్మినెంట్ పట్టా సిస్టమ్ పెట్టాలి. రెవిన్యూ డిపార్టుమెంట్ వారికి ఒక యిబ్బంది ఉండవచ్చును. నేను డైరెక్టరుతో మాట్లాడినాను. భూములు అన్నీ కన్సర్‌వేటివ్ డిపార్టుమెంట్ వారి కంట్రోల్‌లో ఉన్నాయి. అందువల్ల వారి యాక్సెప్టెన్స్ కావాలన్నారు. కన్సర్‌వేటివ్ సైడ్ అంతా గవర్నమెంటే. ఈ రెన్యూ పద్ధతి రద్దుచెయ్యాలని కోరుతున్నాను. ఇక ఇళ్ళస్థలాలు సోషల్ వెల్‌ఫేర్ వారికి యిస్తున్నారు. కొన్ని వేల కుటుంబాలు పేదప్రజలు గుడిశెలు వేసుకున్నారు. వారిని తొలగించకుండా వారి విషయంలో ఒక జనరల్ ఆర్డర్ ఇష్యూ చేయాలి. అలా చేయకపోతే వారిని తొలగించే అవకాశం ఉంది. ఈనాడు భూస్వాములు బంజరు భూములను హైదరాబాదు జిల్లాలో, యిబ్రహీం పట్నములో, చిత్తూరు జిల్లాలో, కాళహస్తి తాలూకాలో, కొన్ని వేల ఎకరాలు ఆక్రమించుకున్నారు. వారిని అందునుంచి తొలగించడానికి ప్రయత్నంచేసి ల్యాండ్‌లెస్‌కు పట్టాలు యివ్వాలి. యిక మిల్క్ కార్పొరేషన్, ఈ కార్పొరేషన్ ప్రవేశ పెడుతున్నారని విన్నాము. కార్పొరేషను ఎందుకు పెడుతున్నారో తెలియదు. కార్పొరేషను పెట్టడం సరైనదికాదు అక్కడ ఉద్యోగులకు భద్రత ఏర్పడదు. జీతభత్యాలు సరిగా ఉండవు. గవర్నమెంటు కంట్రోల్ ఉండడం మంచిది. ఈ కార్పొరేషను రద్దు చేయాలనికాదు. రద్దుచేయకుండా అడ్మినిస్ట్రేషన్ మార్పుచేస్తూ కంటిన్యూ చేయాలి. మంత్రిగారు చైర్మన్‌గా ఉండినారు. అనినాకు తెలిసింది. పుడ్‌కార్పొరేషన్ జాయింట్ సెక్రటరిని మేనేజింగ్ డైరెక్టరుగా పెడుతున్నారట. పుడ్ కార్పొరేషన్‌కు, అగ్రికల్చరల్‌కి అన్నింటికీ ఆయనేఉంటే పనికి నష్టంవస్తుంది. కాబట్టి మిల్క్ కమిషనర్‌ను మేనేజింగ్ డైరెక్టరుగా వేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. సత్యనారాయణ (ఎల్లందు) :- ఈరోజు మన ఆంధ్రప్రదేశ్‌లో చాలా భీభత్సమైన కరువు ఏర్పడింది. ప్రత్యేకంగా మా ఖమ్మం జిల్లా గురించి చెప్పాలంటే 1969 తరువాత రెండు పర్యాయాలు మే లోనూ, నవంబరులోనూ తుపానులు వచ్చాయి. పునాస పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ సంవత్సరంకూడా ప్రభుత్వంవారు ఖమ్మం జిల్లాను క్షామప్రాంతంగా, కరువు ప్రాంతంగా డిక్లేర్ చేయాలని కోరుతున్నాను. ఈ విషయంలో కరువు నివారణకు 2 కోట్ల రూపాయలు కేటాయించారని చెప్పారు. చాలా సంతోషం. బియ్యం కేజి. ఒకరూపాయకు సప్లయి చేయాలని కోరుతున్నాను. యిదరోళ్ల

మరమ్మత్తు. బావుల మరమ్మత్తు మొదలైనవి తక్షణమే ప్రారంభించాలని కోరుతున్నాను. రైతాంగానికి చేయవలసిన కొన్ని పనులున్నాయి. పశుగ్రాసము లేకుండా పోయింది. ఎన్నిపనులు చేసినాకాని శిస్తు బకాయి ఉన్నప్పుడు వాటిని యిపుడు పూర్తిగా అపుచేయాలని కోరుతున్నాను. అనేక పర్యాయాలు రెవిన్యూ మంత్రిగారు పశువుల భీమాపథకం తీసుకువస్తామని చెప్పారు. యిది చేయకుండావుంటే రైతులు యింకా కష్టంలో పడుతారని అనుకుంటున్నాను. ఒక పర్మనెంటు స్టోర్సుగా దానిని చేయాలంటే. భూగర్భ

(Mr. Speaker in the Chair)

జలాన్ని పైకితీసుకవచ్చే మార్గాన్ని మనము కనిపెట్టాలి, అప్పుడు రైతులకు క్షామనివారణ చేయటానికి వీలవుతుంది. ఈవేళ ఫ్యామిన్ కోడుగాని, రెవిన్యూ కోడుగాని శిస్తురెమిషన్లు గాని ఈ కరువు కాటకాలు తీర్చడంలో కొన్ని అవాంతరాలు ఉన్నాయి. కనుక ఈ ఫ్యామిన్ కోడును, ఈ రివిన్యూ కోడును పూర్తిగా మార్పు చేయవలసిన అవసరం వున్నది. ఈ సందర్భంలో మన ముఖ్యమంత్రిగారు ఇంకా ఎక్కువ ఫండ్సు తీసుక వచ్చి ప్రజానీకానికి సహాయపడ గలుగుతారని నేను ఆశిస్తున్నాను. ఈ రివెన్యూ విషయంలో, ఈ ప్రికేరియస్ రిసోర్సెస్ ఏవైతే ఉన్నాయో, చెరువులు మొదలైనవి వాటిన్నిటిని కనిపెట్టి, వాటి క్రింద మాగాణి పైర్లకు మెట్ట శిస్తు ఇవ్వాలని మనము గత రెండు మూడు సంవత్సరముల నుంచి చెప్పుతున్నాము. కాని ఇంతవరకూ అది జరగలేదు. నేను రివెన్యూ మంత్రిగారిని కోరుతున్నాను, ఇంతవరకు ఎన్ని చెరువులు అలాగు చేశారు, ఎన్ని ఎకరాలకు మెట్ట శిస్తు ఇచ్చారు అనేది చెప్పాలని. ఇంకొకటి ఒక మంచి చేయబోయి చెడు చేస్తున్నారు. ఇటీవల రెగ్యులేషన్ 59 లో తయారు చేశారు. అది 69 లో అమలులోకి వచ్చింది. ఆ విషయం గురించి గత సమావేశములో నేను ఒక కాల్ అటెన్షన్ తెచ్చి, గవర్నరుగారికి ఒక మెమోరాండంకూడా ఇవ్వడం జరిగింది. షెడ్యూల్డు ఏరియాస్‌లో పట్టేదార్ల భూములు అమ్ముకోడానికి వీలులేదంటున్నారు. దానివలన ఆ భూములపైన అప్పులు ఇవ్వడంలేదు. నా నియోజకవర్గంలో అక్కడవున్న రైతులకు ఈరోజువరకు కూడా అప్పులు దొరకడంలేదు. ఉద్దేశం ఏమిటంటే పట్టేదారు భూములు అమ్ముకోకూడదని పెట్టారు. ఎంత అన్యాయం? అప్పులు ఇవ్వక పోతే రైతులు ఎట్లా బ్రతుకుతారు ? వెంటనే ఈ విషయంలో ప్రభుత్వము చర్య తీసుకోవాలని అన్నారు గాని ఈరోజు వరకు తీసుకోలేదు. కనుక తక్షణమే, దీనిపైన చర్య తీసుకోవలెనని కోరుతున్నాను. ఎక్కడో ఆంధ్రనుంచి వచ్చి సెటిల్ అయినటువంటి వాళ్ళ ప్రాంతము ఒకటి పూర్తిగా ఉన్నది. వారిని ఆ భూముల నుంచి తొలగించేయాలని అంటున్నారు. అలాంటిది నిజంగా జరిగితే, భయంకరమైన పరిస్థితి వచ్చే అవకాశము వున్నది. ఆవిధంగా చేయకుండా రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని చేయాలని అంటున్నాను. రిజిస్ట్రేషన్ కావలసినవి ఆటోమ్యాటిక్‌గా జమాబందిలో ఎంటర్ కావడంలేదు. మళ్ళీ ఒక అప్లికేషన్ పెట్టుకోవాలి. పైరవీచేయాలి. కనుక అలాగు కాకుండా జమాబందీలో తప్పకుండా ఎంటర్ చేయాలని కోరుతున్నాను.

రెవిన్యూ కలెక్షన్స్ ఇప్పుడు చేస్తున్న పద్ధతిలో కాకుండా, రైతాంగానికి మంచి ధరలు వచ్చిన తరువాత, ఇంకా 3, 4 నెలలు ఆగి చేయాలని, ఎప్పుడో ప్రవేశపెట్టిన ఈ బ్రిటీష్ పద్ధతిని మార్చాలని కోరుతున్నాను. కాంపెన్సేషన్ ఇచ్చే విషయంలో ఎప్పుడిదో 56 నాటి ధర ఇప్పుడు ఇస్తామంటే రైతులకు పూర్తిగా హాని చేస్తున్నది. ప్రభుత్వము అని చెప్పుతున్నాను. ఆ యాక్టు మార్చవలసి యున్నది. తరువాత అడ్మినిస్ట్రేషన్ విషయంలో కొన్ని మార్పులు తెచ్చారు. కలెక్టర్స్‌కు పవర్సు ఇవ్వడం మంచిదే. అయినప్పటికి కూడా వారు ఎం. ఎల్. ఎ. లను కన్సల్ట్‌చేసి చేయాలి. నిజంగా మా కలెక్టరు, పార్థసారధిగారు, బ్రహ్మాండంగా చేస్తున్నారని నేను హర్షిస్తున్నాను. అయితే ఒకటి చెప్పాలి. ఈరోజుకుకూడా ప్రభుత్వంలో ఎవరయినా అప్లికేషన్ ఇస్తే, ఒక రశీదు కూడా ఇవ్వరు. ఆ కన్‌సర్న్‌డ్ క్లర్కుకు 4, 5 రూపాయలు ఇచ్చుకోవాలి. అప్పుడే రశీదు ఇస్తున్నారు. లేకపోతే అప్లికేషన్ ఏమవుతుందో తెలియదు. ప్రజానీకము ఒక అప్లికేషన్ ఇచ్చినప్పుడు, దానికి రశీదు పొందడం అనేది ఒక ఫండమెంటల్ రైటుగా పరిగణించాలి. తరువాత దానికి సమాధానంకూడ ఇవ్వాలి. ఈవిధంగా ప్రభుత్వము తగిన మార్పులు తీసుకొని వస్తుందని ఆశిస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ కె. సి. శ్రీరంగయ్యచెట్టి (సింగమల) :- అధ్యక్షా, ఈ మొత్తము డిమాండ్సు అన్నీ బలపరుస్తూ కొన్ని విషయాలు మీదృష్టికి తెస్తున్నాను. మీకు తెలుసు రాయలసీమ అనాదిగా రత్నాల సీమగా ఉండినది. అటువంటిది రాళ్ళసీమగా మారి పోయింది రోజు రోజుకు. ఎప్పుడూ వర్షము లేకుండా తినడానికి తిండి లేకుండా, పశువులకు మేతలేకుండా ఉండే పరిస్థితులు ఏర్పడినాయి. కాబట్టి, తక్షణమే అక్కడ ఫ్యామిన్ రిలీఫ్ క్రింద కొంత ఫండ్సు రిలీజ్ చేసి అక్కడ కొన్ని పనులు మీద ప్రజానీకానికి కలుగజేయాలని కోరుతున్నాను. రెండవది, గత సమావేశములో రెడీమేడ్ దుస్తులమీద టాక్సు వేసే విషయం గురించి చెప్పాను. సెంట్రల్ గవర్నమెంటువారు ఇటీవల ఈ రెడీమేడ్ దుస్తులమీద పన్ను లేకుండా చేశారు. అదేవిధంగా ఈ స్టేట్ గవర్నమెంటు కూడా వీటిమీద పన్ను తొలగించాలని కోరుతున్నాను. ఏదో 3 అంగుళాలు, 9 అంగుళాలు పేలికతో తయారుచేసిన ఈ దుస్తులమీద కూడా పన్ను వేయడం చాలా ఘోరము. తరువాత రెవెన్యూ డిపార్టుమెంటులో బీదలకు పట్టాలు యిచ్చారు. కాని ఏమి లాభము ? భూస్వాముల చేతిలోనే భూములు నిలిచిపోయినాయి, పట్టాలు కాగితాలు మాత్రము వీరి పేరుతో వున్నాయి. పట్టాలు ఇచ్చేటప్పుడు, ఆ భూమి ఎవరి స్వాధీనములో ఉన్నదో వారినుంచి అది తొలగించిన తరువాతనే పేదవారికి పట్టా ఇచ్చినప్పుడే వారు దానిని వుపయోగించుకో గలుగుతారు, దానివలన లాభము పొందగలుగుతారు. లేకపోతే బీదవాళ్ళకు అన్యాయము అవుతుంది. ఏదో ఎం. ఎల్. ఎ. లు చెబితే గవర్నమెంటు పట్టా ఇవ్వవచ్చు, కాని అక్కడ చూస్తే భూమి వారి చేతికిరాదు. అటువంటి పరిస్థితులు చాలా ఉన్నాయి. కనుక అటువంటి ఇబ్బందులు తొలగించాలని

మనవిచేస్తున్నాను. తరువాత ఇప్పుడు కరువు పరిస్థితులు ఏర్పడినాయి. ఇంతవరకు వర్షాలు లేవు. నిన్న మా ప్రాంతమువాళ్ళు చాలామంది రిప్రజెంటేషన్ ఇచ్చారు. మరి ఇటువంటి టైములో బకాయీలు, లాండ్ రెవెన్యూ వసూలు చేయమని అన్నారు. మంత్రిగారు ఈ విషయం గుర్తించి చెప్పుతూ అవి వచ్చే వరకు వసూలు చేయండి. బలవంతం చేయవద్దు. అంటున్నారు. అది సాధ్యంకాదు, ఆవిధంగా జరగదు. వసూలు చేయమంటే తప్పకుండా బలవంతంగా వసూలు చేయడం జరుగుతుంది. ఇవ్వక పోతే దౌర్జన్యంగా వసూలు చేస్తారు కరణాలు గాని మరొకరుగాని. ఒక ఇన్సిడెంటు చెప్పుతాను. పెద్దఊరు అనే గ్రామంలో ఒకతనిని శిస్తు బకాయీ ఇమ్మని అడిగితే రేపురండి అన్నంత మాత్రాన అది కాదని దౌర్జన్యంగా అతని పశువులను స్వాధీనం చేసుకొన్నారు. అటువంటి ఘోర కృత్యాలు ఎన్నో జరుగుతున్నాయి. అది రైతులకు ఎంత అవమానకరమో ఆలోచించండి. కనుక ఈ ల్యాండ్ రివెన్యూ వసూళ్ళు నిలుపుదల చేయాలని, అవి మాఫీ చేయాలని కోరుతున్నాను.

శ్రీ జిన్న మల్లారెడ్డి, (పెద్దపల్లి) :- అధ్యక్షా,ఈ రివిన్యూ డిమాండు చాలా ముఖ్యమైనటువంటిది. లాండ్ రివిన్యూ ద్వారాగాని, ఎక్సైజ్ ద్వారాగాని, రిజిస్ట్రేషన్ ద్వారాగాని, సేల్సుటాక్సుద్వారాగాని వచ్చేటటువంటి పన్నులు అనేకము ఈ డిమాండుకు సంబంధించినటువంటివి. ఇవన్నీ ఈ రివిన్యూ అడ్మినిస్ట్రేషన్ క్రింద నడుస్తున్నవనే విషయము మనకు తెలుసు. ఈ రివిన్యూ శాఖలో రివిన్యూబోర్డు అనేది చాలాకాలంగా ఉంటున్నది. ఇది కలెక్టరుకు, ప్రభుత్వమునకు మధ్య ఉంటున్నది. దానికి ఎగ్జిక్యూటివ్ ఫంక్షన్సు, స్టాట్యుటరీ ఫంక్షన్సు, ఉన్నాయి. అంతే కాకుండా, ప్రభుత్వము ప్రత్యేకంగా డెలిగేట్ చేసినటువంటి బోర్డ్సు కూడా ఉన్నాయి. మరి ఈ సంస్థ ఏమి చేస్తుందంటే ప్రభుత్వము మధ్యను, గ్రామ పరిపాలన మధ్యను, జిల్లా పరిపాలన మధ్యను ఇది ప్రతిబంధకముగా ఉంటున్నది. మరిమొదట ఏ ఉద్దేశముతో అయితే ఈ రివిన్యూ బోర్డు పనికివస్తుందని, మనకు సహాయంగా ఉంటుందని అనుకొన్నామో ఆ విధంగా ఇది సహాయంగా ఉండలేదు. కనుక దీనిని రద్దుచేయవలెనని అనేకసార్లు అనేకమంది గౌరవ సభ్యులు ప్రతిపాదనలు చేశారు. అడ్మినిస్ట్రేషన్ రిఫారమ్స్ కమిటీకూడా ప్రత్యేకంగా ఈ రివిన్యూ బోర్డును రద్దుపరచాలని అన్నారు. కనుక ఇప్పటికైనా ఈ ప్రపోజలును పరిశీలించి రివిన్యూ బోర్డును అబాలిష్ చేయాలని మనవి చేస్తున్నాను. తరువాత డ్రాట్ కండిషన్స్ గురించి, అడ్వర్స్ సీజన్ గురించి చెప్పవలసి వచ్చినప్పుడు, ఇది ఒక్క సంవత్సరము జరిగేది కాదు. ప్రతి సంవత్సరమూ మనము ఈ పరిస్థితులను చూస్తున్నాము. 8, 10 సంవత్సరముల నుంచి వరుసగా ఈ పరిస్థితులనే చూస్తున్నాము. 64-65 సంవత్సరము కొంత వార్మర్ సంవత్సరముగా మనకు కన్పడుతున్నది. 65-66 కు వస్తే 20 జిల్లాలలో 16 జిల్లాలు అఫెక్టు అయినట్లు, నేటి వనరులులేక, అన్ టైమ్‌లో రెయిన్సువలన అనేది మనకు తెలుసును.

1966-67 లో డ్రాట్ కండిషన్స్‌వల్ల 6 జిల్లాలు చాలా దెబ్బతిన్నది. 67-68లో 11 జిల్లాలు ఎఫెక్ట్ అయినవి. 68-69 వరస్ట్ ఇయర్. తుఫాన్ వరదలు పరిస్థితులు ఉన్నవి. 1960 లో ఫ్లడ్స్. ఈ విధంగా వరుసగా ఐదారు సంవత్సరాలనుంచి కరువు ఉన్నది. ఈ కరువు ప్రభావం గమనించాలి. నాలుగైదు ఏండ్లనుంచి వరుసగా కరువు వచ్చి రైతాంగాన్ని పీల్చి పిప్పి చేసినది. ఈ నాడు కరువు భీభత్సాన్ని కలుగ జేస్తున్నది. ఆందోళన కలుగజేస్తున్నది. ఇవాళ రాష్ట్రంలో ఎక్కడా వర్షంలేదు. పైరు లన్నీ మాడిపోయాయి. బావులన్నీ ఎండిపోయాయి. పశువులకు మేత కరువైంది. తిండిగింజల ధరలు పెరిగాయి. దీని ఎఫెక్ట్ వచ్చేసంవత్సరం ప్రత్యేకంగా పడుతుంది. గత సంవత్సరం ఎఫెక్టు ఈ సంవత్సరం పడుతున్నది, ఈ సంవత్సరం ఎఫెక్టు రానున్న సంవత్సరం పడుతుంది. రిలీఫ్ మెజర్స్‌కొరకు 2 కోట్ల రూపాయలు కలెక్టర్‌కు అంద జేశామని మంత్రిగారు చెప్పారు. ఇంతపెద్ద కరువులో ఈ 2 కోట్ల రూ. లు ఏమి సరి పోతాయి? మనకు ఎపుడూ కరువు వస్తున్నది. డ్రాట్ వస్తున్నవి. ఫడ్స్ వస్తున్నవి. ఇది ప్రతి సంవత్సరం జరుగుతున్న విషయము. కాబట్టి ప్రభుత్వం దానికొరకు కొన్ని కోట్ల రూ.లు అదనంగా కలెక్టర్ స్వాధీనంలోపెట్టి ఎప్పటికప్పుడు రిలీఫ్ మెజర్స్ తీసుకోకపోతే లాభంలేదు. ఈ రెండు కోట్లు పంచినంత మాత్రమున సరిపోదు. వ్యవసాయ కూలీ లకు పనిలేదు. రైతులకుకూడా పనిలేకుండా పోతున్నది. రైతులు వ్యవసాయ కూలీలు పట్టణాలకు తరలిపోయే పరిస్థితి వచ్చింది. వారికి రిలీఫ్ మెజర్స్ ఏమి తీసుకొంటు న్నారో తెలియదు. వెంటనే రైతులకు, రైతు కూలీలకు పనులు కల్పించాలి. బావులలో నీరు ఎండిపోయింది. వాటికి పూడికలు తీయించటమో, నవులు త్రవ్వుకోటానికి డబ్బు ఇవ్వటమో ప్రభుత్వం వెంటనే చేయాలి. ఆహారపదార్థాలు సప్లయ్ చేయటం చాలా అవసరము. పూర్వం కొన్నిప్రాంతాలలో కరువు వస్తే - ఆ కొన్నిచోట్ల ఫెయిర్ ప్రెయిస్ షాప్స్ పెడితే సరిపోయేది. ఇపుడు రాష్ట్రమంతటా కరువు వచ్చినపుడు ప్రతి మూలమూల ఫెయిర్ షాప్స్ పెట్టవలసిన సమయం వచ్చింది. ఫెయిర్ ప్రెయిస్ షాప్స్ ఎక్కడ అవసరం ఉంటే అక్కడ పెడతామని మంత్రిగారు తమ రిపోర్టులో చెప్పారు. ఎక్కడ అవసరము అనేదానికి - ఎట్లా అయినా నిర్వచనం చెప్పవచ్చును. ఈ నాటి పరిస్థితి బట్టి చూస్తే ప్రతి ఫిర్కాలో ఫెయిర్ ప్రెయిస్ షాప్స్ పెట్టవలసిన పరిస్థితి ఉన్న దని మనవి చేస్తున్నాను. పశువులకు మేత పూర్తిగా లేదు. మేత కరువు అయింది. పశువులు చచ్చిపోతాయేమోనని భయం ఉంది, గడ్డి లేదు, నేల మాడిపోయింది, నిలవ ఉన్న మేతకూడా ఖతమ్ అయింది, ఇటువంటి సమయంలో అక్కరకు రావటానికి ఫాడర్ బ్యాంకు పెట్టాలని మనవి చేస్తున్నాను. ఫాడర్ బ్యాంక్స్ కరువు దినాలలో పనికివచ్చేటట్లు పెడితే బాగుంటుంది. రాజస్థాన్‌లో అటువంటి బ్యాంకు ఉన్నదని చెబు తున్నారు. కరువులేని సమయాలలో బాగా పశువుల మేత గడ్డి దొరుకుతుంది కాబట్టి అవంతా కలెక్టు చేసి ఫాడర్ బ్యాంకు ఎందుకు పెట్టకూడదని అడుగుతున్నాను. డిస్ట్రిక్ట్ తక్కావిలోన్స్ వెంటనే విడుదల చేయాలి. సెస్సు ల్యాండ్ రెవిన్యూ కలెక్షన్

వాయిదా వేయాలి. రైతులనుంచి ఎలక్ట్రిసిటీ చార్జెస్ బిల్స్ద్వారా ఏవైతే వసూలు చేస్తున్నారో దానిని వాయిదా వేయాలి. విత్తనాలు అయిపోయాయి. మిగిలిన గింజలు తింటున్నారు. తిండిగింజలు సప్లయి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. కొత్తగూడెంనుంచి ఒకవార్త వచ్చింది. తిండిలేక ఇద్దరు మనుషులు చనిపోయారని వార్త వచ్చింది. ప్రభుత్వం పరిస్థితులు వాచ్ చేస్తూ ఎప్పటికప్పుడు రిపోర్టులు తెప్పించుకోవాలి. ఈ కరువు పరిస్థితినుంచి ప్రజలను కాపాడాలని కోరుతున్నాను. రాష్ట్రంలో డబ్బులేదని ప్రభుత్వం చెప్పవచ్చును. రాష్ట్రంలో డబ్బు లేదనే విషయం నాకు తెలుసును, ఇటువంటి సందర్భంలో మన రాష్ట్రాన్ని సెంట్రల్ గవర్నమెంట్ ఆదుకోవాలి. సెంట్రల్ గవర్నమెంట్ను మనకు 10 కోట్లు సహాయం చేయవలసినదిగా మనం కోరినట్లు నిన్న ముఖ్యమంత్రిగారు భువనగిరిలో చెప్పారు. వారు కోరటముతో సరిపోదు. మనలను ఎక్కువగా ఇటువంటి సమయంలో ఆదుకోవడానికి సెంట్రల్ గవర్నమెంట్ నుంచి తప్పనిసరిగా యీ 10 కోట్ల కంటె ఇంకా ఎక్కువడబ్బు తీసుకురావాలి. సెంట్రల్ గవర్నమెంట్పై వత్తిడి చేయాలి. ఇక్కడ కరువు ఎట్లా ఉంది అన్నది ఒక టీమ్వచ్చి చూచి వెడతావన్నారు. ప్రతి సంవత్సరం యీ టీమ్ ఒకటి రావటం 10, 20 రోజులు ఇక్కడ తిరగటం, తర్వాత వారు వెళ్ళి ఎప్పుడో సహాయం పంపటం జరుగుతూ ఉంటుంది. మన ప్రభుత్వం ఇక్కడి పరిస్థితులు వెంటనే కేంద్రప్రభుత్వానికి చెప్పి డబ్బు తెప్పించాలి. ఏదో టీమ్ రావటం. ఎగ్జామిన్ చేయటం వెళ్ళటం సహాయం చేయటం -అన్నది - దీనికి చాలా టైం పడుతుంది. అవసరమైన సమయానికి సహాయం అందకుండా పోతుందని మనవి చేస్తున్నాను. లాండ్ రిఫారమ్స్ మెజర్స్ క్రింద రికార్డ్ ఆఫ్ రైట్స్ ప్రవేశ పెడుతున్నారు. అవి ఆంధ్రాలో ఆలస్యంగా తీసుకు వస్తున్నారు. తెలంగాణాలో ఇదివరకే తీసుకువచ్చినా, ఆ రికార్డ్ ఆఫ్ రైట్స్ సక్రమంగా అమలు చేయలేదు. ఇదివరకు ల్యాండ్ రెవిన్యూ ఎన్హాన్స్మెంట్ చట్టం చేసినపుడు - 10 రూ. ల వరకు డ్రైలాండ్ రెవిన్యూ మాఫీ చేయడం జరిగింది. రికార్డ్ ఆఫ్ రైట్స్ సరిగా వ్రాయనందున ఎవరికి మాఫీ దొరకలేదు. ఆ భూమి తాత పేరునో, ముత్తాత పేరునో ఉంటే - వారు వేరుపడినప్పటికీ - వేరే వారిపేరు వ్రాయనందున యీ 10 రూ. ల శిస్తు మాఫీ వారికి దొరకలేదు. ప్రభుత్వంయొక్క ఉద్దేశ్యమే నశించిపోయింది. లాభం లేకుండా పోయింది. తెలంగాణాలో ఇప్పుడు రికార్డ్ ఆఫ్ రైట్స్ చేసుకోవచ్చునుకదా అని అంటున్నారు. తహశీల్దార్స్కు, రెవిన్యూ ఇన్స్పెక్టర్స్కు ఎగ్జిక్యూటివ్ ఇన్స్ట్రిక్షన్స్ ఇచ్చి వారు ప్రతి గ్రామం తిరిగి ఈ కార్యక్రమం పూర్తిచేయాలని చెప్పాలి. ఆంధ్ర తెలంగాణాలో ఇది సక్రమంగా జరగకపోతే ప్రభుత్వ ఉద్దేశ్యమే చెడిపోతుందని చెబుతున్నాను. ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ లాండ్స్ సీలింగ్ - అమెండ్మెంట్ యాక్టు- తెచ్చారు. చాలా మంచి పనిచేశారు. ఇది ఒక ప్రోగ్రెసివ్ మెజర్ అని అనాలి. తద్వారా వచ్చే అదనపు భూమిని ప్రభుత్వం తీసుకొని పేదవారికి భూమిలేనివారికి పంచాలి. తెలంగాణాలో 1950 లో టెనెన్సీయాక్టు మనం పాస్ చేశాము. అందులోని ప్రొవిజన్స్

ఆంధ్రప్రాంతంలో యీ నాటివరకు ఎందుకు వర్తింపచేయటంలేదో అర్థం కావటంలేదు. అది ప్రోగ్రసీవ్ యాక్టు అని చెబుతారు గాని అది ఆంధ్రకు ఎందుకు వర్తింపచేయరో తెలియదు. తక్షణమే యీ చట్టం ఆంధ్ర ప్రాంతానికికూడా వర్తింపజేస్తే అక్కడకూడా కొంతవరకు లాండ్ రిఫారమ్స్ తెచ్చినట్లు అవుతుంది. ఒకే రాష్ట్రంలో ఒక ప్రాంతంలో ఒక చట్టం, ఇంకో ప్రాంతంలో ఇంకొకటి యీ విధమైన డిస్క్రిమినేషన్ లేకుండా ఉండాలని కోరుతున్నాను. రాష్ట్రంలో రెండు ప్రాంతాలు ఒకటే తీరుగా వుండాలి. రిఫారమ్స్ రాష్ట్రమంతటా ఒకే తీరుగా వుండాలి, లాండ్ రిఫారమ్స్ మెజర్స్‌కు ప్లానింగ్ కమిషన్ వారు కొన్ని సూచనలు చేశారు. 10 ఎకరాలనుంచి 18 ఎకరాలు స్టాండర్డ్ ఎకరాలని - రెండు పంటలు పండే పొలము, 50, 60 ఎకరాలు ఖుష్కీ భూమి ఉండాలని అంటున్నారు. ఇది ప్రోగ్రసివ్ మెజర్ కావచ్చును. నేను రైతు దృష్టితో ఆలోచిస్తున్నాను. శాసనంద్వారా రైతు ధగ్గరనుంచి భూమి గుంజుకోవాలనే నినాదం ఉంది. లాండ్ రిఫారమ్స్ నినాదంపేర లెక్కలు లేకుండ రైతులనుంచి భూమి గింజుకోవాలని అనేవాడను కాదు నేను. వారు ఎట్లా బ్రతకాలి. వారి ఫ్యామిలి ఎట్లా బ్రతకాలి? వారి తర్వాత జనరేషన్‌వారు ఎట్లా బ్రతకాలి? - అన్నది ఇతర ఆదాయాలు వచ్చిన వారితో సరిపోల్చిచూసి ఆ ప్రకారం చేయాలి. అంతేగాని లాండ్ రిఫారమ్స్ నినాదంపేర రైతులనుంచి భూమి తీసుకొనే పద్ధతి ఉండకూడదు. మన దేశంలో ప్రజలకు లాండ్‌యే దిక్కు. వేరే దిక్కు లేదు, పరిశ్రమలు లేవు. జనాభా పెరుగుతున్నది. పెరుగుతున్న జనాభాకు తగినంత దేశంలో తిండిగింజలు లేవు. ప్రతి వారు భూమివైపు చూస్తున్నారు. ఇట్లా రైతునుంచి భూమి గుంజుకు పోతే తర్వాత రైతు కుటుంబానికి భూమి మిగిలే పరిస్థితి లేకుండా పోతుంది. ఒక పద్దతి ప్రకారం రిఫారమ్స్ రావాలి. నిన్ననే ముఖ్యమంత్రిగారు ఒక కమిటి వేసినారు. ప్రతి ఎకరాకు ఎంత ఈల్డ్ వస్తుంది. ఏ రకం భూమిలో ఎంతపంట పండుతుంది ఆ పంటలన్నీ చూసి సమగ్రమైన రిపోర్ట్ తయారు చేయమన్నారు. ఆ రిపోర్టును పరిశీలించిన తరువాత 1972లో లాండ్ రిఫారమ్స్ తప్పకుండా మరొకసారి వస్తాయని నేను అనుకుంటున్నాను. నేను చెప్పిన సూచనలన్నీ దృష్టిలో పెట్టుకొని రిఫారమ్స్ చేయాలని మనవిచేస్తున్నాను. జమాబంది సిస్టమ్ చాలమంచిది. ఇంకా పటిష్ఠం చేయాలి అంటున్నాను. తెలంగాణాలో ఫిర్కావారి జమాబంది యింతవరకు ఉండేది. కొన్నాళ్ళవరకు అది ఆపేసినారు. మళ్ళీ యిప్పుడు ఫిర్కావారి జమాబంది కొరకు యిన్‌స్ట్రక్షన్‌ని యిచ్చినాము అని చెపుతున్నారు. ఫిర్కావారీ జమాబంది తెలంగాణాలోనే కాకుండా ఆంధ్రకుకూడ వర్తింపచేస్తాము అన్నారు. చాలామంచిది. జమాబందికి పోయేటటువంటి ఆఫీసర్స్ ఫిర్కాలో 15 రోజులు తిరిగినప్పుడు వారి ఖర్చులన్నీ ఎక్కడ నుంచి వెళ్ళదీస్తారని ఆలోచించుకోవాలి. మళ్ళీ వెనకటి పద్దతే వస్తుందా అని నాకు భయం అవుతున్నది. చిల్లరవాళ్ళ దగ్గరనుంచి వెట్టిచాకిరి, కోళ్ళు గొర్రెలు వీటిద్వారా కనుక జమాబంది జరిగితే యిబ్బంది చేసినవాళ్ళం అవుతాము. సహాయం చేసేబదులు యిబ్బందిచేసిన వాళ్ళం అవుతాము. కాబట్టి యిది దృష్టిలో పెట్టుకోవాలి. జమాబంది

ప్రాముఖ్యత యున్నది. పటిష్ఠం కావాలని కోరేటప్పుడు - ఆ ఆఫీసర్స్ ఫిర్కాకువచ్చి కూర్చొన్న తరువాత అవుతుంది అనుకోవడం పొరపాటు. జమాబందికి మొదటే ఒక ఖోగట్టా తయారు అవుతుంది. గ్రామంలో ఎంతభూమి యున్నది. ఏ సోర్సులో అవి పండుతున్నది. అన్‌ఆథరైజ్‌డ్ కల్టివేషన్ ఎంత ? ఏ సోర్స్ ఎన్నిదినాలు పారుతుంటవి భూముల లెక్కలు నీటిపారుదల లెక్కలు, రెమిషన్ లెక్కలు, సక్సెషన్, హోల్డింగ్ మార్పులు వగైరా జమాబంది చేయడానికి పూర్వం ఈ ఖోగట్టా సంవత్సరం అంతా తాసిల్దారుల ద్వారా, ఆర్. డి. ఒ. ల ద్వారా సేకరించనిది కేవలం జమాబంది నినాదం పేరిట జమాబంది బాగా జరిగిపోతుంది, జమాబంది ఉద్దేశ్యం పూర్తి అవుతుంది అనుకుంటే అది సరిపోదని మనవిచేస్తున్నాను. పట్టేదారుల పాస్‌బుక్స్ చాలా మంచిపద్ధతి. లక్షలకొలది బుక్స్ తయారుచేయవలసియున్నది. బుక్స్ తయారు చేసి రైతుకు అందజేయడమేనా ? పట్వారి కరణం, మాలీపటేల్ ఎవరైతే అధికారి ఉన్నాడో అతడు సరిగా నింపుతాడా లేదా ? ఇప్పుడు ఏమి ప్రాక్టీస్ ఉన్నదనేది మొదలు తెలుసుకోవాలి. స్లిప్స్‌మీద యిస్తారు కొందరికి. రసీదులు యివ్వరు. ఈ పరిస్థితి ఉన్నప్పుడు పాస్‌బుక్స్ వారికి అందజేసిన తరువాత ఆ పాస్‌బుక్స్ నింపకపోతే పాస్‌బుక్స్ పెట్టినాము అనుకొని సంతోషపడితే. యిది ఒక రిఫారమ్ అనుకుంటే సరిపోదని మనవి చేస్తున్నాను. వారికి యిన్‌స్ట్రక్షన్స్ యివ్వాలి. ప్రతి సంవత్సరం తాసిల్దారు, ఆర్. డి. ఒ. వారి పరిధిలో ఉన్నటువంటి 15 గ్రామాలు అయినా ఒకరొకరు తీసుకొని ప్రతి రైతుకు పాస్‌బుక్ అందుతున్నదా రసీదులు యిస్తున్నారా లేదా, సక్రమంగా పటేల్ పట్వారీలు ఏమిచేస్తున్నారని అజమాయిషి చేసినప్పుడు యిది ఏమైనా జరుగుతుందిగాని అజమాయిషి లేక పాస్‌బుక్స్ వగైరా ఎన్నిపెట్టినా లాభంలేదని మనవిచేస్తున్నాను. డబ్బు తీసుకొన్నప్పుడు రసీదు యివ్వాలి, పాస్‌బుక్కులో వ్రాయాలి, రసీదులు యివ్వక పోతే వారి పర్యవేక్షణలో లేలితే పటేల్ పట్వారీని దండించేటటువంటి యిన్‌స్ట్రక్షన్స్ ఉన్నప్పుడే యిది ఏమైనా జరుగుతుందిగాని యిది కేవలం సంతోషపడేటటువంటి విషయం కాదని మనవిచేస్తున్నాను. పైలట్ ప్రోగ్రామ్ ఒకటి ఏర్పాటు చేసినారు. కాని అందులో పని చాలతక్కువ జరిగింది. అందులో ఏమి జరిగిందో మినిష్టర్‌గారు చెప్పనే లేదు. వదలిపెట్టారు, వ్రాసినారు వదలిపెట్టారు. 1970 జులైలో గవర్నమెంటు డిసైడ్ చేసినది. ఎన్నాళ్ళవరకు ఈ కార్యక్రమం తీసుకుపోతారు. ఇది ఎన్నడు అమలులోకి వస్తుందని తెలపలేనటువంటి పరిస్థితి యున్నది రీసర్వే ఆఫ్ తెలంగాణ కొన్ని చేయించారు. మళ్ళీ మేముచెపితే ఆపినారు. చాలా సంతోషం. చేసిన దానిలో చాలాఅన్యాయం జరిగింది. అరిష్టాలు జరిగినాయి. లంచాలు తీసుకొన్నారు. ఒక రైతుకు యింకోరైతుకు తగవుపెట్టినారు. ఇప్పటికికూడ వారు తలల పగలకొట్టుకుంటూ ఉన్నారు. అంతేకాదు. బంచరాయి భూములు. పోరంబోకు భూములుకూడ పట్టాలు మీకు యిప్పిస్తాము మాకు అధికారం ఉన్నదని సర్వేయర్స్ లక్షలకొలది గడించి వారికి ఏదో చెప్పిపోయినారు. వారు మాయం అయిపోయినారు. వారికి అక్కడ మిగిలేది ఏమిలేదు. డబ్బుపోయింది. ఈ విధంగా తెలంగాణ రిసర్వే జరిగిపోయింది. ఇవన్నీ మా దృష్టికి వచ్చిన తరువాతనే

ఈ సభలో మనవిచేస్తే మంత్రిగారు దానిని అపివేసినారు. ఆ డబ్బు కొందరిదగ్గర వసూలు చేస్తున్నారు. కొందరి దగ్గర వసూలు చేయడంలేదు. వసూలుచేసిన డబ్బు వారికి యివ్వాలి అని చెవుతున్నాను. వతందారి సిస్టమ్ చాల ముఖ్యమైనటువంటి విషయం. వతందారీ సిష్టమ్ ఆంధ్రలోగాని, తెలంగాణలోగాని ఫ్యూడల్ సిష్టమ్ అన్నాము. కాదు. మంచి సిష్టమే, గ్రామం పరిపాలన కొరకు ఈ అంగం ఉండాలి అనేది మరి యొకసారి అనుకొన్నాము. కాని యిందులో పేచీలు వచ్చినాయి. నేను అయితే ఈసిష్టమ్ పోవాలి అని కోరేవాడిని. Vatanderi system should be abolished. ఇది ఫ్యూడల్ సిస్టమ్ మనదేశంలో ఉండకూడదు అనుకొన్నాము. అయితే యిప్పుడు కొన్ని చిక్కులు వచ్చినాయి. తెలంగాణలో ఈ వతందారీ- విలేజ్ ఆఫీసర్స్ ప్రాపర్టీ అన్నారు. ఆంధ్రలో గవర్నమెంట్ ఎంప్లాయీ అన్నారు, గవర్నమెంట్ ఎంప్లాయీ అన్నప్పుడు దానికి సక్సెషన్ జరగదు, ఇక్కడ ప్రాపర్టి అన్నప్పుడు వారసత్వం దొరుకుతుంది, వంశపారంపర్యంలోకి పోతుంది. మన హైకోర్టు తెలంగాణ గురించి ఈ విధంగా చెప్పినది, సుప్రీమ్‌కోర్టు జనరల్‌గా సర్వీస్ అని ఎంప్లాయిమెంట్ అని ఆంధ్రలో కొట్టేసినప్పుడు యిక్కడగాని, అక్కడగాని వారు అయోమయ పరిస్థితిలో పడిపోయినారు. ఈ వతన్‌లు ఉంటావా, పోతవా, ఏమి జరుగుతుంది, దానిని గురించి ప్రభుత్వం ఏమిచర్య తీసుకుంటున్నదని అప్పుడప్పుడు ప్రశ్నల సమయంలో వచ్చినప్పుడు మేము చర్యతీసుకుంటాము అని అంటున్నారు. అయితే నేను ప్రభుత్వానికి సూచించేది ఏమంటే - వీరు సుప్రీమ్ కోర్టుకు వెళ్ళాలి స్టే అయినా తేవాలి. లేకుంటే లీగల్‌గా అక్ష్యయిన్ తీసుకొని ఏదో ఒకటి చేసేయాలి. కాని ఈ అనిర్ణయ పరిస్థితిలో ఉంచకూడదని మనవిచేస్తున్నాను. ఈ సిస్టమ్ తప్పకుండా పోవాలి. సేల్‌టాక్స్‌ద్వారా ఆనేకకోట్ల డబ్బు మనకు రావలసియున్నది. సెంట్రల్ గవర్నమెంట్‌లో కూడ నేను చూసినాను. ఢిల్లీలో సామాను కొనుక్కుంటే కొందరికి సేల్స్‌టాక్స్ వేయరు, రసీదు యివ్వరు, మన రాష్ట్రంలో అయితే మామూళ్ళ క్రింద యివి పోతున్నాయి, సేల్స్ టాక్స్ అంటే మామూలు, మామూలు అంటే సేల్స్‌టాక్స్ డబ్బు మనకు రాకపోవడం. రెవిన్యూబోర్డు పెట్టినాము, వారు సూపర్ వైజ్ చేయాలి, మనకు సలహాలు యివ్వాలి. ఈ టాక్సెస్ ఎట్లావస్తాయి, ఎట్లా రాబట్టాలి ? ఆర్థిక వనరులు ఎట్లాపెంచాలి. ఆఉద్దేశ్యంతోనే రెవెన్యూబోర్డు ఒకటి స్థాపించుకొన్నాము కాని ఈ రెవెన్యూబోర్డు ఏమిచేస్తున్నదో అర్థంకావటంలేదు. లంచాలు విపరీతంగా పెరిగిపోయి. సేల్స్‌టాక్స్ రాకపోతే రాష్ట్ర ఎస్టాబ్లిష్‌మెంట్ ఎట్లా కాపాడుతాము ఆనేభయం వేస్తూఉన్నది. పాడిపరిశ్రమల గురించి ఒకమాట చెప్పాలి. కార్పొరేషన్ ఒకటి ఏర్పాటుచేస్తాము అన్నారు. కార్పొరేషన్‌ద్వారా పాడిపరిశ్రమలు జరిగిపోతే కమర్షియల్ వ్యవహార అయిపోతుందనే భయం కలుగుతోంది. మనం నూతనంగా ఉన్నాము. ఇప్పుడిప్పుడే పరిశ్రమలలో జోక్యం కలుగచేసుకుంటున్నాము. రైతులకు కార్పొరేషన్ ద్వారా లాభం అవుతుందా, నష్టం అవుతుందా అని నాకు అనుమానం ఉన్నది. దానిని గురించి ప్రభుత్వం గట్టిగా ఆలోచించాలి.

ఈ మామూళ్ళు, సాదరులు సనాతన కాలంనుంచి వస్తున్నాయి. మనకు స్వతంత్రం సిద్ధించి 25 ఏండ్లు అయినప్పటికి యిప్పటికికూడ ఫ్యూడల్ సిస్టమ్‌పోలేదు. మామూలు సాదరుద్వారావచ్చే రూపాయలు. ఆ విధంగా మనకు కళంకం కనబడుతున్నది. ఈ సందర్భంలో కీ. శే. సురవరం ప్రతాపరెడ్డిగారు వ్రాసినపుస్తకం నాకు జ్ఞాపకం వస్తున్నది. వారు మొగలాయి కథలు అని ఒక పుస్తకం వ్రాశారు. అందులో ఒకటి గ్యారాకద్దు - బారా కొత్వాల్ - అంటే పదకొండు అనప బకాయలు, పన్నెండుగురు కొత్వాలులు అని, అంటే వసూలు చేసేవారు ఒక బీదరైతు గొంగడిలో అనప బకాయలు పెట్టుకొని యింకో గ్రామానికి అమ్ముకోడానికి వెళ్ళాడు. అక్కడ సాదర్లు వసూలు చేసేవారు వున్నారు.ముగ్గురు వతన్‌దార్లు, ముగ్గురు అసల్‌దారులు వారిగుమస్తాలు ఆ నలుగురు సుంకరి వాళ్ళు- సేత్ సింధీలు అంటారు-ఒక నీరడి, ఒకతలారి, మొత్తం పన్నెండు మంది. అయితే యీ నీరడికి ఒక అనపబకాయ తక్కువ వచ్చింది. ఆ రైతు అమ్ముకోడానికి తీసుకు వచ్చింది పదకొండు అనపబకాయలే. వీరికి పదకొండూ ఇచ్చేయగా యింకా ఒకటి తక్కువైంది, పన్నెండుమంది వసూలు చేసే వారువున్నారు. అప్పుడు నేనేమిచేయాలి, ఏమిటి చేయాలి అని అతను ఏమితోచక అనుకుంటూ వుంటే, ఆ ప్రక్కనేవున్న పెద్దమనిషి ఏమిచెప్పాడంటే - నీ గొంగడి కుదువబెట్టు, రేపు ఒక అనబకాయ తీసుకొచ్చి, అది యిచ్చి. నీ గొంగడి తీసుకుపో అన్నాడు. అతను తెల్లవారి అనప బకాయ తీసుకువచ్చి యిచ్చి, గొంగడి తీసుకుపోయాడు. ఈ విధంగా అభివృద్ధిచెందిన యీ ఫ్యూడల్ సిస్టమ్‌ను యిప్పుడు నిరోధించాలంటే రెవిన్యూ అడ్మినిస్ట్రేషన్‌లో నేను యింతకుముందు చెప్పినట్లు, అవన్నీ అమలుజరిపి, తద్వారా నిర్మూలింపబడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- అధ్యక్షా, ఒక విషయం. ఉదయం ఎడ్యుకేషన్ మినిష్టరుగారు ఎడ్యుకేషన్ పాలసీపై 'పేపరు' పెడతామన్నారు. ఇప్పుడు పత్రికలలో పడింది. మాకు యివ్వలేదు. నేను ప్రెవిలేజ్ మోషన్ రెయిజ్ చేస్తున్నాను.

Mr. Speaker :- You can raise it tomorrow.

శ్రీ పి. తిమ్మారెడ్డి :- అధ్యక్షా, దాదాపు ఏడుగంటలదాకా గౌరవసభ్యులు తమ అనుభవాలను, సూచనలను అందజేశారు. చాలాసంతోషం. వారుచెప్పిన సూచనలలో కొన్ని చాలా మంచివి వున్నాయి. వాటిని ఎంతవరకూ ఆచరణలో పెట్టడానికి ప్రభుత్వం ఉపయోగించుకుంటుందో చూద్దాం.

రెండవది:- చేసిన సూచనలకుగాని, ఏమిచేస్తున్నారు? అని అడిగినవానికి వివరంగా ప్రతిదానికి జవాబుగా జవాబు చెప్పడానికి పూర్తిగా వ్యవధిచాలదేమో అనిపిస్తున్నది. అధ్యక్షా ఎవరు చెప్పినప్పటికి, 90 పర్సెంట్ ఆఫ్‌దిటైమ్ వారు సీజనల్ కండిషన్స్‌కు డివోట్ చేశారు. ఒకమాట నాకు అపీల్ అయిందినాకు, రాజేశ్వరరావుగారు చెప్పింది. ఈకాపవ పళ ఎందుకువున్నది యిప్పుడు, యీ సమయంలో, జిల్లాలలో వుంటి, ప్రజలకు సంబం

డించిన పనులు చూస్తే బాగుండేదేమో అన్నారు. నిజమే, ఇప్పుడు పరిస్థితులు అంత తీవ్రంగా వున్నాయి. నిన్న నేను, కొంతమంది ఎం. ఎల్. ఏస్, బోర్డు మెంబర్ విఠల్ రావుగారు అంతా నల్గొండజిల్లాకు పోయినాము. నిన్న సాయంత్రం నాలుగు గంటలకు పోయి, రాత్రి ఒంటిగంటకు వచ్చాము. అక్కడ ఆఫీసర్సును, కూలీలను, రైతులను, సామాన్య ప్రజలను కలుసుకోవడం జరిగింది. గ్రామాలకుపోతే, తిండిగింజలకంటే ముందు పశుగ్రాసం గురించి ప్రజలు అడుగుతున్నారు. దానిగూర్చి ఆందోళనకరంగా వుంది. కాని, నల్గొండ జిల్లాకంటె యింకా తీవ్రంగావుండే ప్రాంతాలు కొన్నివున్నాయని నేనువిన్నాను. అందుచేత, యీదినం మధ్యాహ్నం నేను మెదక్‌జిల్లాకు పోతున్నాను. శాసనసభ్యులు. మంత్రులుకూడా వస్తున్నారు. నా ఆలోచన, బహుశా యీ నెలాఖరులోపల, శాసనసభ సమావేశం వుండగానే, ఉద్యోగులను కొంతమందిని తోడుతీసుకొని. అన్నిజిల్లాలకు పోయివచ్చి, ఏ ఏ జిల్లాలలో పరిస్థితులు ఎట్లావున్నాయో చూసి, తీసుకోవలసిన చర్యలు తీసుకోడానికి ప్రయత్నిస్తామని మనవిచేస్తున్నాను. తమకందరికీ తెలుసు - ముఖ్యమంత్రిగారు తీసుకోవలసిన అవసరమున్నదో వాటిని తీసుకుంటున్నారు. ఢిల్లీకి ఒకదఫా పోయినారు. రెండవదఫా పోతున్నారు. ఇంకా, మిగతా సహాయం వస్తుందేమోననికూడా చూస్తున్నారు. అందువలన, యీ కరువునుంచి మనజనాన్ని, మన పశుసంపదను కాపాడుకోవాలి. ప్రజలలో అన్నిటికంటె ప్రధానంగా - భయోత్పాతం - ఆ భయోత్పాతం వారిలో కలగకుండా వుండడానికి - అందుకనే మనవిజేస్తున్నాను. ఎక్కువగా దీనిని గురించి మాట్లాడడంకంటె ఆఫీసర్సు తీసుకోవలసిన చర్యలగురించి ఇటీజె సైలెంట్ వర్క్ - నిన్నపోయినాము నల్గొండజిల్లాకు, ఉద్యోగులు - ఒకప్రశ్న లేవదీశారు. సర్, టెండర్సు పిలిస్తే, బిరానా రారేమో, చాలాకాలం పడుతుందేమో పని ప్రారంభించడానికి, ఏమిమార్గం అని అంటె, అక్కడనే చెప్పివచ్చాము. We have given them authoritative permission not to wait for tenders and consume time. There is no question of talking about rule and rhyme in this emergency. We have to mitigate the effect of cyclone in every possible way. ముందు, అక్కడి పరిస్థితిని దృష్టిలోకి తీసుకొని, ప్రజలను ఆదుకోవడానికి ఏమిచర్యలు తీసుకోవాలో. వాటిని తీసుకోమని కలెక్టరుగాని, డి. ఆర్. ఒ. కు గాని, మిగతా ఆఫీసర్సుకుగాని అక్కడ చెప్పిరావడం జరిగింది. అందువలన, దేవుడు దయతో జూస్తే ఒక్కొక్కతూరి కనబడుతూవుంటుంది. - కరువు అని. ఏమి అవుతుందో అని అనుకొంటూ వుండగానే, ఓవర్‌నైట్, ఒక్క వారం రోజులతరువాత, కరువు గురించి మాట్లాడే వారువుండరు, గడ్డి కనబడుతుంది, గింజలు కనబడతాయి, పనులు కనబడతాయి. ఒకతూరి వర్షంగనుక ధారాళంగా వస్తే, దేవుడు మనపై దయగనుక పెడితే, అయినప్పటికి, అన్ని పరిస్థితులకు సంసిద్ధంగా వుండటానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని మాత్రం నేను మనవి జేసుకుంటున్నాను. ఈ సందర్భంలో ఒకటి మనవి జేయాలను కొంటున్నాను. నిన్న నేను ఆఫీసర్సుతో మాట్లాడితే వారుచెప్పారు -

యీ మధ్య కేంద్రప్రభుత్వం వారు ఒక ఆలోచన చెప్పారు - సైక్లోన్ వచ్చేటట్లుగా వుంటే, - టు మిటిగేట్ ది ఎఫెక్ట్సు ఆఫ్ సైక్లోన్ ఏమేమి చర్యలు తీసుకోవాలి అనే అనేదానికి ఒక కమిటీ వేసి ఆలోచనలు చేస్తున్నారు. ఫామిన్, స్కేర్సిటీ యిటువంటివి వస్తే, ప్రభుత్వం ఏమేమీ చర్యలు తీసుకోవాలి ? చాలా సలహాలు యిచ్చారు - పన్నుల వసూళ్ళ నిలుపుదల, తిండిగింజలు. గడ్డి సరఫరా, పనులు కల్పించడం యివన్ని చెప్పారు. ఇవన్నీ చేయడానికి ఒక ప్రోగ్రాం పెట్టుకుంటే, బాగుంటుంది. ఎందుకంటే, అధ్యక్షా, మనం ఎన్ని ప్రాజెక్టులు కట్టుకున్నా, ఎన్ని ఇండస్ట్రీస్ పెట్టుకున్నప్పటికీ, దేవుడు ఇచ్చిన నీళ్ళు, భూమిలో వుండే నీళ్ళు, ఎన్ని తీసినప్పటికీ — We are not going to cover irrigation for cent percent land. A good percentage of land will have to go without water and depend on rain fall. అందువలన, మనం ఎన్ని చర్యలు తీసుకున్న అప్పటికి, దేశంలో, ఒక రాష్ట్రంలో, కొన్ని జిల్లాలలో, తాలూకాలలో, కొన్ని ప్రాంతాలలో వర్షాభావంతో దెబ్బతినడం అనేది సర్వసాధారణంగా జరుగుతూవుంటుంది అందువలన, అటువంటప్పుడు ఆ ప్రాంతాలలో ఏమి చర్యలు తీసుకోవాలి ? అనేది అడ్వాన్సుగానే తయారుచేసుకొని పెట్టుకోవాలి అనుకున్నారు. రాబోయేకాలంలో, దేవుడు ఎప్పుడయినా చిన్న చూపుచూస్తే, ప్రమాదకరమైన పరిస్థితులు వచ్చినప్పుడు ఏమి చర్యలు తీసుకోవాలనేది అడ్వాన్సుగా ఆలోచించుకొనివుంటే, ఉద్యోగులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ ముందుకు పోవడానికి అవకాశమువుంటుంది. అందువలన దానిని గురించి ఇంతకంటే ఎక్కువగా చెప్పనక్కరలేదనుకుంటాను. నేను ఒక విషయం సభ్యులకు మనవి చేస్తాను. మీరు దయచేసి, మీమీ తాలూకాలకు వ్రాసి. అక్కడి పరిస్థితులను గురించి వివరాలు తెప్పిస్తే యిక్కడనే కూర్చుని మనం ఉత్తరువులు పంపించడానికి సలహాలు యివ్వడానికి, అక్కడి ఉద్యోగులు తీసుకోనవలసిన చర్యలను గురించి చెప్పడానికి అవకాశము వుంటుంది. మొన్న మొన్ననేను కృష్ణాజిల్లాకు వెళ్ళివచ్చాను. నిన్న నల్గొండ చూసివచ్చాను. ఎప్పుడో తెగిపోయిన చెరువులు అట్లానేవున్నాయి. ఇప్పటికి క్లోజ్ కాకుండా అట్లానేవున్నాయి. నేను రాత్రి ఇంజినీరును అడిగాను - ఆయన చెప్పినదేమంటే - సర్, యింకా సర్వే చేయవలసినవి వున్నాయి. సర్వేచేసి. ప్రారంభంచేసి, పూర్తికానటువంటివి కొన్ని సర్వేచేసి చెకప్ చేయవలసినవి కొన్ని, సర్వేకాకుండానే అట్లానేవున్నవి కొన్ని. ఈరకంగా ప్రతిజిల్లాలోనూ వున్నట్లుగా కనబడుతున్నది. జాగీర్దారీ, ఎస్టేట్‌వారి నుంచి వచ్చిన చెరువులలో - ఒక్కొక్కసారి ఏమిటనిపిస్తుందంటే, ఇంతమంది జనం లేక పోతే యింకా కొంచెం బాగానని జరిగేదేమోనని, మొన్న కృష్ణాజిల్లాలో చూస్తే, యీ సమితులకు యిచ్చిన చెరువులు అప్‌టుడేట్ చేసి. సమితులకు హాండోవర్ చేయవలసినదిపోయి, తెగిపోయిన చెరువులు తెగిపోయినట్లుగానే సమితులకు హాండోవర్ చేశారు. There are still a huge number of tanks which are still not

covered up. The grants given to panchayats are next to nothing. How are those tanks to be brought to a condition. అందువలన నేను మనవిచేస్తే దేమంటే - ఇది ఒకనాటి సంగతికాదు. ఫ్రం టైమ్ టు టైమ్, యియర్ టు యియర్ వీటిని బయటకు తీసుకువస్తూవుంటే, ప్రభుత్వం వాటిపై చర్యలు తీసుకుంటూవుంటుంది. భూమిశిస్తు గురించికూడా చెప్పారు. దానిని రేషనలైజ్ చేయాలి అన్నారు. అందుకు గాను చేస్తున్న ప్రయత్నాలు తమరుకూడా చూస్తున్నారు. బహుశా వన్ఇయర్, వన్అండ్ ఆఫ్ ఇయర్నుంచి రెవిన్యూ డిపార్టుమెంటు గురించి. యీ ప్రొసీజర్ గురించి, దీనిని స్ట్రెంతెన్ చేయడానికి, ఎఫెక్టివ్ చేయడానికి తీసుకున్న ప్రయత్నాలు - నేను సాధించాం మని చెప్పడంలేదు, మీ అందరి సలహాలు తీసుకుని. ప్రభుత్వం తీసుకున్న చర్యలు మాత్రం చాలావున్నాయి. అవి ఇంకా ఒక పర్టిక్యులర్ స్టేజ్లోకి రాలేదు. పాస్బుక్స్ అన్నాం. ఇంకా డౌట్స్ ఎక్స్ప్రెస్ చేస్తున్నారు. వస్తాయనే ఆశిస్తున్నాం. బహుశా 81వ ఫసలీ పూర్తయ్యేలోపలనే - జమాబందీలో కొన్ని తాలూకాలలోనయినా. ఈపాస్ బుక్స్ గూర్చి జమాబంది ఆఫీసర్స్, చెకప్ చేయడానికి అవకాశముంటుందని ఆశిస్తున్నాం. మరొకటి - అందరికీ తెలుసు - అయిదుకోట్లు దాదాపు. పెనాల్టీస్ రద్దుచేశాము. నిజమే, యీ పద్ధతిలో - పెనాల్టీస్ వేసే పరిస్థితిలో - ఉద్యోగులు కొంత దిగజారే పరిస్థితి ఉంటుంది. దానిని సరిదిద్దుకోవలసిన అగత్యమున్నది. తెలంగాణాలో సెస్ రెమిషన్ వున్నది. ఏదయినా యిబ్బందివస్తే, ఆంధ్రలోలేదు. చాలారోజులనుండి అనుకుంటున్నాం. అయితే, కన్సిడరేషన్ అంటే సభ్యులు అడగడమేకాదు. నేనుకూడా వారిని అడుగుతూ వుంటాను. కన్సిడరేషన్ అంటే దానికొక టైము లిమిట్ పెట్టండి అని. ఎగ్జామినేషను, కన్సిడరేషను యిటువంటి ఊతపదాలన్నీ తయారైనాయి, ప్రభుత్వాలలో, దేశంలో. వీటన్నిటికీ అర్థం వుండాలి, నేను దీనిని గురించి ప్రత్యేకంగా చూస్తున్నాను. ప్రభుత్వం నడిపినా ఒకపద్ధతిలో నడవవలసి యున్నది. ఈ బోర్డును రద్దుచేయకూడదా అన్నారు. చేస్తున్నాము, బోర్డు అగత్యము ఉన్నది. రెవిన్యూబోర్డు అంటే అంతా రెవిన్యూకు సంబంధించినదే అనుకొంటున్నారు. అది పొరపాటు అర్థం. There must be a meaning for this. I am very particular. సేల్సుటాక్సు, ఎక్సయిజు - లాండు రెవిన్యూ - యీ విధంగా అనేకరకాల ఆదాయాలు వస్తున్నాయి ప్రభుత్వానికి. ఇవన్నీ చూడడానికి ఎక్స్పీరియన్స్డ్ సెట్ ఆఫ్ పీపుల్ - రెవిన్యూబోర్డు అని పిలవబడేవారు వుండాలి. ఇప్పుడు యీ ఆదాయాలన్నీ రెవిన్యూబోర్డు క్రిందనే వున్నాయి. ఈ వివిధ రకాల రెవిన్యూశాఖలను ఆ మెంబర్సు నాలుగైదుమంది పంచుకున్నారు. ఒకరిద్దరు పెట్టుకోకుండా ఒక హంగు తయారుచేసి పెట్టారు. ఆ హంగు కొంత ఊడబెరుకుతామని నేను జూస్తున్నాను. This is the Board to consider about the revenues to the Government. ఎవరూ రెస్పాన్సిబుల్ కాకుండా పోతున్నది. వీరంతా తలొకఇంతా పంచుకుంటే. There must be an experienced set of people who may be called the Board. Any Administrative Head should be a subordinate

to the Secretary. Secretary is the chief man. The Director is a Subordinate to him and he is responsible. ఇందులో ఒక చిక్కు వున్నది. మిగతా డిపార్టుమెంట్సులో సెక్రటరి చీఫ్ మాన్. ఇది యీనాటి తప్పుకాదు. చరిత్ర ప్రసిద్ధంగా వచ్చింది యిది. They must be responsible for the Revenue Department: కొంచెం రూల్సు మార్చాలంటే పెద్దపని వుంటుంది. అయినా, ఏమేమి చేయాలో అంతా చేస్తామని మనవిచేస్తున్నాను, ఎస్టేట్సు యీనామ్సు గురించి వున్నది. ఇది చాలా తీవ్రమైన విషయం. సర్వే సెటిల్‌మెంట్సు తృప్తికరంగా జరగలేదు. జనరలుగా ఎఫెక్టు అయినవారికి మొదటిరోజుల్లో యిందులో యింత మతలబు వుందని తెలియలేదు. ఇందులో చాలా పొరపాట్లు కనిపిస్తున్నాయి. There is an appeal also. They are not given the final touch. I am ready to have the considered advice of all my friends.

శ్రీ కె. రామనాథం :- అపీలు ఎవరికి ? సెటిల్మెంటువారిని అడిగితే మాకు అపీలు లేదంటున్నారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :- వారికికూడా అసలు వ్యవహారం తెలిసినట్లులేదు. ఏదో గుడ్డిగా వ్యవహారం జరుగుతోంది. I had the advice of Legal Experts. Before his final touch is given there is a case for appeal. రఫ్ పట్టాకు ఫైనల్ పట్టాకు మధ్య అపీలు వుంచితీరాలి. రఫ్‌పట్టా స్టేజిలో వున్నప్పుడు అపీయుకు కేసు వున్నది. ఇది ఎవరి నోటీసుకూ పోలేదు. కొంతమంది సభ్యులు పట్టాలుయిచ్చి నిలుపుదల చేశారు అన్నారు. రెవిన్యూ మంత్రిగా వున్నన్నాళ్ళు నేనిట్లా స్టేలు యివ్వకతప్పదు. కనిపిస్తున్న భూమిఅంతా పట్టాలకు యిచ్చారు. Land which is before the Settlement Court should not have been proposed for assignment. కొన్నిచోట్ల తెలియక తొందరపడి చేశారు. తరువాత అసలువారు వచ్చి యిది మా భూమి, సర్వే సెటిల్మెంటులో వున్నది. బోర్డువగ్గర, కోర్టులో వున్నది. దీనిని పట్టాలకు యిచ్చేశారు, మమ్ములను వెళ్ళగొట్టుతున్నారు అని చెప్పినప్పుడు నేను స్టే చేయక ఏమిచేయాలి ? విలేజి ఆఫీసర్సుకు సంబంధించి వున్నది. తహశీల్దారు - పదేండ్లనాటి పాత రిసీట్సు తీసుకొని అక్కడ ఆయన సస్పెండు చేస్తున్నాడు, నేను దానిని యిక్కడ స్టే చేయవలసి వస్తున్నది. ఒక్కొక్కప్పుడు ఆ సవార్డినేట్సునే ఎందుకు సస్పెండు చేయకూడదా అనిపిస్తుంది. బాధ్యత సరిగా నిర్వహించేవారు అయితే యిల్లాకాదు. How can these things happen for 10 or 15 years. How can they come into existence now ? ఇప్పుడు వీరి నోటీసుకు ఎట్లా వస్తున్నది ? నేను రిజర్వేషన్సు లేకుండా మాట్లాడుతున్నాను. I am not keeping any reservations with me. You may call me an opposition inside. డెమొక్రసీలో వుండే మంచితనం ఏమంటే ఒకరు అపోజిషను యింకొకరు గవర్నమెంటు అనుకోకుండా - మనమంతా మాట్లాడుకున్నేటప్పుడు - ఏమైనా పొరపాట్లువుంటే రెవ్యూచేసుకొని సర్దుబాటు చేసుకో

డానికేనని నేను చెబుతున్నాను, తప్పులంతా కప్పిపెట్టుకుంటున్నాము. వీరు అపోజిషను మనుషులు అనుకుంటే పొరపాటవుతుందని మనవిచేస్తున్నాను. ఇంతకంటే ఎక్కువగా నేను చెప్పగలిగింది లేదు. కొల్లేరులో రెమిషన్ను గురించి మనవిచేశారు. ఇది బాధాకర మైన విషయం. గోదావరి, కృష్ణా లంకలు, కొల్లేరు విషయం వున్నది. ఇప్పుడున్న చట్టం వీరివారికి హెల్ప్‌ఫుల్‌గా లేదు. హెవీలాస్ అంటారు. టోటల్‌లాస్ అంటారు. టోటల్ లాస్ అంటే ఏమిటి, హెవీలాస్ అంటే ఏమిటి అని నేను మావారిని అడిగాను. టోటల్‌లాస్ అనలేదు కాబట్టి రెమిషన్ లేదన్నారు. కొల్లేరులో యీ రూల్సు అప్లయి అవుతాయన్నారు. నేను వీటిని చాలావరకూ సెట్‌రైట్ చేయడానికి ప్రయత్నం చేస్తానని మనవిచేస్తున్నాను. కరువును గురించి చాలామంది కేంద్రీకరించి చెప్పారు. చాలా ప్రమాదం వస్తోంది. మనం నిస్సహాయులం అనేమాటలు చెప్పవద్దు. I will try to set right some of these things. This Government is prepared to look after the entire lot of people and then see that not a single man suffers from want of food. It is a human problem. కొన్నిచోట్ల గింజలు చేరాలంటే కష్టము. నల్లగొండ జిల్లాలో రాత్రి పదిన్నరవరకూ కూర్చుని మాట్లాడాము. కమిషనరు వచ్చారు. The Millers have offered to sell it at one rupee. ప్రభుత్వం తీసుకోవలసిన అన్నిచర్యలూ తీసుకొని జనానికీ, పశువులకూ కూడా నష్టం, కష్టం లేనివిధంగా అదుకోడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :- అధ్యక్షా, సభ్యులు చాలామంది ఎక్కువగ రెవిన్యూ మీదనే మాట్లాడారు. కాబట్టి ఎక్సయిజు పైన ఎక్కువ విమర్శ లేనట్లుగానే కనిపిస్తున్నది.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :- ఎక్సయిజు శాఖ పేరే తీసుకుంటే అంతా విమర్శే వస్తుంది.

మిస్టర్ స్పీకర్ :- ఎక్సయిజు శాఖమీద స్టాండింగు క్రిటిసిజం వుంది.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :- ఏమైనప్పటికి ఆంధ్రాలోకూడా ప్రొహిబిషను తీసివేసిన తరువాత గత రెండు సంవత్సరాలలో రెవిన్యూ బాగా పెరిగింది. 69—70 లో 25.33 కోట్లు వస్తే 70—71 లో 35.78 కోట్లు వచ్చింది. చాలా యింక్రీజు కనిపిస్తుంది. దీనికంటేకూడా యింకా పదిహేను, ఇరవై శాతంయెక్కువ రెవిన్యూ వస్తుందని ఆశిస్తున్నాము. ఇప్పుడు చాలా తక్కువ మొత్తం గ్రాంటుకోసం కోరడం జరిగింది. ఇది శాంక్షను చేయడానికి సభ్యులకు ఏమాత్రం సందేహం వుండదనుకొంటున్నాను. అధికంగా యిలిసిట్ డిస్టిలేషను గురించి చెప్పారు. ఎంతకంట్రోలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నప్పటికి చాలాచోట్ల యిలిసిట్ డిస్టిలేషన్ వున్నమాట కూడా ప్రభుత్వం అంగీకరిస్తున్నది. ప్రభుత్వం దీనిని కట్టుదిట్టం చేయడానికి చాలా పెద్ద యెత్తున ప్రయత్నాలు చేస్తున్నదని మనవి జేస్తున్నాను. ఇంతకు ముందున్న స్టాఫ్ సరి

పోకపోతే అదనంగా స్టాఫ్ను శాంక్షన్ చేయడం జరిగింది. అక్కడక్కడ వున్న కానిస్టేబుల్స్ సరిపోకపోతే ఉన్నవారితో కంట్రోలు చేయడానికి అవకాశం లేకపోతే ప్రొహిబిషన్ కమిషనరు ద్వారా ఉన్నవారికంటె అదనంగా ఫ్లయింగ్ స్క్వాడ్స్ను ఇవ్వడం జరిగింది. అక్కడక్కడ కానిస్టేబుల్సును తగ్గించి ఫ్లయింగ్ స్క్వాడును ఎక్కువ చేస్తే ప్రయోజనం ఉంటుందనే ఆలోచన వుంది. ప్రతి సూపరింటెండెంటుకు వ్యాన్ ఇవ్వడానికి ప్రభుత్వము శ్రద్ధ తీసుకొంటుంది. గుంటూరులోను, కర్నూలులోను కెమికల్ లేబరేటరీలను క్రొత్తగా ఏర్పాటు చేయడం జరిగింది. కెమికల్ ఎగ్జామినర్సును అప్పాయింట్ చేశాం. కొన్ని మీటర్లను ప్రవేశపెట్టాలనేది ఎగ్జామినేషనులో వుంది. అది కూడా ప్రభుత్వ ఆలోచనలో వుంది. వీలయినంత వరకు ప్రభుత్వం కంట్రోలు చేస్తుందని సభ్యులకు మనవి చేస్తున్నాను. ఒక గౌరవ సభ్యుడు గుంటూరుకు సంబంధించి వచ్చేవి ఎక్సైజ్ డిపార్టుమెంటుకు చెప్పినప్పటికి చర్య తీసుకోలేదని చెప్పారు. దీనిపై నాకున్న ఇన్ఫర్మేషను ఏమిటంటే After lifting Prohibition, many cases have been booked in Guntur. Samples were sent in respect of 66 cases for analysis to the Chemical Examiner upto April, this year. Instances referred to by the Hon. Member will be referred to the Board of Revenue for necessary action. అందుచేత ఇంతవరకు లేబరేటరీలు లేకపోవడం వల్ల డిలే ఉంటే ఉండవచ్చును కాని చర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాను. ఎక్సైజ్ ఎస్. ఐల రిక్రూట్మెంట్లో లంచగొండితనం జరిగిందని జనరల్గా చెప్పారు. దీనిపై ఎలిగేషన్సు ఉన్నవి. ఇంక్వైరీ చేయించి తగుచర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాను. ఒక గౌరవసభ్యుడు ఆంధ్రదేశ్లో అరక్ ధర ఎక్కువ అని చెప్పారు. అది వాస్తవం కాదు. ఆంధ్రలో ధర లీటరు రు. 4.23 లు. కేరళలో రు. 4.81 లు. ఒరిస్సాలో

రు. 4.80 లు. మైసూరులో రు. 4.45 లు. అందుచేత దక్షిణ రాష్ట్రాలన్నిటిలోను ఆంధ్రలోనే ధర తక్కువగా ఉందని సభ్యులకు మనవిచేస్తున్నాను. ఫ్రీ టాపింగ్ విషయంలో సభ్యులు పిచ్చయ్యగారు అడిగిఉన్నారు. కంపోజిట్ మద్రాసు రాష్ట్రంలో ట్రైబల్ ఏరియాలలో ఫ్రీ టాపింగ్కు పర్మిషన్ ఉండేది. అది కంటిన్యూ అవుతుంది. ఆంధ్రలో ఎక్స్టెండ్ చేయాలనే భావం ప్రభుత్వానికి ఉన్నప్పటికి ఎందుకు మాఫీ చేయాలనే విషయం ప్రస్తుతానికి ఎగ్జామినేషనులో వుంది. అది తెలుసుకొని సభ్యులకు అందజేస్తున్నారని మనవి చేస్తున్నాను. ఇంకా ఇతర విషయాలు సభ్యులు చాలా చెప్పియున్నారు. ఎక్కువగా ఇల్లిసిట్ డిస్టిలేషనుకు సంబంధించి తప్ప లేవు. గౌరవ సభ్యులు ఈ డిమాండును పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ కాకాని వెంకటరత్నం :- అధ్యక్షా, ఈ డిమాండుపై ఎనిమిది మంది మాట్లాడారు. మొదట వావిలాల గోపాలకృష్ణయ్యగారు డైరీ కార్పొరేషను నెలకొల్పడం అవసరంలేదని చెప్పారు. నరసరావుపేటలో చిల్లింగ్ సెంటరు పెడుతున్నారు. సత్తెనపల్లిలో పాల కలెక్షన్ సెంటరు పెడతామని అన్నారు, ఇంకా పెట్టలేదని అన్నారు.

వారికి తెలియక అంటున్నారు. నరసరావుపేటలో చిల్లింగ్ సెంటరు పెట్టిన తరువాత కలెక్షన్ సెంటర్సు ఎక్కడెక్కడ పెట్టాలో అక్కడ పెడతారు. ముందుగా కలెక్షన్ సెంటర్సు పెట్టాలనేది లేదు. వారు తెలియక ఈమాట అన్నారేమో అనుకుంటాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- మాకు తెలియదన్నమాట నిజమే.

శ్రీ కాకాని వెంకటరత్నం ,- తెలియదని కనబడుతూనేఉంది. ముందుగా కలెక్షన్ సెంటర్సు పెట్టుకుని ఏమిచేస్తారు ? తెలియనిది తెలియనట్లుగానే చెప్పాలి. వి. సి. కేశవరావుగారు ఒక నేరారోపణ చేసారు. వారు బాధ్యత కలిగిన సభ్యులు. ఒక రాష్ట్రికాంగ్రెసు సంస్థకు ప్రెశిడెంటుగా ఉన్నట్లు చెప్పబడుతున్నవారు. వారు కొంచెం జాగ్రత్తగా ఆలోచించి చెప్పాలి. పుస్తకంలో వ్రాసినదైనా చూడాలి. కృష్ణాజిల్లాలో పెద్దరైతులకే ఇచ్చారు, హరిజనులకు ఇవ్వలేదంటారు వారు. అది ఒక్కటేమాట దొరికింది. గ్రుడ్డిగా చెబుతూవచ్చారు. పుస్తకంలో ఇవ్వబడతాయి అన్నాము. ప్రత్యే కంగా అప్పులు ఇవ్వడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి అన్నాము కాని ఎవరికి ఒక్కకాసీ ఇవ్వలేదు. ఇస్తున్నాము. హరిజనులకు ఇతర వెనుకబడిన జాతులకు మిగతావారికి ఇస్తాము, సొసైటీలు పెట్టాం. ఇవ్వబోతున్నాం అంటే అందరికి ఇచ్చేసారని పెద్దపెద్ద రైతులకు ఇచ్చారని మా హరిజనులకు యిచ్చుటలేదని బాధ్యత కలిగిన మనిషి ఈ విధంగా అంటే న్యాయంకాదు. వెంకటరెడ్డిగారు, సత్యనారాయణరాజుగారు, రామ నాధంగారు, వెంకట్రావుగారు, భాస్కరరావుగారు చెప్పారు. కార్పొరేషను అవసరంలేదని సత్యనారాయణరాజుగారు మల్లారెడ్డిగారు చెప్పారు. కార్పొరేషను అవసరం. కార్పొరేషను ద్వారా మనకు ఇతరత్రా కొంత సహాయం వస్తుంది.

శ్రీ జె. మల్లారెడ్డి :- కార్పరేషన్ అవసరం లేదనలేదు. కమర్షియల్ బేసిస్ మీద ఉంటే రైతులు ఇబ్బంది పడతారని అన్నాను.

శ్రీ కాకాని వెంకటరత్నం :- ఏమీ ఇబ్బంది పడేదిలేదు. ఢిల్లీలో వున్నా ఇండియాకు సంబంధించిన కార్పరేషను అది. వారినుండి డబ్బు సహాయం పొందాలనే ఉద్దేశంతో కార్పరేషను కావాలి అంటున్నారు. ఇది బిజినెస్ సక్రమంగా జరుగుతుంది. అన్ని చోట్ల ఉన్న మంచిచెడ్డలు తీసుకొని ఆ కార్పొరేషను సహాయం తీసుకొని ఆంధ్ర దేశంలో వాటిని అమలు జరిపి అభివృద్ధిలోనికి వెళ్ళడానికి అవకాశం ఉందని చెబు తున్నాను. పాల సహకార సంఘాలు ఎక్కువగా ఏర్పాటుచేయాలి అన్నారు. అన్ని చోట్ల చేస్తున్నాము. కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాలలోనె ఇచ్చారు, మిగతా వాటికి కూడా అక్కడ సొసైటీలుపెట్టించి ఆర్గనైజ్‌చేసి వాటికి కోఆపరేటివ్ బ్యాంకుద్వారాఅప్పులు ఇప్పించాలని అన్నారు. వాటికి ఏర్పాట్లు చేస్తున్నాము. నెమ్మదిగా అన్నీ చేస్తున్నాము. ఇంత కంటె ఎక్కువగా చెప్పవలసిన పనిలేదు. ఈడిమాండును అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. భగవంతరావు :- అధ్యక్షా, సేల్సుటాక్సు విషయం ఉంది. ఈ విష

యమై చాలా తక్కువమంది మాట్లాడారు. మన సేల్సుటాక్సు ప్రోగ్రెసు 1967-68 నుంచి సుమారు 46 కోట్లనుంచి యిప్పుడు 1971-72లో 78,79 కోట్లవరకు వచ్చింది. ప్రొఫెషనల్ టాక్సు, ఎంటర్‌టైన్‌మెంట్ టాక్సు, సెంట్రల్ సేల్సుటాక్సు, జనరల్ సేల్సు టాక్సు - అన్నీ చేరిచెప్పాను.

మిస్టర్ స్పీకర్ :- మిగతా పాయింట్సు గురించి చెప్పండి.

శ్రీ ఎ. భగవంతరావు :- నాకు సప్లయిచేసిన యిన్‌ఫర్మేషనునుబట్టి చెబుతున్నాను. 51 కోట్ల రూపాయలు 70-71కి వస్తున్నట్లుగా జనరల్ సేల్సుటాక్సుకి 4.70 లక్షలు, ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్సు 4 కోట్ల 44 లక్షలు, హైదరాబాదు రేస్ అండ్ బెటింగు రెగ్యులేషను ప్రకారం రు. 19 లక్షల 50 వేలు వస్తున్నట్లు లెక్కలు ఉన్నాయి. మొత్తం అన్ని కలిపి 59 కోట్లు. అందుచేత జనరలుగా కట్‌మోషన్సు వ్యవహారాలు గాని మిత్రులు చేసిన జనరల్ అబసర్వేషన్సు అండర్‌వాల్యుయేషను, అక్యుములేషన్ ఆఫ్ ఆరియర్సు ఉంది. టాక్స్ యివేషన్ ఉంది. కలక్షన్ ఆఫ్ టాక్స్ ఎవేషను వుంది అని జనరల్ అబ్జర్వేషను తప్పితే స్పెసిఫిక్‌గా....

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :- సేల్సుటాక్సులో యింకా స్పెసిఫిక్‌గా ఏమి వుంటుంది ? అదే స్పెసిఫిక్.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- నేను స్పెసిఫిక్‌గా ఒకటి చెప్పాను.

శ్రీ ఎ. భగవంతరావు :- దానిగురించి చెబుతాను. జనరలుగా చెప్పిన అబ్‌సర్వేషన్సు గురించి శ్రద్ధతీసుకుని సేల్సుటాక్సు వ్యవహారాలు చేయవలసినది చేస్తున్నామని మనవిచేస్తున్నాను. దీనిగురించి ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు. మిత్రులు గోపాలకృష్ణయ్యగారు చెప్పిన ఒక అబ్‌సర్వేషను వుంది. మిల్లర్సు పుడ్‌కార్పొరేషను వారికి సేలుచేసిన రైసుమీద సేల్సుటాక్సు కట్టడంలేదు అని. దానిగురించి సుప్రీంకోర్టు డెసిషను ప్రకారంగా అది కట్టవలసిన అవసరంలేదు. లెవీ అనేది కంపల్సరీ అన్నారు కాబట్టి సేల్సుటాక్సు వుండడానికి అవకాశంలేదని తీసివేశాము. ఫుడ్‌కార్పొరేషను మిల్లు దగ్గర చేసినటువంటి దానిటాక్సు మాత్రం ది ఎన్‌టైర్ టాక్స్ వాజ్ పెయిడ్.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- మిల్సు దగ్గరనుంచి ఫుడ్‌కార్పొరేషను కొనిన దానిగురించి ఓవర్‌ఫ్లోలో పెట్టి రెవిన్యూబోర్డు డెసిషన్‌కోసం మూడుసంవత్సరాలు ఆపారు. అది వుందంటే ఉందనండి. లేదంటే లేదనండి. ఎందుకు ఆపవలసి వచ్చింది ?

Sri A. Bhagavantha Rao :- It is informally ascertained from the Board that the instructions were given to set aside the revision made.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- ఎవరయినా చెప్పనీయండి. క్రిందటి తడవ సత్యనారాయణరాజుగారి ప్రశ్నకు జవాబు చెపుతూ కొన్ని ఫిగర్సు ఇచ్చారు.

దాదాపు 50-56 లక్షల ఫుడ్ కార్పొరేషన్ పర్చేజ్ అకౌంటు తేల లేదు. రెవిన్యూ బోర్డు దగ్గర వుంది అన్నారు. ఉందంటే చెప్పండి. సుప్రీం కోర్టు జడ్జిమెంట్ అయితే తీసివేయండి. ఎరియర్సు లో ఎందుకు చూపిస్తున్నారు. వున్నాయని ఎందుకు చెప్పలేదు.

శ్రీ ఎ. భగవంతరావు :- రెవిన్యూ బోర్డు దగ్గర ఉన్న డివిజన్సు అన్నీ తీసివేసినారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- తీసివేయలేదు. అరియర్సు క్రింద చూపించారు

శ్రీ ఎ. భగవంతరావు :- తరువాత అకౌంట్సు మార్చుకుంటారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- తీసివేశారా లేదా చెప్పండి.

శ్రీ ఎ. భగవంతరావు :- తీసివేశారు. కాటేజి యిండస్ట్రీస్ ఎగ్జెంప్షన్ గురించి చెప్పినారు. That will be examined in the light of the recommendation made by the Bhoothalingam Committe. భూతలింగం కమిటీ రిపోర్టుగురించి చెప్పినారు. It is under the consideration of the Government and as and when it is necessary, it will be considered.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :- రెవిన్యూ మంత్రిగారు ఒక క్లారిఫికేషను యివ్వాలి. యిప్పుడు మనం అరియర్సు తక్కావీ రుణాలను యిన్‌స్టాల్మెంట్స్ అన్నీకూడా పోస్టుపోను చేస్తున్న సందర్భములలో దానిపైన పీనల్ యింటరెస్టు కలెక్టు చేయకుండా ప్రభుత్వం చూడాలి. పోస్టుపోను చేయవలసిన అవసరం తప్పకుండా వుంది గుర్తించినప్పుడు దానిపైన పీనల్ యింటరెస్టు లేకుండా చూడాలి.

Mr. Speaker :- What is that the Minister has to say ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- పోస్టుపోను చేస్తున్నాంకదా. దానితరువాత పీనల్ యింటరెస్టు గురించి వస్తుంది. అసలు కలెక్షను పోస్టుపోను చేస్తున్నాంకదా.

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు :- పీనల్ యింటరెస్టు గురించి చెప్పాలి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- చూస్తాం, దేఖేంగే.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :- కో-ఆపరేటివ్ సొసైటీలలో దుర్వినియోగం జరిగే ప్రమాదం వుంది. దానికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును ఏర్పాటు చేసి డబ్బు హాండిలింగ్ వారిద్వారా టాకీ టావర్సు కో-ఆపరేటివ్ సొసైటీలకు చేయాలని చెప్పాను. దానికి సమాధానం లేదు.

Sri G. Sivaiah :- Regarding famine condition in the State, the Government has offered only Rs. 8 lakhs for each district. I have received many reports about the draught conditions in my district.

In addition to that, I have seen practically, in medak and Nizamabad Districts serious conditions famine. For the last 3 days, I was on tour in those districts. I am unable to express the conditions prevailing there. It is horrible. People are coming and falling on our feet telling us very sad stories while we were on tour. The Nizamsagar Tank is not having any water. The condition is very serieous there. So, this Rs. 8 lakhs per district will not be sufficient. Therefare, steps should be taken on a war-footing against the drought in Andhra Pradesh.

Sri K. Brahmananda Reddy : Who said that Rs. 8 lakhs will be sufficient? We have started this programme. We have initially made some grants. In addition we have got money for crash programme of rural unemployment. So, it is our duty to provide as much money as possible not only through our own resources but from the Central assistance too.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :- కమర్షియల్ టాక్సెస్‌మీద డ్రయి కోకోనట్ మీద స్పెసిఫిక్ క్లారిఫికేషన్ అడిగాను. డ్రయి కోకోనట్ మీద ఇంటర్‌స్టేట్ ఎక్స్‌పోర్టు బిజినెస్‌లో సెంట్రల్ సేల్సుటాక్సు స్టేటు టాక్సు కూడా వసూలు చేస్తున్నారు. ఇది డబుల్ టాక్సేషన్ అవుతుంది. ఏదో ఒకటి తీసుకోవలసి ఉంటుంది. ఒకటి రిఫండ్ చేయవలసి ఉంటుంది. ఒకసారి ప్రజలకి కట్టడం ఎందుకు వెనక్కు తీసుకోవడం ఎందుకు, క్లారిఫికేషను యిచ్చి ఎనామలి రెక్టిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :- కృష్ణా గోదావరి లంకలభూములను హరిజనులకు లీజుకు యిస్తున్నారు. 3 సంవత్సరాలయిన తరువాత రిన్యూ చేసే పద్ధతి విరమింపకొని శాశ్వతంగా పట్టా యిప్పించే పరిస్థితి చూస్తారా ?

శ్రీ టి. వి. రాఘవులు :- సర్, ఇప్పుడు పాల సరఫరా కేంద్రాలు నిర్వహిస్తున్నారు. చాలా సంతోషం. పాలలో కొంచెం భాగమైనసరే చదువుకునే పిల్లలకు ఏమయినా కాస్త యివ్వడానికి ప్రయత్నం చేస్తారా ? డబ్బు లేకుండా ఉచితంగా అన్ని కులాల పిల్లలకు యిప్పించే ప్రయత్నం చేస్తారా ?

శ్రీమతి టి. ఎస్. అనసూయమ్మ :- అధ్యక్షా, రాష్ట్రమంతా బ్రహ్మాండమైన ఫామిన్ అని రెవిన్యూ మినిస్టరుగారు చెప్పారు. మన పొరుగు రాష్ట్రము అయిన మద్రాసులో గవర్నమెంటు సబ్సిడైజు చేసి పడి బియ్యాన్ని ఒక రూపాయకు యిస్తూవుంటే 'అన్నా అరిసి' అని సంతోషముగా తింటున్నారు. ఇక్కడకూడా కిలో రూ. 1-30 నుంచి పైసలు 20 కి తగ్గిస్తారు మిల్లువారు అని తిమ్మారెడ్డిగారు అన్నారు. మిల్లులో కాకుండా గవర్నమెంటు సబ్సిడైజు చేసి యిప్పిస్తే తిమ్మారెడ్డి బియ్యము అని తలుచుకొంటారు.

శ్రీ శ్రీరంగయ్యచెట్టి :- అధ్యక్షా, రెడ్ మేడ్ గూడ్సు మీద ఎగ్జమ్షన్ యివ్వాలని అడిగాము. మహారాష్ట్రలో 10 రూ. ల లోపు వాటికి ఎగ్జమ్షన్ యిచ్చారు. ఇక్కడకూడా యిప్పించాలని కోరుచున్నాను.

గౌరవ సభ్యుడు ........ ఏజన్సీ ప్రాంతాల ప్రజలు కల్లు, సారాయికి అలవాటు పడివుంటారు. ప్లెయిన్ ఏరియాస్ కో తాటికల్లు ఎలా వుంటుందో ఏజన్సీ ఏరియాస్‌లో జీలుగ కల్లు వుంటుంది. ఎక్సైజ్ డిపార్టుమెంటువారు ఒక్కొక్క చెట్టుకు రూ. 50 లు పన్ను కట్టాలని వత్తిడి చేస్తున్నారు. ఆ పన్ను లేకుండా చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :- ఆంధ్రలో పూర్వపు మద్రాసు స్టేటులో వున్న పద్ధతి ప్రకారము ట్రైబల్స్‌కి వారి కన్‌సమ్షన్‌కి రీటేపింగ్ వుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- ఇక్కడ తిమ్మారెడ్డి బియ్యములేవు. మన రాష్ట్రములో రైతులు పండించిన బియ్యాన్ని సాధ్యమైనంతవరకు ఫెయిర్ ప్రైస్ షాప్స్ ద్వారా సప్లయి చేస్తాము.

Sri Poola Subbaiah :- It is not the question of supply bur the question of rates.

Shri K. Brahmananda Reddy :- We are considering of giving one Kilo at one rupee. Even that involves subsidy. We have not come to a decision as yet and that will be considered separately.

శ్రీ కె. వెంకటరత్నం :- జంటనగరాలలో మురికి ప్రాంతాలలో నివశించే వారికి కేర్ సంస్థ ప్రోగ్రామ్ క్రింద పాలు సప్లయి చేస్తున్నాము. రూ. 250-00 లు తక్కువ ఆదాయము వచ్చేవారికికూడా కార్డ్సు యిచ్చి సప్లయి చేస్తున్నాము. యూనిసెఫ్ ప్రోగ్రామ్ ప్రకారము ఉచితముగానే పాలు సప్లయి చేస్తున్నాము.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- రంగయ్యచెట్టిగారు చెప్పిన విషయం భూతలింగం కమిటీ రిపోర్టు వచ్చినపుడు వస్తుంది.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు. :- టాపర్స్ కోఆపరేటివ్ సొసైటీలకు ఇంకొక ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును వేయాలని అన్నారు. దానివల్ల ఫలితము వుండదు. ఒకరు వుండేచి ఇద్దరు అవుతారు.

శ్రీ జి. తిమ్మారెడ్డి :- లాండ్ రెవిన్యూ ఎరియర్స్ పీనల్ ఇంటరెస్టును వేస్తూ లెక్కలను తయారు చేయాలని కరణాలకు చెప్పారు. ఆ లెక్కలు యిస్తేనే గాని జమాబంది జరుపము అంటున్నారట. కరువుకాటకాల కాలములో లెక్కలు తయారయినాయి అంటే వాటిని అమలు చేస్తారు.

శ్రీ జి. సత్యనారాయణరావు :- షెడ్యూల్ ఏరియాస్‌లో రెగ్యులేషను ఆఫ్ 1950 అని పాస్ చేశారు. అది 1969 నుంచి అమలులోకి వచ్చినది. తద్వారా పట్టేదారులు భూములను అమ్ముకొనడానికి లేదు. సొసైటీలు అప్పు ఇవ్వడములేదు. గత సంవత్సరము గవర్నరుగారికి మెమోరాండం యిచ్చాము. కాల్ అటెన్షన్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చాము. ఏమి చెప్పలేదు. ప్రభుత్వమువారు ఏమి చేసున్నారో చెబుతారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- పీనల్ ఇంటరెస్టు తీసివేస్తే బాగుంటుందనే వాణ్ణే నేను. లెక్కలు చూడాలి కదా. It is not an easy thing. We will consider.

శ్రీ పి. సుబ్బయ్య :- కరువు కాటకాల టైములో కట్టలేని రైతులపైన పీనల్ ఇంటరెస్టు వేయడము అన్యాయము.

శ్రీ పి. తిమ్మారెడ్డి :- ఇప్పుడు ఎరియర్స్‌ని కూడా కలెక్టు చేయడములేదు. ఇంటరెస్ట్‌ని కలెక్టు చేయడము లేదు.

శ్రీ రజబాలి, (ఖమ్మం):- హరిజన, గిరిజన ప్రజలు లంబాడీలు నివశిస్తున్న ప్రాంతాలలో చేసుకొనేదానికి పనులు లేవు. రైస్ సరఫరా చేసినా కొనుక్కోలేని పరిస్థితిలో వున్నారు. అందువల్ల అక్కడ గంజికేంద్రాలను పెట్టి గంజి పోయడానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- సత్యనారాయణరావుగారు అడిగిన విషయానికి అమెండుమెంటు ప్రొపోజు చేశాము. ప్రెసిడెంటుగారి దగ్గర వుంది. అది వచ్చిన తరువాత చూస్తాము.

శ్రీ సి. (జంగారెడ్డి.)పర్కాల :- తహశీలు ఆఫీసుకుపోతే సారా వాసనే వేస్తున్నది. ఈ డిపోలు తహశీలు ఆఫీసునుంచి తీసి వేరేచోట పెడతారా ?

DEMAND No I LAND REVENUE. — Rs. 2,43,53,000 /-

Mr Sneaker :- The question is : To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

భూమిపైన భూస్వాముల గుత్తాధిపత్యాన్ని నిర్మూలించే విధంగానూ, రెండు పంటలు పండే భూమి 10 ఎకరాలు గరిష్ట పరిమితి గానూ, 5 గురు సభ్యులుగల కుటుంబ ప్రాతిపదికగా దున్నువారికే భూమిపై పూర్తి హక్కు కల్పించే విధంగానూ, మిగులు భూమిని పేదలకు పంచే విధంగాను సరైన భూ సంస్కరణలు తీసుకురాని ప్రభుత్వ విధానాన్ని తీవ్రనిరసన తెలియచేయుట గురించి.

The cut motion was decleared negatived.

Sri R Satyanarayana Raju :- I demand division.

The House divided. Ayes 20, Noes 64. Neutrals 2.

The cut motion was negatived.

Mr. Speaker :- The question is : To reduce theallotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

భూస్వాములు, భూమి కలవారికీ, ఇవ్వబడిన బంజరు పట్టాలు ప్రభుత్వ దృష్టికి తెచ్చిన అప్పటికి రద్దుచేయకుండా జాప్యం చేస్తునందుకు గాను.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

నల్లగొండ జిల్లా నల్లగొండ తాలూకా వెల్మకన్నె కల్వకుంట్ల. కోయిలాపురం, ఉప్పలపాడు, గురజాల, బుడమర్లపల్లి గ్రామాలలో భూమికలవారి పట్టాలిచ్చినట్లు అధికార్ల దృష్టికి తెచ్చి రెండేళ్ళయినా యింతవరకు ఏ చర్య తీసుకోనందుకుగాను.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

నూతన ప్యామిన్‌కోడ్ చేస్తామని శాసన సభకు ఇచ్చిన హామీని యీనాటికి అమలు జరుపని ప్రభుత్వ విధానానికి.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

ఒక సీజను మొత్తంగా పోతేనేతప్ప ప్రాప్తువారి రెమిషన్లు ప్రకటించుటకు కావలసిన విధానాన్ని రూపొందించిన ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

నల్లగొండ జిల్లా. రామన్నపేట తాలూకాతోట మడి భూస్వామిణి కౌసల్యాదేవి తన భూములపై వున్న రక్షిత కౌలుదార్లను బేదఖలు చేసి నానా ఇబ్బందులు పెడుతున్న పట్టించుకోని, రక్షణ కలుగజేయని ప్రభుత్వ విధానానిని నిరసనగా.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

చెర్వుల తట్టు భూములు భూమిలేని పేదలకు ఏకసాలాకౌలుకు ఇస్తామని అట్టిపద్ధతిని అమలు జరపని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

సమగ్రమైన భూసంస్కరణలు చేసి దున్నువానికి భూమి పంచలేని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

బంజరు కమిటీలు (అసెస్‌మెంటు) వేసి గ్రామ కమిటీలను గాను తాలూకా కమిటీలను గాని నడిపించకుండా ఉంటున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

శిస్తు బకాయిలను వసూలు చేయటంలో కోఎర్సివ్ మెజర్సు తీసుకోబడిన శాసనసభకు

ఇచ్చిన హామీకి విరుద్ధంగా జప్తులుచేస్తున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా-

The cut motions were negatived.

Mr. Speaker :- The question is: To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs.100/-

ప. గో. జిల్లా తణుకు తాలూకా కొత్తపాడు గ్రామంలోని ఆర్. ఎస్. 52-1, 53-2 లోని 30 సం. లుగా పేదలు ఇండ్లు కట్టుకొనివున్న నిరుపేదలను ప్రభుత్వ వుత్తర్వులు వారికి ప్రత్యామ్నాయ స్థలాలు చూపించేవరకు అయిండ్ల తొలగించరాదని వున్నప్పటికి దానికి విరుద్ధంగా తహసిలుదారు - ఆర్. ఐ. ల జిల్లా అధికార్ల యిండ్ల అక్రమంగా తొలగించిన చర్యలకు నిరసనగా-

To reduce of allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

కరువు పరిస్థితులు తీవ్రంగా వున్ననూ రాష్ట్రంలో భూమిశిస్తు, అన్ని రకాల అప్పులు వాయిదా వేయనందులకు నిరసనగా-

The cut motions were negatived.

Mr. Speaker :- The question is: To reduce the allotment of Rs. 2,43,53,000 for land Revenue by Rs. 100/-

5 ఎకరాలలోపు భూములపై భూమిశిస్తును రద్దు చేయనందులకు నిరసనగా-

To reduce the allotment of Rs. 2,43,53,000 for land Revenue by Rs. 100/-

ప. గో. జిల్లా నర్సాపురం తాలూకా చించినాడ , కలగంపూడి గ్రామముల హరిజనుల యిండ్ల స్థలాలు జడ్. పి. పంచాయతీ సమితి వారు శాంక్షను చేయడం - మరియు గెజిట్ పబ్లికేషను కావడం జరిగింది. అయినా యీ విషయంలో స్థానిక అధికార్లు పూర్తి నిర్లక్ష్యం వహిస్తూ చర్యలు తీసుకోనందులకు-

The cut motions were negatived.

Mr. Speaker :- The question is : To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

Because of the failure to abolish land revenue on holdings less than 5 acres.

DEMAND No. I LAND REVENUE - 2,43,53,000

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

For not post-poning the Land Revenue and loans because acute drought conditions prevalling in the State.

The cut motions were negatived.

Mr Speaker :- The question is :

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

కృష్ణా జిల్లా కైకలూరు తాలూకా మండపల్లి గ్రామంలో శ్రీ బడే పాండురంగారావుగారి షుమారు 25 ఎకరముల భూమికి గత 2 సంవత్సరముల నుండి నీరు సక్రమముగా అందనీయనందున బీడుగానున్నను, శిస్తులు, డ్రైనేజి సెస్సులు రెవిన్యూ అధికారులు వసూలు చేస్తున్నందున యీ సంవత్సరముకూడా నీరు అందనీయ నందున, కైకలూరు తహసిల్ దారునకు 27-7-71 న పిటీషను యిచ్చినా తగిన చర్యగైకొని సక్రమంగా నీరు అందు ఏర్పాటు చేయుటలో విఫలమైనందున.

The cut motion was negatived.

Mr. Speaker :- The question is :

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

To discuss the abolition of Land Revenue for the Pattedars holding lands upto 2½ acres.

The cut motion was declared negatived.

A poll was demanded and the House devided thus Ayes 19, Noes:- 62. neutrals nil.

The cut motion was negatived.

Mr. Speaker :- The question is :

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

To criticise the Government for its failure for not taking proper steps to conduct survey to fix land revenue on the basis of classification of land yield, water, sources, and market facilitics available etc.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

To criticise the Government for its failure for having not maintaining proper accounts of crops failed causing great discontent among the ryots.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

To criticise the Government for its failure in not taking necessary

steps to issue pass books to the ryots, stating the particulars of land etc., as promised by the Hon'ble Minister in every session of Assembly.

The cut motions were negatived.

Mr. Speaker :- The question is :

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

రాష్ట్రములో సక్రమమైన భూ సంస్కరణలను ప్రవేశ పెట్టుటకు కాలయాపన చేయుచూ భూస్వామ్య విధానాన్ని కొనసాగించుచున్నందుకు నిరసనగా.

The cut motion was declared negatived.

Sri P. Subbaiah demanded division.

The House devided. Aves 19, Noes-61 Neutrals nil.

The cut motion was negatived.

Mr: Speaker :- The question is : To reduced the allotment of

Rs. 2,43;53,000 for Land Revenue
by Rs. 100/-

For not evicting ineligible Sivaijamadaras who occupied cultivable banjar lands in Visakhapatnam District.

The cut motion was negatived.

Mr. Speaker :- The question is :

To redueed the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

For not opening cheap grain depots in all Municipalities and Taluk Head quarters and Firka centers in view of steeprise in the price of foodgrains.

The cut motion was decleared negatived.

Sri P. Subbaiah :- Sir I demand a division. The House divided. Ayes 19, Noes 60.

The cut motion was negatived.

Mr. Speaker :- The question is :

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

For not adjusting the excess amount of land revenue collected by the revenue authorities under the A.P. Sugarcane levy of Assessment Act, 1965 (since repealed) during the period from 1965 to 1967 in the villages of Anakapalli taluk, Visakapatham Dt.

towards the land revenue payable by each of the pattadars in the current fasali.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

జాయింటు పట్టాల విభజన చాలా ఆలస్యము జరుగుతున్నందున ఒక కాల నిర్ణయము లేక ఆలస్యము చేయుచున్నందున నిరసనగా-

To reduce the allotment of Rs. 2,43,53000 for Land Revenue qy Rs. 100/-

బంజరు భూములను పట్టాల కివ్వడంలో జరుగుచున్న ఆలస్యము, లంచగొండితనము నకు నిరసనగా-

The cut motions were negatived.

Mr. Speaker :- The question is :

To reduce the allotmedt of Rs. 2,43,53,000 for Land Revenue by Rs 100/-

రాష్ట్రములోని రెవెన్యూ బోర్డును రద్దుచేయక ఆలస్యము చేయుచున్నందుకు నిరసనగా-

The cut motion was decleared negatived.

Sri P. Subbaiah :- Sir, I demand a division.

The House divided thus : Ayes 19 Noes 59.

The cut motion was negatived.

Mr. Speaker :- The question is :To reduce the allotment of Rs, 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

10 రూపాయలలోపు శిస్తు రద్దు ఐనను, జాయింటు పట్టాదారులనే పేరుతో 10 రూపాయల పన్ను వసూలు చేస్తూ వున్నందున అట్టి జాయింటు పట్టా దారులను మినహాయించినందుకు

The cut motion was declared negatived.

Sri P. Subbayya : I demand a division.

The House divided thus : Ayes 19 Noes 60.

The cut motion was negatived.

Mr. Speaker :- The question is :

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

For not taking necessary steps to scale down the Land Revenue assessment fixed in Jaggayyapet Agraharam, Anakapalli taluk Visakahpatnam District, which was higher than the assessment fixed for all the villages with similar classification and sort.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

"For not carrying out progressive land reform in our State in line with the thinking of the top planners of our country".

To reduce the allotment of Rs. 2,43,53,000 for land Revenue by Rs. 100/-

For not cancelling the pattas issued to big landhoders in the village of Rajupakala, Narasipatnam taluk, Visakhapatnam District of an extent of about 100 acres by the Government for a specific purpose of raising coffee plantations despite the fact these pattadars have not raised coffee plantations required.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

For trying to evict poor cultivators cultivating lands in about 800 acres of land situated in the village of Rajupakala, Narsipatnam taluk, Visakhapatnam district at the instance of big landholders of the village who have no valid title to the land concerned.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

The Govrnment has not taken any active steps to assign House sites in Gandhinagar Dhrmavarm Municipality in spite of the dewllers of that area requested for assignment since ten years.

The cut motions were negatived.

Mr. Speaker :- The question is :

To reduce the allotment of Rs, 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

రివెన్యూ బోర్డు రద్దు చేయనందున.

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

జిల్లా పరిషత్తులకు జిల్లా కరెక్టరులను కార్యదర్శులను చేసి తాలూకాలను సమితి ఏరియాలుగా నిర్ణయించి సమితి సిబ్బందిని తాలూకా సిబ్బందిలో కలిపివేసి జిల్లా పరిషత్‌కు 5 లక్షల వరకు శాంక్షను చేసే ఆదికారం యిచ్చి ఆ పై మొత్తాలను మంత్రి వర్గానికి అప్పచెప్పి రివెన్యూ బోర్డును సమితులను రద్దుచేసిన పరిపాలనా సంస్కరణలు అమలు జరుపవలసిందిగా కోరుటకు.

The cut motions were negatived.

Mr. Speaker :- The question is :

To reduce the allotment of Rs. 24,3,53,000 for Land Revenue by Rs 100/-

Government failed to provide Taccavi loans to Ryots in drought effected areas especially in the chronic drought effeted taluks of 72 declared by the Government.

The cut motion was negatived.

Mr Speaker :- The question is :

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

ఒంగోలు జిల్లా సంతమాగులూరు పంచాయతీ సమితికి చెందిన మార్దూరు-కాజీదేవ్- రాజుపాలెం గ్రామముల హరిజనులకు యిండ్ల స్థలముల ప్రతిపాదనలు చాలా రోజులనుండి అమలులో యున్నప్పటికి - మంజూరు చేయనందుకుగాను.

The cut motion was negatived.

Mr. Speaker :- The question is :

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

గుంటూరు జిల్లా - ఒంగోలు జిల్లాలకు చెందిన - పూనూరు - ఏసుమజ్జి రోడ్డుకు లాండు ఎక్విజిషన్ - పూర్తి చేయ నందుకుగాను.

The cut motion was negatived.

Mr. Speaker ;- The question is :

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

Government failed to arrange loans to the Landless poor who are assigned banjar lands.

The cut motion was negatived.

Mr. Speaker :- The question is :

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

Government failed to rectify defects committed by the Settlement Department in Ex-Jamindari Estates and also failed to allow representations to receive under Section 11 (a) of the Estate Abolishion Act.

The cut motion was declared negatived:

Sri R. Mahananda :- Sir, I demand a division.

The House divided thus : Ayes 19 Noes 60

The cut motion was negatived

Mr. Speaker :- The question is :

To reduce the allotment of Rs. 2,43,53,000 for Land Revenue by Rs. 100/-

Government failed to waive the sub-division and survey charges on the lands assigned to scheduled castes Scheduled Tribes and other denotified tribes.

The cut motion was negatived.

DEMAND No. II (Excise Department) - 2,57,87,000

Mr. Speaker :- The question is :

To reduce the allotment of Rs. 2,57 87,000 for excise Department by Rs. 100/.

భూస్వాములకు చెట్లను మహెూజు చేసే అధికారమిచ్చి గీత పారిశ్రామికులను ఏడ్పించుటకు అవకాశమిస్తున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs, 2,57,87,000 for Excise Department by Rs. 100/-

గీత పారిశ్రామిక సొసైటీ లేర్పరచి గీసే వానికి చెట్టు యిస్తామని ఆబ్కారీ చట్టం పాస్ చేసిన సందర్భంలో యిచ్చిన వాగ్దానానికి విరుద్ధంగా పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకే వేలం ద్వారా యిచ్చే ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 2,57,87,000 for Excise Department by Rs. 100/-

రైతులకు చెల్లించేటట్లు పన్ను నేరుగా రైతులకే కాకుండా తహసీలుకు చెల్లించి తహసీలు మట్టు రైతులకు త్రిప్పి వ్యయప్రయాసల పాలు చేస్తున్న ప్రభుత్వవిధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 2,57,87,000 for Excise Department by Rs 100/-

అబ్కారీ కంట్రాక్టర్లు చెల్లించవలసిన డిపాజిట్టు మూడు నెలలనుండి ఆరునెలలకు పెంచి సామాన్య గీత కార్మికులు కాకుండ కలవారు మాత్రమే కాంట్రాక్టు తీసుకోగలిగే విధానాన్ని రూపొందించినందులకుగాను.

To reduce the allotment of Rs. 2,57,87,000 for Excise Department by Rs. 100/-

కల్లు కంట్రాక్టరు కల్లు దుకాణములలో అమ్మేది కల్తీ కల్పి ప్రజల ఆరోగ్యము చెడగొట్టు

చున్నా చెకప్ లేకుండా చూస్తున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 2,57,87,000 for Excise Department by Rs. 100/-

for not providing adequate staff to control illicit distilation.

To reduce the allotment of Rs. 2,57,87,000 for Excise Department by Rs. 100/-

To discuss the different scales of pay for Sub-Inspectors and Inspectors in the Excise Department.

To reduce the allotment of Rs. 2,57,87,000 for Excise Department by Rs. 100/-

To criticise the Government for its failure to collect arrears from the rental of liquor shop since 6 months at Mandavalli village, Kaikalur Taluk, Krishna District causing loss to the exchequer leading to corruption of local officials.

To reduce the allotment of Rs. 2,57,87,000 for Excise Department by Rs. 100/-

For not reducing the exhorbitant price fixed by the State Government for alcohol for purchase by thecontractors, despite the fact there is rapid fall in the revenue on excise duty etc. on alcohol - particularly in moffussil areas in our State.

To reduce the allotment of Rs. 2,57,87,000 for Excise Department by Rs. 100/-

రాష్ట్రంలో ఎక్సైజ్ బకాయిలను వసూలుచేయక ఆలస్యము చేయుచు ఎక్సైజ్ కాంట్రాక్టర్ల తోడ్పడు విధానానికి నిరసనగా.

The cut motions were negatived.

Demand No. IV (Sales Tax Administration) 1,43,45,000/-

Mr. Speaker :- The question is :

To reduce the allotment of Rs. 1,43,45,000 for Sales Tax Administration by Rs. 100/-

రాష్ట్రంలో సేల్సుటాక్సు ఎగగొట్టటానికి చేస్తున్న ప్రయత్నాలను అరికట్టలేని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

The cut motion was negatived.

Mr. Speaker :- The question is :

To reduce the allotment of Rs. 1,43,45,000 for Sales Tax Administration by Rs 100/-

సామాన్యజనం వాడే నిత్యజీవితావసర వస్తువులపై అమ్మకం పన్ను విధించుటద్వారా ధరలు పెంచినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 1,43,45,000 for Sales Tax Administration by Rs. 100/-

To criticise the Government for not collecting the Sales Tax arrears of huge amount to a tune of Rs. 3 crores especially in Vizag district only leading to inefficiency and corruption among the officials of that district.

To recuce the allotment of Rs. 1,43,45,000 for Sales Tax Administration by Rs. 100/-

To criticise the Government for not collecting the Sales Tax Arrears to a tune of 4 crores causing a huge loss to the exchequer.

To reduce the allotment of Rs. 1,43,45,000 for Sales Tax Administration by Rs. 100/-

ప్రభుత్వము ప్రజలు కొనుగోలుచేయు మామూలు వస్తువులపైన పన్నువిధించుచు ప్రజలను కష్టపెట్టుచున్నందున నిరసనగా

To reduce the allotment of Rs. 1,43,45,000 for Sales Tax Administration by Rs. 100/-

భూతలింగం నివేదికను ప్రకటించవలెనని కోరుటకు.

To reduce the allotment of Rs. 1,43,45,000 for Sales Tax Administration by Rs. 100/-

For the failure of the Government to collect the taxes in time.

Demand No. V (Other Taxes & Duties Administration) Rs. 7,30,600/-

To reduce the allotment of Rs. 7,30,600/- for Other Taxes & Duties Administration by Rs. 100/-

To criticise the policy of Government for changing frequent policies of other taxes causing unrest among the tax payers.

The cut motion was negatived.

Demand No. VI (Stamps Administration) Rs. 29,12,000/-

Mr. Speaker :- The question is :

To reduce the allotment of Rs. 29,12,000 for Stamps Administration by Rs. 100/-

రాష్ట్రంలో ప్రజలకు కావలసిన డినామినేషనులుగల స్టాంపులు చిక్కక బ్లాకుమార్కెటులో ప్రజలు స్టాంపులను కొనుగోలు చేయవలసి ఉన్నందుకు.

To reduce the allotment of Rs. 29,12,000 for Stamps Administration by Rs. 100/-

సామాన్య రైతాంగం పంచుకున్న భూములపై గూడ స్టాంపుడ్యూటీ విధిస్తున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా.

The cut motion were negatived,

Demand No. VII (Registration Department) Rs. 64,41,100/-

Mr. Speaker:- The question is :-

To reduce the allotment of Rs 64,41,100 for Registration Department by Rs. 100/-

రిజిస్ట్రేషను ఆఫీసుల్లో జరుగుచున్న అవినీతిని అరికట్టలేని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 64,41,100 for Registration Department by Rs. 100/-

ఐదువందల ఆస్థికి లోపు రిజిస్ట్రేషను ఫీ తగ్గించకున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs 64,41,100 for Registration Department by Rs. 100/-

For the failure of supply of stamps to the public.

To reduce the allotment of Rs. 64,41,100 for Registration Department by Rs. 100/-

To discuss the failure of the Government in making Legislation, to curb the existing system causing huge loss on the exchequer.

To reduce the allotment of Rs. 64,41,100 for Registration Department by Rs. 100/-

రిజిస్ట్రేషన్ ఆఫీసులలో జరుగుచున్న విచ్చలవిడి లంచగొండితనమునకు నిరసనగా.

To reduce the allotment of Rs. 64,41,100 for Registration Department by Rs 100/-

గుంటూరుజిల్లా, చిలకలూరిపేటలో సబ్-రిజిస్ట్రారు ఆఫీసు పెట్టనందుకుగాను.

The cut motions were negatived :

Demand No. XXXV (Famine Relief) Rs. 4,29,33,000/-

Mr. Speaker :- The question is :

To reduce the allotment of Rs. 4,29,33,000 for Famine Relief by Rs. 100/-

రాష్ట్రమంతటా ఏనాడూ లేనంత కరువు పరిస్థితులు తీవ్రంగా ఏర్పడినను ప్రభుత్వం కరువు నివారణ చర్యలు తీసుకోనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs 4,29,33,000 for Famine Relief by Rs. 100/-

To criticise the Government for its failure for not modifying the Famine Code which is outmoded.

To reduce the allotment of Rs. 4,29,33,000 for Famine Relief by Rs. 100/-

To discuss the failure of the Government to provide relief measures in the wake of famine conditions.

To reduce the allotment of Rs. 4,29,33,000 for Famine Relief by Rs. 100/-

To discuss the policy of the Government in making discrimination in providing relief measures.

The cut motions were negatived.

Mr. Speaker :- The question is .

To reduce the allotment of Rs. 4,29,33,000 for Famine Relief by Rs. 100/-

పూర్వమెప్పుడో తయారుచేసిన ఫామిన్‌కోడ్ రూల్స్ ఆచరణలో నిరుపయోగంగావున్నా ప్రభుత్వం కాలానుగుణ్యంగా రూల్సు మార్చనందుకు.

The cut motion was negatived.

Demand No. LV (Capital Outlay on Schemes of Government Trading, 14,95,45,700/-

Mr. Speaker :- The question is.

To reduce the allotment of Rs. 14,95,45,700 for Capital Outlay Schemes of Government Trading by Rs. 100/-

To criticise the failure of the Government in the field of trading. whenever, where ever necessary to protect the weaker sections of the society such as small traders, weavers and petty ryots when they are in dire need.

The cut motion were negatived.

Mr. Speaker :- I will now put the main demands to vote.
The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 2,43,53,000 under Demand No. I- Land Revenue."

"That the Government be granted a sum not exceeding Rs. 29,12,000 under Demand No. VI-Stamps Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 64,41,100 under Demand No. VII- Registration Department."

"That the Government be granted a sum not exceeding Rs. 4,29,33,000 under Demand No. XXXV- Famine Relief."

The motion was adopted and the Grants made.

Mr. Speaker :- The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 2,57,87,000 under Demand No. II- Excise Department."

"That the Government be granted a sum not exceeding Rs. 7,30,600 under Dememand No. V- Other Taxes and Duties Administration.

The motion was adopted and the Grants made.

Mr. Speaker :- The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 1,43,45,000 under Demand No. IV- Sales Tax Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 14,95,45,700 under Demand No. LV- Capital Outaly on Schemes of Government Trading."

The motion was adopted and the Grants made.

Mr. Speaker :- The House is adjourned to meet again at 8-30. a m. on Monday, the 16th August, 1971.

(The Houe then adjourned till Half Past Eight of the Clock on Monday, tne 16th August, 1971.